

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

దసరా శుభాకాంక్షలు



శనివారం | 12-10-2024 | పేజీలు: 18 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 178 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం, తిథి: నవమి ఉ. 10.59 తదుపరి దశమి; నక్షత్రం: శ్రవణం తె. 4.25 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: ఉ.9.15-10.47; దుర్ముహూర్తం: ఉ.6.11-7.44; అమృతఘడియలు: రా.6.28-8.00; రాహుకాలం: ఉ.9.00-10.30; సూర్యోదయం: 6.11; సూర్యాస్తమయం: 5.51 | హైదరాబాద్ సిటీ

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



- PRE UNIQUE (INDIA) PRIVATE LIMITED | - RSN ENGINEERING SERVICES

రతన్ టాటా వారసుడిగా నోయల్ టాటా

టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎంపిక

- వెంటనే అమల్లోకి వచ్చిన నియామకం
- రతన్ టాటా సవతి సోదరుడే నోయల్
- నలభై ఏళ్లకుపైగా టాటా గ్రూప్‌తో అనుబంధం



ముంబై: టాటా గ్రూప్‌లో వారసత్వ పగ్గాల బదిలీ ప్రశాంతంగా జరుగుతోంది. టాటా ట్రస్ట్స్ కొత్త చైర్మన్‌గా రతన్ టాటా సవతి సోదరుడు నోయల్ టాటా (67) నియమితులయ్యారు. ముంబైలో శుక్రవారం జరిగిన టాటా ట్రస్ట్ ట్రస్టీల సమావేశం ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ ట్రస్టులకు టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ ఈక్విటీలో 66 శాతం వాటా ఉంది. దాదాపు ఈ ట్రస్టులన్నిటిలో నోయల్ టాటా ఇప్పటికే ట్రస్టీగా ఉన్నారు. కొత్త చైర్మన్‌గా నోయల్ టాటా నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని టాటా ట్రస్ట్ ఒక ప్రకటనలో తెలిపింది. 'రతన్ టాటా, టాటా గ్రూప్ వ్యవస్థాపకుల వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ఎదురు చూస్తున్నా' అంటూ ఈ ప్రకటన వెలువడిన వెంటనే నోయల్ టాటా ట్వీట్ చేశారు.

2012లోనే తెరపైకి పేరు

ప్రచారానికి దూరంగా ఉండే నోయల్ టాటా పేరు నిజానికి 2012లోనే రతన్ టాటా తర్వాత టాటా గ్రూప్ చైర్మన్‌గా తెరపైకి వచ్చింది. అయితే అప్పట్లో ఆయన తన బావమరిది సైరస్ మిస్త్రీకి ఈ పదవి కట్టబెట్టేందుకు వీలుగా ఆ పదవిపై పెద్దగా ఆసక్తి చూపలేదంటారు. ఇప్పుడు రతన్ టాటా, సైరస్ మిస్త్రీ ఇద్దరూ లేకపోవడంతో ఇక టాటా గ్రూప్ సారథ్యం స్వీకరించేందుకు నోయల్ టాటా కాదనలేదని సమాచారం.

టాటాల మనిషే

రతన్ టాటా సవతి సోదరుడైన నోయల్ టాటాకు.. టాటా గ్రూప్‌తో నలభై ఏళ్లకుపైగా అనుబంధం ఉంది. టాటా గ్రూప్ రిటైల్ కంపెనీ 'ట్రెంట్' బహుముఖ విస్తరణలో నోయల్ టాటాది కీలక పాత్ర. 1998లో ఒక స్టోర్‌తో ప్రారంభించి వివిధ ఫార్మాట్లలో ఆ సంస్థను 700కుపైగా స్టోర్లకు విస్తరించారు. వెస్ట్‌సైడ్, జుడియో, క్రోమాతో పాటు ఇటీవల టాటాల గూటికి చేరిన బిగ్ బాస్కెట్ వంటి కంపెనీలన్నీ ట్రెంట్ గొడుకు కిందే పనిచేస్తాయి. లిస్టెడ్ కంపెనీ అయిన ట్రెంట్ ప్రస్తుత మార్కెట్ క్యాప్ రూ.1.81 లక్షల కోట్ల వరకు ఉంది. ఇదిగాక టాటా గ్రూప్ కంపెనీలైన వోల్టాస్, టాటా ఇంటర్నేషనల్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ వంటి అనేక టాటా గ్రూప్ కంపెనీలకూ నోయల్ చైర్మన్‌గా ఉన్నారు. వీటికి తోడు టాటా స్టీల్, టైటాన్ కంపెనీలకు వైస్ చైర్మన్‌గానూ నోయల్ టాటా వ్యవహరిస్తున్నారు.

కుటుంబ నేపథ్యం

నావెల్ హెచ్ టాటా.. నోయల్ టాటా తండ్రి. తల్లి సిమోన్ హెచ్ టాటా స్విట్జర్లాండ్‌కు చెందిన వ్యాపారవేత్త. సిమోన్ హెచ్ టాటా కంటే ముందే నావెల్ హెచ్ టాటా రతన్ టాటా తల్లి సూనూ కమిశారియట్‌ను వివాహం చేసుకున్నారు. ఆ పెళ్లి ద్వారా నావెల్ హెచ్ టాటాకు రతన్, జిమ్మీ జన్మించారు. ఈ ముగ్గురు అన్నదమ్ముల్లో నోయల్ టాటా మాత్రమే వివాహితుడు. రతన్ టాటా, జిమ్మీ టాటా అవివాహితులు. నోయల్ టాటా భార్య ఆలూ మిస్త్రీ.. రతన్ టాటా తర్వాత టాటా గ్రూప్ పగ్గాలు చేపట్టిన సైరస్ మిస్త్రీకి స్వయానా సోదరి. షాపూర్జీ పల్లోంజీ గ్రూప్ అధినేత పల్లోంజీ మిస్త్రీ కుమార్తె.

షాపూర్జీ పల్లోంజీ కుటుంబానికి టాటా సన్స్‌లో 18.4 శాతం వాటా ఉన్న సంగతి తెలిసిందే. అంతేకాదు టాటా సన్స్‌లో షాపూర్జీ పల్లోంజీ కుటుంబం అతిపెద్ద ప్రైవేట్ వాటాదారుగా ఉంది. నోయల్ టాటా-ఆలూ మిస్త్రీ దంపతులకు లీ, మాయ అనే కుమార్తెలతో పాటు నెవిల్లే అనే ఒక కుమారుడు ఉన్నారు. ఇందులో లీ టాటా.. ప్రస్తుతం తాజ్ హోటల్స్‌ను నిర్వహించే ది ఇండియన్ హోటల్స్ వైస్ ప్రెసిడెంట్‌గా, మాయా టాటా క్యాపిటల్ కంపెనీలో ఉన్నత స్థానాల్లో పని చేస్తున్నారు. కుమారుడు నెవిల్లే కూడా ట్రెంట్, స్టార్ బజార్ సారథ్య బాధ్యతలు చూసుకుంటున్నారు.

ఆదాయ పన్ను వసూళ్లలో 18 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: ఆదాయ పన్ను (ఐటీ) నికర వసూళ్లు అక్టోబరు 10వ తేదీ నాటికి 18.3 శాతం పెరిగి రూ.11.25 లక్షల కోట్లకు చేరాయి. అందులో వ్యక్తిగత ఐటీ వసూళ్లు రూ.5.98 లక్షల కోట్లు కాగా కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ.4.94 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇవికాకుండా సెక్యూరిటీ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) రూపంలో రూ.30,630 కోట్లు, ఇతర పన్నులు రూ.2150 కోట్లు ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన పన్ను వసూలు మొత్తం రూ.9.51 లక్షల కోట్లు. కాగా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అక్టోబరు 10వ తేదీ మధ్య కాలంలో పన్ను రిఫండ్స్ మొత్తం రూ.2.31 లక్షల కోట్లుంది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే ఇది 46 శాతం అధికం. స్థూల ప్రాతిపదికన ప్రత్యక్ష పన్ను వసూళ్లు 22.3 శాతం పెరిగి రూ.13.57 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇందులో వ్యక్తిగత ఐటీ వసూలు రూ.7.13 లక్షల కోట్లు కాగా కార్పొరేట్ పన్ను వసూలు రూ.6.11 లక్షల కోట్లుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల రూపంలో మొత్తం రూ.22.07 లక్షల కోట్లు వసూలు చేయాలన్నది ప్రభుత్వం బడ్జెట్లో నిర్దేశించిన లక్ష్యం.

తగ్గిన ఫారెక్స్ నిల్వలు

న్యూఢిల్లీ: విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు అక్టోబరు 4తో ముగిసిన వారంలో 370.9 కోట్ల డాలర్ల మేరకు తగ్గి 70,117.60 వద్ద స్థిరపడ్డాయని ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించాయి. అంతకు ముందు వారంలో ఇవి చారిత్రక గరిష్ఠ స్థాయి 70,488.50 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. ఇదే వారంలో బంగారం నిల్వలు 4 కోట్ల డాలర్ల మేరకు దిగజారి 6,575.6 కోట్ల డాలర్ల వద్ద స్థిరపడ్డాయి.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	77,400 ▲	70,950 ▲	1,02,000 ▲
ముంబై	75,623 ▲	69,271 ▲	89,963 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

12వ తేదీ			
హైదరాబాద్	510	విజయవాడ	525
వరంగల్	512	గోదావరి	525
చిత్తూరు	538	విశాఖపట్నం	525
		దజను గుడ్లు రూ. 78	

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	114	విజయవాడ	125
వరంగల్	114	గుంటూరు	125
కరీంనగర్	114	ఒంగోలు	125
మహబూబ్‌నగర్	114	చిత్తూరు	126
కర్నూలు	114	నెల్లూరు	126
విశాఖపట్నం	120	అనంతపురం	126
గోదావరి	125		

పారిశ్రామికం నేలచూపు

న్యూఢిల్లీ: సుమారు రెండు సంవత్సరాల అనంతరం దేశంలో పారిశ్రామికోత్పత్తి ఆగస్టు నెలలో తొలిసారిగా ప్రతికూల వృద్ధిలో ప్రవేశించింది. మైనింగ్, విద్యుదుత్పత్తి రంగాల ఉత్పత్తి క్షీణత కారణంగా పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) గత ఏడాది ఆగస్టుతో పోల్చితే మైనస్ 0.1 శాతానికి దిగజారింది. జూలై నెల పారిశ్రామికోత్పత్తి వృద్ధి రేటును కూడా 4.8 శాతం నుంచి 4.7 శాతానికి కుదించారు. గత ఏడాది ఆగస్టులో ఐఐపీ వృద్ధి రేటు 10.9 శాతం ఉండగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-ఆగస్టు నెలల మధ్య కాలంలో ఐఐపీ వృద్ధి రేటు 4.2 శాతానికి పరిమితమైంది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 6.2 శాతంగా ఉంది. ఈ ఆగస్టులో మైనింగ్ రంగం మైనస్ 4.3 శాతం, తయారీ రంగం 0.1 శాతం, విద్యుత్ రంగం మైనస్ 3.7 శాతం వృద్ధిని నమోదు చేశాయి. 2022 అక్టోబరులో నమోదైన 4.1 శాతం ప్రతికూల వృద్ధి తర్వాత ఐఐపీ నెగిటివ్ జోన్‌లోకి రావడం ఇదే ప్రథమం.

అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లో మార్కెట్

ముంబై: పారిశ్రామికోత్పత్తి గణాంకాలు వెలువడడానికి ముందు ఇన్వెస్టర్లలో నెలకొన్న అప్రమత్తత, అమ్మకాల ఒత్తిడి ప్రభావంతో శుక్రవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. కొద్ది రోజులుగా విదేశీ నిధులు తరలిపోతూ ఉండడం, రూపాయి బలహీనత, ప్రపంచ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇన్వెస్టర్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బ్యాంకింగ్, యుటిలిటీ, ఫైనాన్షియల్ విభాగాల షేర్లలో ఇన్వెస్టర్లు అమ్మకాలు సాగించారు. అయితే మెటల్ విభాగం షేర్లలో జోరుగా కొనుగోళ్లు సాగడంతో నష్టాలు కొంత మేరకు పరిమితం అయ్యాయి. మొత్తం మీద ఆటుపోట్లతో సాగిన పయనంలో సెన్సెక్స్ 230.05 పాయింట్ల నష్టంతో 81381.36 వద్ద ముగియగా నిఫ్టీ 34.20 పాయింట్ల నష్టంతో 24,964.25 వద్ద ముగిసింది. మార్కెట్‌ను ఉత్తేజపరిచే వార్తలేవీ లేకపోవడం వల్ల ట్రేడింగ్ పూర్తిగా సైడ్‌వేస్ ధోరణిలో సాగిందని విశ్లేషకులంటున్నారు.

ట్రాఫిక్‌సోల్ ఐటీఎస్ టెక్నాలజీస్‌పై సెబీ దర్యాప్తు: ఎస్ఎంఈ విభాగంలోని ట్రాఫిక్‌సోల్ ఐటీఎస్ టెక్నాలజీస్ షేర్ల లిస్టింగ్‌ను నిలిపివేయాలని బీఎస్ఈని సెబీ ఆదేశించింది. ఐపీఓకు అనుమతి కోరుతూ సమర్పించిన దరఖాస్తులో సంస్థ చేసినట్టు చెబుతున్న తప్పుడు ప్రకటనలపై సవివరమైన దర్యాప్తు చేపట్టాలని సెబీ నిర్ణయించింది. ఈ దర్యాప్తు 30 రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని సెబీ గడువు పెట్టింది. ఆ సంస్థ ఐపీఓ ద్వారా సేకరించిన సొమ్మును వడ్డీ ఆర్జించే ఎస్క్రో ఖాతాలో భద్రపరచాలని బీఎస్ఈకి సూచించింది. ఎస్ఎంఈ వేదిక ద్వారా కంపెనీ షేర్ల లిస్టింగ్‌ను బీఎస్ఈ వాయిదా వేసిన 30 రోజుల అనంతరం సెబీ నుంచి ఈ ఆదేశాలు వెలువడ్డాయి. రూ.66-70 ధరల శ్రేణిలో జారీ అయిన ఈ ఐపీఓకి 345 రెట్లు అధిక సబ్‌స్క్రిప్షన్ లభించింది. రూ.45 కోట్లు వసూలు చేయాలన్నది లక్ష్యం కాగా రూ.10,000 కోట్లకు పైబడిన బిడ్లు దాఖలయ్యాయి.

- బర్నర్స్ తయారీ కంపెనీ మయూఖ్ డీల్ ట్రేడ్ లిమిటెడ్.. రైట్స్ ఇష్యూ ద్వారా రూ.49 కోట్లు సమీకరించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కంపెనీ బోర్డు ఆమోదం లభించిందని తెలిపింది. అలాగే రూ.5 ముఖ విలువతో కూడిన ప్రతి షేరును రూ.1 ముఖ విలువతో కూడిన ఐదు షేర్లుగా విభజించేందుకు కూడా బోర్డు ఆమోదం లభించిందని వెల్లడించింది.

ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపాయి

ముంబై: ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి మారకం రేటు రోజురోజుకీ కుదేలవుతోంది. శుక్రవారం మరో 12 పైసలు నష్టపోయి రూ.84.10 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం రేటు ఇంత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఇదే మొదటిసారి. శుక్రవారం ఉదయం గురువారంతో పోలిస్తే ఒక పైసా నష్టంతో రూ.83.97 వద్ద కొద్దిగా మెరుగ్గానే ప్రారంభమైనా ఇంట్రాడేలో రూ.83.96-84.10 మధ్య ట్రేడైంది. చివరికి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.84.10 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్లో కొనసాగుతున్న ఎఫ్‌పీఐల అమ్మకాలు, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో మండుతున్న చమురు ధర ఇందుకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.

టయోటా కిర్లోస్కర్ కొత్త అర్బన్ క్రూయిజర్ హైరైడర్



బెంగళూరు: టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) మార్కెట్లోకి ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ అర్బన్ క్రూయిజర్ హైరైడర్‌ను విడుదల చేసింది. ప్రీమియం యాక్సెసరీస్ ప్యాకేజీ, స్మార్ట్‌నెస్, మరింత కంఫర్ట్‌తో దీన్ని తీసుకువచ్చింది. జీ, వీ వేరియంట్స్‌తో హైబ్రిడ్, నియో డ్రైవ్ పవర్‌ట్రెయిన్స్‌తో ఇది అందుబాటులో ఉండనుంది. దేశవ్యాప్తంగా ఉన్న టయోటా డీలర్‌షిప్ కేంద్రాల్లో సమగ్ర ప్యాకేజీతో ఈ అర్బన్ క్రూయిజర్ అందుబాటులో ఉంటుందని టీకేఎం వెల్లడించింది.

కార్యకలాపాలు మరింత స్థానికం చేయడానికే...

ఐపీఓపై హ్యుండయ్ మోటార్స్

న్యూఢిల్లీ: కంపెనీ కార్యకలాపాలను భారత్‌లో మరింత స్థానికం చేయడానికే తాము పబ్లిక్ ఇష్యూ జారీ చేస్తున్నట్టు దక్షిణ కొరియా ఆటో దిగ్గజం హ్యుండయ్ మోటార్స్ తెలిపింది. ఈ కంపెనీ అనుబంధ సంస్థ ఒక విదేశీ మార్కెట్లో ఐపీఓ జారీ చేయడం ఇదే ప్రథమం. దేశ చరిత్రలో అతిపెద్ద ఐపీఓ కూడా ఇదే. రూ.27,870 కోట్ల సమీకరణ లక్ష్యంతో వస్తున్న ఈ ఐపీఓ వచ్చే మంగళవారం ప్రారంభమై గురువారం ముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ సోమవారం ప్రారంభమవుతుంది. 26 సంవత్సరాలుగా తాము భారత దేశంలో ఉన్నామని, అధిక మార్కెట్ భాగస్వామ్యం సాధించి ద్వితీయ స్థానంలో నిలిచామని కంపెనీ సీఓఓ తరుణ్ గార్గ్ అన్నారు. భారతీయులు తమ పట్ల చూపుతున్న అపార ప్రేమాభిమానాలను ఆసరా చేసుకుని తమ కార్యకలాపాలు మరింత స్థానికం చేసే దిశగా ముందడుగు వేయాల్సిన తరుణం ఇదేనని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు. భారత ప్రజలకు విశ్వసనీయమైన బ్రాండ్‌గా నిలవడమే తమ లక్ష్యమని తరుణ్ గార్గ్ అన్నారు.



టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్ డీఎస్పీగా విధుల్లో చేరాడు. శుక్రవారం హైదరాబాద్‌లో డీజీపీ జితేందర్ రెడ్డిని ఆయన కార్యాలయంలోనే మర్యాదపూర్వకంగా కలిసి జాయినింగ్ రిపోర్టును అందించాడు. రాష్ట్ర కేబినెట్ తీర్మానం మేరకు నిబంధనలను సడలించి, ప్రత్యేక జీఓ విడుదల చేసి సిరాజ్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారు.

ప్రతిభకు పేదరికం అడ్డు

ఆసియా సాఫ్ట్‌బాల్‌కు ఎంపికైన తెలంగాణ క్రీడాకారిణులు

ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూపులు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి రాష్ట్రానికి కీర్తిప్రతిష్ఠలు తీసుకురావాలనేది వారి ఆకాంక్ష. అయితే పేదరికం వారి ప్రతిభకు, ఉత్సాహానికి బంధనాలు వేస్తోంది. తైవాన్‌లో వచ్చే మంగళవారం నుంచి జరగనున్న ఆసియా సాఫ్ట్‌బాల్ కప్‌నకు సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యార్థినులు ఎల్.రాణి, ఎ. ఇందు, జి.మమత ఎంపికయ్యారు. ప్రయాణ ఖర్చులకు గానూ వీరికి రూ.4.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఇందుకోసం వీరు ఎన్నిసార్లు ఉన్నతాధికారులను ఆశ్రయించినా సరైన సమాధానం రాలేదని తెలుస్తోంది. దిక్కుతోచని స్థితిలో ఆ ముగ్గురు క్రీడాకారిణులు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారు.

ఆస్ట్రేలియా హ్యాట్రిక్

9 వికెట్లతో పాకిస్థాన్‌పై గెలుపు

మహిళల టీ20 వరల్డ్ కప్



దుబాయ్: డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా టీ20 వరల్డ్ కప్‌లో వరుసగా మూడో విజయంతో హ్యాట్రిక్ కొట్టింది. శుక్రవారం జరిగిన గ్రూప్ 'ఎ' మ్యాచ్‌లో తొమ్మిది వికెట్లతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. తద్వారా గ్రూప్ టాపర్ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోవడంతో సెమీఫైనల్ స్థానాన్ని దాదాపు ఖాయం చేసుకుంది. మొదట పాకిస్థాన్ 19.5 ఓవర్లలో 82 పరుగులకే కుప్పకూలింది. అలియా రియాజ్ (26), సిద్రా అమీన్ (12), ఇరామ్ జావెద్ (12) మోస్తరుగా ఆడారు. గార్డెనర్ నాలుగు, సదర్లాండ్, వేరామ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఇక స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 11 ఓవర్లలో 83/1 స్కోరుతో ఛేదించింది. కెప్టెన్ హీలీ (37 రిటైర్డ్ హర్ట్), ఎలీస్ పెర్రీ (22 నాటౌట్) మెరిశారు. గార్డెనర్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఆదివారం జరిగే తదుపరి మ్యాచ్‌లో భారత్‌ను ఆస్ట్రేలియా ఢీకొననుంది.

సంక్షిప్తస్కోర్లు: పాకిస్థాన్: 19.5 ఓవర్లలో 82 ఆలౌట్ (అలియా రియాజ్ 26, సిద్రా అమిన్ 12, ఇరామ్ జావెద్ 12, గార్డెనర్ 4/21, సదర్లాండ్ 2/15, వేరామ్ 2/16); **ఆస్ట్రేలియా:** 11 ఓవర్లలో 83/1 (హీలీ 37 రిటైర్డ్ హర్ట్, ఎలీస్ పెర్రీ 22 నాటౌట్, గార్డెనర్ 7 నాటౌట్, సాదియా ఇక్బాల్ 1/17).

ఫైనల్లో అలాస్కన్‌తో త్రివేణి ఢీ

లండన్: గ్లోబల్ చెస్ లీగ్ ఫైనల్లో టేబుల్ టాపర్ పీబీజీ అలాస్కన్ నైట్స్‌తో డిఫెండింగ్ చాంపియన్ త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ అమీతుమీ తేల్చుకోనుంది. శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో త్రివేణి 9-7తో ఆల్‌పైన్ ఎస్‌జీ పైపర్స్‌పై గెలిచింది. ఇతర మ్యాచ్‌ల్లో అలాస్కన్ నైట్స్ 14-5తో అమెరికన్ గ్యాంబిట్స్‌పై, గ్యాంజెస్ గ్రాండ్‌మాస్టర్స్ 12-4తో అప్‌గ్రాడ్ ముంబా మాస్టర్స్‌పై నెగ్గాయి. లీగ్ దశ ముగిసేసరికి అలాస్కన్ 24 పాయింట్లతో టాప్‌లో నిలవగా, త్రివేణి 18 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. శనివారం ఫైనల్ జరగనుంది.

మ్యాచ్ రా. 7 గం.నుంచి స్పోర్ట్స్ 18లో...

టార్గెట్.. క్లీన్‌స్వీప్



ఉప్పల్ మైదానంలో పిచ్‌ని పరిశీలిస్తున్న కెప్టెన్ సూర్యకుమార్

ఉప్పల్ వేదికగా పోరు

టీమిండియాలో మార్పులు ? బంగ్లాతో నేడు ఆఖరి టీ20

హైదరాబాద్: తొలి రెండు టీ20ల్లో ఏకపక్ష విజయాలు సాధించిన భారత్..బంగ్లాదేశ్‌తో ఆఖరి మ్యాచ్‌లోనూ ఆ జోరు కొనసాగించడం ద్వారా సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని భావిస్తోంది. రెండు జట్ల మధ్య మూడో, చివరి మ్యాచ్ శనివారం ఇక్కడ జరగనుంది. మరోవైపు ఈ మ్యాచ్‌లో గెలుపొంది వెటరన్ మహ్మదుల్లాకు విజయంతో వీడ్కోలునివ్వాలని బంగ్లాదేశ్ పట్టుదలగా ఉంది. సిరీస్‌ను టీమిండియా ఇప్పటికే సొంతం చేసుకున్న నేపథ్యంలో రిజర్వ్ ఆటగాళ్లను పరిశీలించే అవకాశముంది. దాంతో లెగ్‌స్పిన్నర్ రవి బిష్ణోయ్, హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మ, జితేశ్ శర్మ, హర్షిత్ రాణాల్లో ఒకరిద్దరికి స్థానం దక్కవచ్చు. రెండు మ్యాచ్‌ల్లోనూ ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ అంచనాలను అందుకోలేకపోయారు. మొదటి టీ20లో ఇద్దరూ తక్కువ స్కోర్లకే అవుట్‌కాగా..ఢిల్లీ మ్యాచ్‌లో చక్కటి ఆరంభాలను భారీ స్కోర్లుగా మలచలేకపోయారు. ఇక..తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్‌పై మరోసారి అందరి దృష్టి నిలిచింది. రెండో టీ20లో బంగ్లాదేశ్ బౌలర్లను ఎడాపెడా బాదేసిన నితీశ్..బౌలింగ్‌లోనూ రాణించి రెండు వికెట్లు పడగొట్టాడు. సుదీర్ఘకాలం తర్వాత జట్టులో చోటు దక్కించుకున్న మిస్టర్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి రెండు మ్యాచ్‌ల్లోనూ సత్తా చాటాడు. స్పీడ్‌స్టర్ మయాంక్ యాదవ్ 150 కి.మీ.లకుపైగా వేగంతో ఆకట్టుకున్నాడు. 38 ఏళ్ల బంగ్లా వెటరన్ ఆటగాడు మహ్మదుల్లా ఆఖరి టీ20 మ్యాచ్ ఆడబోతున్నాడు. ఢిల్లీలో జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ టాపార్డర్ బ్యాటర్లంతా విఫలమైన వేళ..మహ్మదుల్లా (41)నే చెప్పుకోతగ్గ స్కోరు చేయడం గమనార్హం. మరి..విజయంతో అతడికి వీడ్కోలు పలకాలంటే బంగ్లాదేశ్ బ్యాటర్లతోపాటు బౌలర్లు అద్భుతంగా రాణించక తప్పదు.



షంటో

జట్లు (అంచనా)

భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్, రింకూ సింగ్, హార్దిక్, పరాగ్, సుందర్, వరుణ్/బిష్ణోయ్, అర్ష్‌దీప్, మయాంక్ యాదవ్/హర్షిత్.

బంగ్లాదేశ్: షంటో (కెప్టెన్), పర్వేజ్, లిట్టన్ (కీపర్), తౌహిద్, మహ్మదుల్లా, మెహ్దీహసన్, మెహ్దీహసన్ మిరాజ్, రిషద్, టస్కిన్, తన్జిమ్ సకీబ్, ముస్తాఫిజుర్

పిచ్: ఈ పిచ్‌పై 2024 ఐపీఎల్‌లో మూడు జట్లు తొలుత బ్యాటింగ్ చేసి 200లకుపైగా పరుగులు చేసి గెలుపొందాయి. అంటే..పరుగుల వరద ఖాయమన్నమాట.

వాతావరణం..

గత రెండు రోజులుగా హైదరాబాద్‌లో సాయంత్రం వేళ వర్షం కురుస్తోంది. శుక్రవారం కూడా భారీ వర్షం కురవడంతో మైదానాన్ని కవర్లతో కప్పాల్సి వచ్చింది. దాంతో బంగ్లాదేశ్ జట్టు ప్రాక్టీస్‌కు అంతరాయం కలిగింది. శనివారం ఉదయం వర్షం కురిసే అవకాశం 40 శాతం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అయితే మ్యాచ్ సమయంలో వర్షానికి లేకపోయినా, ఆకాశం మేఘావృతమై ఉంటుందని సమాచారం.

స్పోర్ట్స్

మహిళల వరల్డ్‌కప్‌లో నేడు

న్యూజిలాండ్ X శ్రీలంక	మ. 3.30
బంగ్లాదేశ్ X దక్షిణాఫ్రికా	రా. 7.30

కివీస్‌తో టెస్టులకు రోహిత్ సేన ఇదే..

రిజర్వ్ ఆటగాడిగా నితీశ్



ముంబై: స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరగనున్న మూడు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ సారథ్యంలోని ఈ జట్టుకు జస్‌ప్రీత్ బుమ్రాను వైస్ కెప్టెన్‌గా నియమించారు. ఈనెల 16 నుంచి బెంగళూరులో జరిగే తొలి టెస్టుతో సిరీస్ ఆరంభమవనుంది.


జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్),బుమ్రా (వైస్ కెప్టెన్)యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్ (వికెట్‌కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్‌కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాష్‌దీప్; **రిజర్వ్ ప్లేయర్లు:** నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ

సెమీస్‌లో రష్మిక

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఐటీఎఫ్ మహిళల వరల్డ్ టెన్నిస్ టూర్ మైసూర్ ఓపెన్‌లో హైదరాబాద్ అమ్మాయి శ్రీవల్లి రష్మిక సెమీఫైనల్లో ప్రవేశించింది. శుక్రవారం జరిగిన క్వార్టర్స్ పోరులో శ్రీవల్లి 6-2, 6-2తో భారత్‌కే చెందిన ఆకాంక్షపై నెగ్గి టైటిల్‌కు చేరువైంది. అంతకుముందు జరిగిన ప్రీక్వార్టర్స్‌లో రష్మిక 6-1, 6-3తో తనీషా కశ్యప్‌పై గెలుపొందింది.

మనన్ భారీ శతకం

- గుజరాత్ 334/8
- హైదరాబాద్‌తో రంజీ



మిలింద్ (3/51)

హైదరాబాద్: మనన్ హింగ్రాజియా (174 నాటౌట్) భారీ శతకం సాధించడంతో గుజరాత్ రంజీ సీజన్‌ను ఘనంగా ప్రారంభించింది. హైదరాబాద్‌తో ఇక్కడి జింఖానా గ్రౌండ్స్‌లో శుక్రవారం మొదలైన మ్యాచ్‌లో గుజరాత్ తొలి ఇన్నింగ్స్‌లో ఆట ఆఖరికి 8 వికెట్లకు 334 పరుగులు సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పర్యాటక జట్టు ఆరంభంలో తడబాటుకు లోనైంది. 98 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన దశలో మనన్-ఉర్విల్ పటేల్ (60) ఆరోవికెట్‌కు 112 పరుగుల భాగస్వామ్యం ఏర్పరచి ఆదుకున్నారు. మనన్‌కు తోడు వాఘేలా (24) క్రీజులో ఉన్నాడు. హైదరాబాద్ బౌలర్లలో చామ విలింద్ (3/51), నిషాంత్ (2/46), తనయ్ త్యాగరాజన్ (2/62) రాణించారు.

పాక్‌కు ఘోర పరాభవం

ఇన్నింగ్స్ తేడాతో ఇంగ్లండ్ విజయం



జాక్ లీచ్ (4/30)

ముల్తాన్: టెస్టు క్రికెట్ చరిత్రలోనే ఘోర పరాజయాన్ని పాకిస్థాన్ జట్టు మూటగట్టుకుంది. శుక్రవారం ముగిసిన తొలి టెస్టులో ఇంగ్లండ్ జట్టు ఇన్నింగ్స్ 47 పరుగుల తేడాతో భారీ విజయాన్ని అందుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 152/6తో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన పాకిస్థాన్ 220 పరుగులకు ఆలౌటైంది. 11వ నెంబర్ ఆటగాడు అబ్రార్ అహ్మద్ జ్వరం కారణంగా బ్యాటింగ్‌కు దిగలేదు. సల్మాన్ ఆగా (63), ఆమెర్ జమాల్ (55 నాటౌట్) రాణించారు. ఐదోరోజు పతనమైన మూడు వికెట్లనూ జాక్ లీచ్ సాధించాడు. మొత్తంగా లీచ్‌కు నాలుగు వికెట్లు దక్కాయి. కాగా 147 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో మొదటి ఇన్నింగ్స్‌లో 500కుపైగా పరుగులు సాధించి..ఇన్నింగ్స్ తేడాతో ఓటమిపాలైన తొలి జట్టుగా పాక్ అపఖ్యాతిని మూటగట్టుకుంది. మొదటి ఇన్నింగ్స్‌లో పాక్ 556, ఇంగ్లండ్ 7 వికెట్లకు 823 (డిక్లేర్డ్) పరుగులు చేశాయి. కాగా 2021 ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకూ పాకిస్థాన్ జట్టుకు సొంతగడ్డపై విజయం దక్కలేదు. అప్పటినుంచి 11 టెస్టులాడి ఏడు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది.



www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI



శనివారం | 12-10-2024 | పేజీలు: 18 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 | సంచిక (Issue) : 178 | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | హైదరాబాద్ సిటీ*



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు 'ఆంధ్రజ్యోతి' దసరా శుభాకాంక్షలు.

సెలవు దసరా సందర్భంగా శనివారం మా కార్యాలయాలకు సెలవు. కావున 'ఆంధ్రజ్యోతి' ఆదివారం (13-10-24) సంచిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం.

- మేనేజింగ్ డైరెక్టర్

సమగ్ర కుల గణన

- ఇంటింటివారీగా వివరాల సేకరణ
- సామాజిక, ఆర్థిక పరిస్థితులు, విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల లెక్కలు
- 60 రోజుల్లో పూర్తి చేయాలని నిర్ణయం
- ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అవకాశాలే లక్ష్యం
- ఈడబ్ల్యూఎస్ లెక్కలకూ ఇదే ప్రాతిపదిక?
- సర్వే పర్యవేక్షణ బాధ్యత ప్రణాళిక శాఖకు
- రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



కొందుర్గులో సమీకృత గురుకుల పాఠశాలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన

హైదరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి అన్ని కుటుంబాలకు సంబంధించి కులం, ఆర్థిక, సామాజిక స్థితిగతులు సహా పూర్తి వివరాలను సేకరించనుంది. రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీలు, ఇతర బలహీన వర్గాల వారికి సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో మెరుగైన ప్రాతినిధ్యం కల్పించేందుకు సమగ్ర కుల గణన చేపట్టాలని శాసనసభ, మంత్రిమండలి ఇటీవల నిర్ణయించిన నేపథ్యంలో దాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం శుక్రవారం జీవో జారీ చేసింది. ఈ సర్వేను మొత్తం 60 రోజుల్లో

మిగతా 2వ పేజీలో...

విద్యాశాఖ.. సమూల ప్రక్షాళన

- అందుకే ఆ శాఖను నా వద్దే పెట్టుకున్నా
- కేసీఆర్ హయాంలో 5 వేల స్కూళ్ల మూత: సీఎం
- కొందుర్గులో సమీకృత గురుకులానికి శంకుస్థాపన
- రాష్ట్ర వ్యాప్తంగా 28 చోట్ల ఒకే రోజు భూమి పూజ

2

ఎస్సీ వర్గీకరణ కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ షమీమ్ అఖ్తర్ నియామకం

- నివేదిక సమర్పణకు 60 రోజుల గడువు
- 2011 జనాభా లెక్కలే ప్రాతిపదిక

2

'ఇందిరమ్మ ఇళ్ల'కు కమిటీలు!

- ఊళ్లలో సర్పంచ్, మునిసిపాలిటీల్లో కౌన్సిలర్ ఛైర్మన్
- కమిటీల్లో సభ్యులుగా బీసీ, ఎస్సీ, ఎస్టీల నుంచి ఒక్కొక్కరు
- ఛైర్మన్లు, కన్వీనర్లు, సభ్యులకు అవగాహన తరగతులు

వైద్య ఆరోగ్య శాఖలో కొలువుల మేళా

- 371 పోస్టులకు నోటిఫికేషన్.. ఇప్పటికే 7300 నియామకాలు పూర్తి.. భర్తీ ప్రక్రియలో మరో 6500

2









డిసెంబరులో ఎన్డీఎస్ఏ తుది నివేదిక!?

తేలనున్న కాళేశ్వరం మనుగడ

- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై 80% పరీక్షలు పూర్తి!
- ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ కీలక చర్చలు
- మంత్రి చిత్తశుద్ధికి ఎన్డీఎస్ఏ చైర్మన్ ప్రశంసలు



న్యూఢిల్లీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు మనుగడ ఏంటనేది డిసెంబరులో తేలనుంది. ఈ ప్రాజెక్టును కొనసాగించాలా, కొనసాగిస్తే ఎలా..? అన్న అంశాలపై డిసెంబరులోనే సమగ్ర నివేదిక ఇవ్వగలమని 'జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్డీఎస్ఏ)' అధికారులు తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఢిల్లీలో ఎన్డీఎస్ఏ చైర్మన్ అనిల్ కుమార్ విజ్, కాళేశ్వరం బ్యారేజీ కమిటీ చైర్మన్ చంద్రశేఖరన్ అయ్యర్‌లతో సమావేశమయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి మూడు జాతీయ ప్రయోగ శాలలు తమ పరీక్షల్ని దాదాపు 80 శాతం ముగించాయని, మరో 20 శాతం జరపాల్సి ఉందని అధికారులు మంత్రికి చెప్పినట్లు తెలిసింది. మేడిగడ్డ వదిలేసినా కన్నెపల్లి వద్ద తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నిర్వహించి, ఆయకట్టును నిలుపుకోవాలని భావిస్తున్నట్లు ఉత్తమ్ వారికి చెప్పారు. వార్ధాపై బ్యారేజీతో పాటు ప్రాణహితపై తుమ్మిడిహట్టికి దిగువన రబ్బర్ డ్యామ్ నిర్మాణం చేపట్టాలనే ప్రతిపాదన గురించి ఆయన చెప్పినట్లు సమాచారం. ఈ రెండింటి నీళ్లను గ్రావిటీ ద్వారా సుందిళ్లకు తరలించి ఎల్లంపల్లిలోకి పంపింగ్ చేయాలనుకుంటున్నట్లు ఆయన వివరించారు. మేడిగడ్డ తప్ప అన్ని ఇతర నిర్మాణాలను వినియోగించుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. అయితే ఏదైనా తుది నివేదికల ద్వారానే సాధ్యమని ఎన్డీఎస్ఏ అధికారులు చెప్పినట్లు తెలిసింది. భూపరీక్షలు చేసిన తర్వాతే తుది నివేదిక ఇవ్వగలమని ఎన్డీఎస్ఏ అధికారులు చెప్పారు. గతంలో తాము చెప్పిన పరీక్షలను చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆలస్యం చేశారని, ఈలోపు వర్షాకాలం వచ్చిందని కేంద్ర అధికారులు చెప్పినట్లు సమాచారం. కొన్ని చోట్ల చేసిన మరమ్మతులపై వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా ఎన్డీఎస్ఏకు లేఖ రాసి ఆగమేఘాలపై ఈ సమావేశం ఏర్పాటు చేయమని కోరడంతో అధికారులు దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులను పిలిచి సమావేశాన్ని నిర్వహించారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన సమావేశంలో మూడు బ్యారేజీల విషయంలో దాదాపు అన్ని విషయాలను క్షుణ్ణంగా చర్చించారు. బ్యారేజీలు కొట్టుకుపోయే అవకాశాలు లేవని తాము చెప్పామని ఎన్డీఎస్ఏ అధికారులు అన్నట్లు తెలిసింది. ఉత్తమ్ తండ్రి మరణించిన విషయాన్ని తెలుసుకుని సమావేశంలో ఎన్డీఎస్ఏ చైర్మన్ తీవ్ర సంతాపం తెలిపారు. గురువారం తండ్రి పెద్ద కర్మ జరిగిన వెంటనే ఉత్తమ్ ఈ సమావేశానికి రావడం ఆయన చిత్తశుద్ధిని తెలియజేస్తోందని ప్రశంసించినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టులో కనీసం రెండు బ్యారేజీలనైనా కాపాడగలిగితే రైతాంగానికి మేలు జరుగుతుందని, తాము సాధ్యమైనంత త్వరలో పరీక్షలు పూర్తి చేసి తుది నివేదికలు సమర్పిస్తామని సమావేశంలో అధికారులు హామీ ఇచ్చినట్లు సమాచారం.

స్కిల్ వర్సిటీలో 4 కోర్సుల్లో ప్రవేశాలు

- ఈ నెల 29 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో నాలుగు కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ నెల 29వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ పరిశ్రమలు, వాణిజ్య శాఖ కోరింది. వర్సిటీలో మూడు స్కూళ్ల(విభాగాలు)ను ఇప్పటికే ప్రారంభించారు. స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్ అండ్ ఈ-కామర్స్, స్కూల్ ఆఫ్ హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మాసూటికల్ అండ్ లైఫ్ సైన్సెస్ విభాగాల్లో నాలుగు కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్, కీ కన్సైనర్ ఎగ్జిక్యూటివ్, ఫినిషింగ్ స్కిల్స్ ఇన్ నర్సింగ్ ఎక్సలెన్స్, ఫార్మా అసోసియేట్ కోర్సుల్లో ఈ నెల 29వ తేదీలోగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం కోరింది. ఈ కోర్సుల్లో చేరిన వారికి నవంబరు 4వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. తరగతులను ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఈస్కీ)తోపాటు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ తాత్కాలిక క్యాంపస్‌లలో నిర్వహించనున్నారు. దరఖాస్తులను వర్సిటీ వెబ్‌సైట్ (http:yisu.in)లో సమర్పించాలని కోరారు.

విద్యాశాఖ..

సమూలాల ప్రక్షాళన

అందుకే ఆ శాఖను నా వద్దే పెట్టుకున్నా.. టీచర్ల బదిలీలు, పదోన్నతులు పూర్తి చేశాం

- ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్య: సీఎం రేవంత్
- కొందుర్గులో సమీకృత గురుకులానికి శంకుస్థాపన
- రాష్ట్ర వ్యాప్తంగా 28 చోట్ల ఒకే రోజు భూమి పూజ

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

విద్యాశాఖను సమూల ప్రక్షాళన చేస్తున్నామని, అందుకే ఆ శాఖను తన వద్దే పెట్టుకున్నానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే టీచర్ల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పూర్తి చేసి ప్రభుత్వంపై నమ్మకం కలిగించామన్నారు. పేదలకు విద్యను చేరువ చేయాలన్న సదుద్దేశంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని వెల్లడించారు. 1972లో పీవీ నర్సింహారావు దార్శనిక ఆలోచనతో రెసిడెన్షియల్ స్కూల్ విధానాన్ని తీసుకొచ్చారని, అలాంటి స్కూల్‌లో చదువుకొనే బుర్రా వెంకటేశం వంటి వారు ఐఏఎస్ స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంతో పాటు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తామని ఎన్నికలకు ముందు మాట ఇచ్చామని, ఆ దిశగా ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నామని చెప్పారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని కొందుర్గులో రూ.125కోట్లతో 25 ఎకరాల్లో నిర్మించనున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాలకు శంకుస్థాపనలు చేయగా.. మిగతా చోట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో పేదలకు విద్యను దూరం చేసేందుకు కేసీఆర్ కుట్ర పన్నారని ఆరోపించారు. పదేళ్ల పాలనలో 5వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేశారని గుర్తు చేశారు. పేదలందరూ గొర్రెలు బర్రెలు, పందులు మేపుతూ చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. చదువుకునే విద్యార్థులను కూడా కులాల వారీగా విభజించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరు గురుకులాలు ఏర్పాటు చేసి.. ఇరుకు గదుల్లో విద్యార్థులను బంధించారని పేర్కొన్నారు. పేద విద్యార్థులు చదువుకుంటే ప్రశ్నిస్తారనే భయంతో.. వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని ఆరోపించారు. 33 జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలను దిగమింగి పార్టీ భవనాలు కట్టుకున్నారు కానీ.. పేద పిల్లలు ఉండే హాస్టళ్లు, గురుకులాల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదని దుయ్యబట్టారు. చివరకు ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలూ కల్పించలేదని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్ల మేర అప్పులు చేసిన కేసీఆర్.. పాఠశాలల్లో సదుపాయాల కోసం రూ.10వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని మండిపడ్డారు.



సున్నా వచ్చినా.. జ్ఞానోదయం కాలేదు?

పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చినా.. బీఆర్ఎస్‌కు జ్ఞానోదయం కాలేదని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. "బీఆర్ఎస్ వాళ్లకు జ్ఞానోదయం కాకున్నా ఫర్వాలేదు. మా మిత్రుడు మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఏమైందో అర్థం కావడం లేదు. ఆయనంటే నాకు గౌరవం ఉంది. ఆయన ఏ రాజకీయ పార్టీలో ఉన్నా నాకు అభ్యంతరం లేదు... పేద విద్యార్థుల కోసం రూ.కోట్లు వెచ్చించి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తుంటే ఎందుకు తప్పుపడుతున్నారు? పేదలకు విద్య, వైద్యం దూరం చేసిన ఆ దొరల పక్కనే చేరి మమ్మల్ని విమర్శించడం దారుణం. కేసీఆర్ వారసులు రాజ్యాలు ఏలాలి.. వందల కోట్లు దోచుకోవాలి..పేదలు మాత్రం బర్రెలు, గొర్రెలు, పందులు కాసుకోవాలా?" అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి రాగానే 90 రోజుల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని, తాజాగా 11వేలమంది టీచర్లను నియమించామని గుర్తు చేశారు. "ఎవరితోనైనా చెలగాటం ఆడవచ్చు కానీ.. టీచర్లతో చెలగాటమాడితే కష్టం. టీచర్లు ఏమీ అనరు గానీ.. పోలింగ్ బూత్‌లో వారు చేయాల్సిన పని చేస్తారు" అని చలోక్తి విసిరారు.

అన్ని వర్గాలు కలిసి మెలసి ఉండేలా..

ఒక్కో సమీకృత గురుకులాన్ని 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామని, రూ.125కోట్లు వెచ్చించి సకల సౌకర్యాలు కల్పిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. 2500 మంది విద్యార్థులు ఒకే చోట చదువుకునే విధంగా వీటిని నిర్మిస్తున్నామని చెప్పారు. ఇక్కడ చదువుకునే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లు ఇక్కడ నుంచే రావాలని తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. "ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వేర్వేరుగా గురుకులాలు ఉంటే వారి మనసుల్లో బాధ ఉంటుంది. మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నారు.. వేరుగా పెడుతున్నారనుకునే ప్రమాదం ఉంది. అందుకే చిన్నప్పటి నుంచి అందరూ కలిసి మెలిసి ఒకే చోట సోదర భావంతో ఉంటే భవిష్యత్తులో వారి మధ్య కల్మషాలు ఉండవు. అందుకే కులమతాలకు అతీతంగా పిల్లలంతా కలిసి ఉండాలనే సమీకృత గురుకులాలు తెస్తున్నాం" అని తెలిపారు.

నేను కూడా రెసిడెన్షియల్ విద్యార్థినే

తాను కూడా రెసిడెన్షియల్ విద్యార్థినేనని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని రెసిడెన్షియల్ స్కూల్లో చదివానని గుర్తు చేసుకున్నారు. వచ్చే రెండేళ్లలో తెలంగాణ విద్యా వ్యవస్థ.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. తమ ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకులం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని విద్యార్థులు మణి తేజ, శృతి పేర్కొన్నారు. సభలో ఆత్మవిశ్వాసంతో మాట్లాడటం గొప్ప విషయమంటూ ఆ ఇద్దరు విద్యార్థులను సీఎం అభినందించారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి శనివారం తన స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొండారెడ్డిపల్లికి రానున్నారు. కుటుంబసభ్యులతో కలిసి దసరా ఉత్సవాల్లో పాల్గొననున్నారు. అలాగే, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

7 కిలోమీటర్లు నడిచి

స్కూల్‌కు వెళ్లే వాళ్లం

ఆ పరిస్థితి నేటి తరానికి రావొద్దనే సమీకృత గురుకులాలు

- లక్ష్మీపురం సభలో భట్టి విక్రమార్క భావోద్వేగం
- యువతను నంబర్-1గా తీర్చిదిద్దుతాం: తుమ్మల
- విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట: పొంగులేటి
- కేసీఆర్‌కు మళ్లీ అధికారం... కల్లే: కోమటిరెడ్డి



(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

చిన్నతనంలో తన స్వగ్రామమైన లక్ష్మీపురం నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లి చదువుకున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. నిత్యం వాగులు, వంకలు, గుట్టలు దాటుకుంటూ వెళ్లే వాడినని గుర్తు చేసుకున్నారు. "మా అమ్మ నాకు స్నానం చేయించి, బట్టలు వేసి, తల దువ్వి పాఠశాలకు పంపించి.. తిరిగి వచ్చే వరకు నా బిడ్డ ఎట్ల వస్తాడో, ఏమైన ప్రమాదాలు జరుగుతాయో? ఏమో? అని ఆందోళన చెందేది" అంటూ భావోద్వేగానికి గురయ్యారు. తనలాగే సీఎం రేవంత్‌రెడ్డి కూడా తన స్వగ్రామంలో సౌకర్యాలు లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితి నేటి తరం విద్యార్థులకు రాకూడదనే ఒకే సారి 28 సమీకృత గురుకులాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురం పరిధిలో నిర్మించనున్న సమీకృత గురుకుల భవనాలకు భట్టి విక్రమార్క భూమిపూజ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికల్లా సమీకృత గురుకులాల్లో తరగతులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ యువతను నంబర్-1 స్థానంలో నిలబెట్టాలన్న లక్ష్యంతో ఒకే రోజు 28 సమీకృత గురుకులాలకు శంకుస్థాపనలు చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం జింకలతండాలో సమీకృత గురుకుల భవనానికి శంకుస్థాపన చేసి, ఆయన మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులున్నా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, విద్యా వ్యవస్థను పటిష్ఠం చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకుని.. తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని పిలుపునిచ్చారు. విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్లులో సమీకృత గురుకుల భవానినికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 28 పాఠశాలల భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు జరుగుతున్నాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే విధంగా సమీకృత గురుకుల పాఠశాలలు ఉంటాయన్నారు. పదేళ్ల పాలనలో రూ.7లక్షల కోట్లు దోచుకున్న కేసీఆర్‌ను ప్రజలు ఇకపై నమ్మరని, ఆ కుటుంబానికి అధికారం కల్లేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండలో సమీకృత గురుకులానికి శంకుస్థాపన అనంతరం ఆయన మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేల పిల్లలతో సమానంగా పేద పిల్లలకు ఈ స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తామని ప్రకటించారు. ములుగులో త్వరలో ఐటీ కంపెనీ ఏర్పాటు కానుందని మంత్రి ధనసరి సీతక్క తెలిపారు. ములుగు జిల్లాలోని ఇంచర్ల వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు ఆమె శంకుస్థాపన చేశారు. కుల, మత, వర్గ తేడా లేకుండా ఈ గురుకులాల ద్వారా ఉచిత విద్యను అందిస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. పెద్దపల్లి జిల్లా అడవిసోమన్‌పల్లిలో గురుకులానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ స్కూళ్లలో 4 నుంచి 12వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన జరుగుతుందన్నారు. కాగా, కొడంగల్‌లో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సమీకృత గురుకులానికి శంకుస్థాపన చేశారు.ర





ఖమ్మం జిల్లాలోని జింకలతండాలో గురుకుల భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల; పొన్నేకల్లులో సమీకృత గురుకులానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి

ఐఏఎస్‌ల కింకర్తవ్యం?

16లోగా ఏపీలో రిపోర్టు చేయాలన్న డీవోపీటీ.. కోర్టును ఆశ్రయించే అవకాశం

రెండు రాష్ట్రాలు అంగీకరిస్తేనే డిప్యుటేషన్..ముందు రిపోర్టు చేయాలని ఆలోచన

హైదరాబాద్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీవోపీటీ) ఆదేశాల ప్రకారం.. తెలంగాణను వీడి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిన ఐదుగురు ఐఏఎస్‌లు ఎ.వాణీప్రసాద్, వాకాటి కరుణ, డి.రొనాల్డ్‌రాస్, మల్లెల ప్రశాంతి, ఆమ్రపాలి కాట, ముగ్గురు ఐపీఎస్‌లు అంజనీకుమార్, అభిలాష బిస్త్, అభిషేక్ మహంతిల్లో తర్జనభర్జన మొదలైంది. ఏపీకి వెళ్లిపోవడమా? ఇతర మార్గాలను అనుసరించడమా? అని వారు మల్లగుల్లాలు పడుతున్నారు. కాగా, డీవోపీటీ నిర్ణయాన్ని, హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వెళ్లడమా, సుప్రీం కోర్టు తలుపు తట్టడమా అని ఆలోచిస్తున్నారు. డివిజన్ బెంచ్, సుప్రీంకు వెళ్లడం వీటిలో ఏది చేయాలన్నా ముందుగా ఏపీలో చేరాల్సిందేనని ఐఏఎస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఎందుకంటే.. డీవోపీటీ ఇచ్చిన గడువు ఎక్కువగా లేకపోవడమే. దసరా, 13న ఆదివారం కావడంతో 14, 15 తేదీల్లో మాత్రమే కోర్టుకు వెళ్లే అవకాశాలున్నాయి. అయితే, ఇది ఈ రెండు రోజుల్లో తేలే వ్యవహారంగా కనిపించడం లేదు. దీంతోనే ముందుగా ఏపీలో చేరతారని తెలుస్తోంది. కాగా, ఏపీ వెళ్లాల్సిన ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కలిశారు. ఇతరత్రా మార్గాలు ఏమైనా ఉన్నాయా అని పరిశీలిస్తున్నారు. వాణీప్రసాద్‌కు డీవోపీటీ రాసిన లేఖలో ఏపీలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఎప్పటిలోగా అని నిర్దిష్ట తేదీని పేర్కొనలేదు. దాంతో కోర్టుకు వెళ్లే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక కొంతమంది అధికారుల అంతర్రాష్ట్ర డిప్యూటేషన్‌పై చర్చ సాగుతోంది. ముఖ్యంగా ఆమ్రపాలి కాటను ఇలా కొనసాగించాలంటూ తెలంగాణ ప్రభుత్వం డీవోపీటీని కోరుతుందేమోనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటివి సైతం ఇప్పట్లో తేలకపోవచ్చు. దీనిపై ఇరు రాష్ట్రాల సీఎంలు పరస్పర అంగీకారానికి వచ్చి, డీవోపీటీకి లేఖ రాయాల్సి ఉంటుంది. డీవోపీటీ నిర్ణయం తీసుకోవాలంటే 15-20 రోజులు పట్టవచ్చు. కానీ, ఏపీలో చేరాల్సిన గడువు (ఈ నెల 16) ముంచుకొస్తోంది. ఈ దృష్ట్యా ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లకు తెలంగాణలో కొనసాగే అవకాశాలు దాదాపుగా సన్నగిల్లినట్లేనన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

మేం ఇక్కడే ఉంటాం!

- ఏపీలోనే మమ్మల్ని కొనసాగించండి
- సీఎంకు ముగ్గురు ఐఏఎస్‌ల వినతి

అమరావతి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తమను ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగించాలని, ఇక్కడే విధులు నిర్వహిస్తామని ముగ్గురు ఐఏఎస్ అధికారులు సీఎం చంద్రబాబుకు విన్నవించారు. ఈ నెల 16వ తేదీలోపు తెలంగాణలో రిపోర్టు చేయాలని కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం (డీవోపీటీ) ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో ఆరోగ్య శాఖ కమిషనర్ సీహెచ్ హరికిరణ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కె.సృజన, కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ తోలేటి శుక్రవారం సాయంత్రం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. తమ సొంత రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని.. పోస్టింగ్ తీసుకునే సమయంలో తాత్కాలిక అడ్రస్ కింద హైదరాబాద్ చిరునామాలు ఇచ్చామన్నారు. కేవలం అడ్రస్‌లో మార్పు వల్ల తమను తెలంగాణకు కేటాయించారని తెలిపారు. స్థానికత కింద తమను ఇక్కడే కొనసాగించేలా చూడాలని కోరారు. వారి అభ్యర్థనపై సీఎం సానుకూలంగా స్పందించారు. డీవోపీటీ అధికారులతో మాట్లాడతానని, కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని తనకు ముందే ఎందుకు చెప్పలేదని ఆయన వారిని ప్రశ్నించినట్లు తెలిసింది. చెప్పి ఉంటే కేంద్రంతో మాట్లాడి ఉండేవాడినని అన్నట్లు సమాచారం. కాగా.. తెలంగాణలో రిపోర్టు చేయాలన్న డీవోపీటీ ఆదేశాలపై కోర్టుకెళ్లాలని ఐఏఎస్‌లు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ అక్తర్

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

- నివేదిక సమర్పణకు 60 రోజుల సమయం
- 2011 జనాభా లెక్కలే అధ్యయనానికి ప్రాతిపదిక
- విధి విధానాల్లో స్పష్టం చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో షెడ్యూల్డు కులాల వర్గీకరణ దిశగా ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. శుక్రవారం ఏకసభ్య న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కమిషన్‌కు చైర్మన్‌గా తెలంగాణ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను నియమించింది. షెడ్యూల్డు కులాల ఉప-వర్గీకరణపై లోతైన అధ్యయనం నిర్వహించటానికి, సమస్యకు సంబంధించిన వివిధ అంశాలను జాగ్రత్తగా పరిశీలించి ప్రభుత్వానికి సిఫార్సులు చేయడానికి కమిషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కమిషన్ నియామకానికి సంబంధించి శుక్రవారం ఉత్తర్వు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రిజర్వేషన్ల ఫలాలు ఎస్సీలలోని అన్ని వర్గాలకు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై ఒక నివేదికను సమర్పించాలని జీవోలో పేర్కొంది. ప్రధానంగా మూడు అంశాలపై పరిపూర్ణ అధ్యయనం చేయాలని కమిషన్‌కు ఇచ్చిన విధి విధానాల్లో ప్రభుత్వం సూచించింది. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకొని జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ ఎస్సీల స్థితిగతులను అధ్యయనం చేస్తుంది. ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఉత్తమ్ కుమార్‌రెడ్డి నేతృత్వంలో కమిటీ వేసింది. మంత్రులు దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవి సభ్యులుగా ఉన్న ఈ కమిటీ.. వర్గీకరణపై లోతైన అధ్యయనం కోసం ఏకసభ్య న్యాయ కమిషన్ వేయాలని సిఫార్సు చేసింది. ఆ మేరకు జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. కమిషన్ సమావేశాలను రాష్ట్రంలో ఎక్కడైనా నిర్వహించుకోవచ్చు. బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి 60 రోజుల వ్యవధిలో నివేదికను సమర్పించాలి. మౌలిక సదుపాయాలను ఎస్సీ అభివృద్ధి శాఖ సమకూర్చాలి. కమిషన్ అడిగిన అవసరమైన పత్రాలు, ఆధారాలను సంబంధిత అధికారులు అందజేయాలని నిర్దేశించింది. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్టు- 1952 ప్రకారం ఈ న్యాయ కమిషన్‌కు అధికారాలు సంక్రమిస్తాయి.

కమిషన్ విధివిధానాలు

తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలలోని సజాతీయ ఉప కులాలను ఒక గుంపుగా చేరుస్తూ అన్ని కులాలను శాస్త్రీయ పద్ధతిలో హేతుబద్ధంగా వర్గీకరించాలి. ఇప్పటికే అందుబాటులో ఉన్న సమకాలీన సమాచారం, 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి.

షెడ్యూల్డ్ కులాల్లోని వివిధ ఉప సమూహాల మధ్య ఉన్న అంతరాలను గుర్తించేందుకు అనుభావిక అధ్యయనాలు నిర్వహించాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, విద్యాసంస్థల్లో ప్రవేశాల్లో తగినంత ప్రాతినిధ్యం లేకపోవడంపై దృష్టి పెట్టాలి.

షెడ్యూల్డ్ కులాల్లోని ఉప సమూహాల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యాపరమైన వెనుకబాటుతనాలకు సంబంధించిన వివిధ కోణాలను పరిశీలించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేసే విధానాన్ని గుర్తించాలి.

పైన పేర్కొన్న అంశాలపై నిర్దిష్ట సిఫార్సులతో నివేదికను సమర్పించాలి. రిజర్వేషన్ విధానాల ప్రయోజనాలను షెడ్యూల్డ్ కులాల్లోని వివిధ ఉప సమూహాల మధ్య సమానంగా పంపిణీ చేసేందుకు చేపట్టాల్సిన అన్ని ఇతర చర్యలను ఈ నివేదికలో సూచించాలి.

వైద్య శాఖలో కొలువుల మేళా

- మరో 371 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
- 272 నర్సింగ్ ఆఫీసర్, 99 ఫార్మసిస్ట్ పోస్టులు

హైదరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో కొలువుల మేళా కొనసాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే 7300 పోస్టులను భర్తీ చేసింది. మరో 6500 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. శుక్రవారం మరో 371 పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 272 నర్సింగ్ ఆఫీసర్(స్టాఫ్ నర్స్) ఉద్యోగాలు, 99 ఫార్మసిస్ట్(గ్రేడ్-2) పోస్టులు ఉన్నాయి. ఈ మేరకు మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. గత నెల 18న జారీ చేసిన 2050 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు ఈ 272 పోస్టులు అదనమని నోటిఫికేషన్‌లో పేర్కొంది. దీంతో ప్రభుత్వం భర్తీ చేసే నర్సింగ్ పోస్టుల సంఖ్య 2322కు పెరిగింది. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా, ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5 వరకు చివరి గడువుగా నిర్ణయించింది. నవంబరు 23న కంప్యూటర్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నారు. కాగా, గత నెల 24న 633 ఫార్మసిస్ట్(గ్రేడ్-2) పోస్టులకు మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ కూడా మొదలైంది. ఇదే నోటిఫికేషన్‌కు అదనంగా మరో 99 పోస్టులను తాజాగా జత చేస్తున్నామని బోర్డు ప్రకటించింది. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 732కు పెరిగింది. ఈ పోస్టులకు ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఇచ్చింది. నవంబరు 30వ తేదీన ఆన్‌లైన్‌లో రాత పరీక్ష నిర్వహించనున్నారు. జోన్లు, కేటగిరీల వారీగా ఖాళీల సంఖ్యను బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపర్చింది.

సమగ్ర కుల గణన!

(మొదటిపేజీ తరువాయి)



పూర్తి చేస్తారు. రాష్ట్ర ప్రణాళిక శాఖను ఈ కార్యక్రమానికి నోడల్ శాఖగా నియమించారు. ఈ మేరకు వివరాలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం ఉత్తర్వులను(జీవో ఎంఎస్ నెం.18) జారీ చేశారు. రాష్ట్రంలో కుల గణనను చేపట్టాలన్న డిమాండ్లు ఎప్పటి నుంచో ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2014 ఆగస్టు 19న రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోజే 'సమగ్ర కుటుంబ సర్వే'ను నిర్వహించింది. కానీ, కులాల వారీగా సేకరించిన వివరాలను బయట పెట్టలేదు. సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపకల్పన కోసం మాత్రమే ఈ వివరాలను ఉపయోగించుకుంది. రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టాలన్న చర్చ గత కొంతకాలంగా నడుస్తోంది. బీసీ కులాల వివరాలు తేలిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల కోసం వారి రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంటుంది. బీసీ కులాల వివరాలు తేల్చాలని హైకోర్టు కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సమగ్ర కులగణన చేపడతామంటూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. ఫిబ్రవరి 4న రాష్ట్ర మంత్రిమండలి కూడా కుల గణన చేపట్టడానికి ఆమోద ముద్ర వేసింది. ఈ నేపథ్యంలోనే కుల గణన జీవో విడుదలైంది. దీన్ని కొన్ని కులాలకే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని అందరి వివరాలను ఇంటింటి సర్వే రూపంలో సేకరించనున్నారు. ప్రతి కుటుంబం కులం, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో అవకాశాలు సంబంధిత వివరాలను సేకరిస్తారు. వెనుకబడిన తరగతులు(బీసీ), షెడ్యూల్డు కులాలు(ఎస్సీ), షెడ్యూల్డు తెగలు(ఎస్టీ), ఇతర బలహీన వర్గాల వివరాలు తెలుసుకోవడం ద్వారా వారికి ఏ మేర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు పెంచాలో నిర్ణయానికి వస్తారు. నోడల్ శాఖగా నిర్ణయించిన ప్రణాళిక శాఖ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తుంది. సర్వేను ఎలా చేపట్టాలి అనే విధి విధానాలను ప్రణాళిక శాఖ ప్రకటించే అవకాశం ఉంది. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత మేరకు రిజర్వేషన్లు కల్పించాలనే విషయంలోనూ ఈ సర్వే డేటాయే ప్రాతిపదిక కానుంది. రాష్ట్రంలో ప్రస్తుతం అమలు చేస్తున్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లకు(ఈడబ్ల్యూఎస్) కూడా ఈ సమాచారాన్ని ఉపయోగించుకొనే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై పూర్తి అవగాహనతో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విధాన నిర్ణయాలను తీసుకొనే లక్ష్యంతో ఈ సర్వే విధివిధానాలను రూపొందించనున్నారు. సర్వే సమాచారం ద్వారా రాష్ట్రంలో కులాల వారీగా జనాభా విస్తరణపై ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన వస్తుంది. రాజకీయ రిజర్వేషన్లను కల్పించే విషయంలోనూ క్షేత్ర స్థాయిలో ఆయా ప్రాంతాల్లో ఆయా కులాలు, వర్గాలు ఉన్నాయా? అని చూసుకొని నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. సర్వే పూర్తయితే రాష్ట్ర వనరులను సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా అందుబాటులోకి తెచ్చేందుకు వెసులుబాటు కలుగుతుంది. నోడల్ శాఖగా ప్రణాళిక శాఖను నియమించినప్పటికీ క్షేత్రస్థాయిలో సర్వేకు పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల సేవలను వినియోగించుకొనే అవకాశం ఉంది. ఇప్పటికే బిహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో చేపట్టిన కుల గణనల విధి విధాలను అధ్యయనం చేశారు.

లోకం తీరు



भारतीय कपास निगम लिमिटेड
THE COTTON CORPORATION OF INDIA LIMITED
A Mini Ratna Company (Government of India Undertaking - Ministry of Textiles)
Branch Office, Mangalmurthy Tower, 1st Floor, Cinema Road, Adilabad - 504 001, Telangana.

Ref:CCI/ADL/Mktg.-Cotton seed/Transp/2024-25/ 11th October, 2024

పత్తి విత్తనాల రవాణా కోసం టెండర్ నోటీసు

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఆదిలాబాద్ రెండు పేలం విధానంలో పత్తి విత్తనాలను (పంట సంవత్సరం 2024-25) రవాణా చేయడానికి సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తుంది. టెండర్ ఫారమ్‌తో పాటు వివరణాత్మక నిబంధనలు & షరతులను CCI వెబ్‌సైట్ www.cotcorp.org.in మరియు/లేదా Govt నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ పోర్టల్ www.eprocure.gov.in. టెండర్ సమర్పించడానికి చివరి తేది 04.11.2024 ఉదయం 11:30 వరకు.

Tender Notice for Transportation of Cotton Seed

The Cotton Corporation of India Limited, Adilabad invites sealed tenders for Transportation of Cotton Seed (Crop Year 2024-25) in two Bid system. The detailed terms & conditions along with Tender form can be downloaded from CCI's website www.cotcorp.org.in and/or Govt. tender portal www.eprocure.gov.in. The last date for submission of tender is 04.11.2024 up to 11:30 am.

Sd/-
Deputy General Manager

తెలంగాణ ప్రభుత్వం
ఆర్థిక (డి.సి.యం) శాఖ
పత్రికా అధికార వార్త

తేది: 12.10.2024

తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక శాఖ నోటిఫికేషన్ నెం.03(ఎల్)/ఏ2/డి.సి.యం/2014 తేది: 05.11.2014 ప్రకారం జారీ అయిన 8.46% తెలంగాణ యస్.డి.ఎల్. 2024ను తేది:11.11.2024 వరకు అయిన వడ్డీతో 12.11.2024న తిరిగి చెల్లించడమవుతుందని సమాచారార్థం ప్రకటించడమయింది (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తర్వాత తెలంగాణకు వర్తిస్తుంది). ఒక వేళ, ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం, పైన పేర్కొన్న సదరు తేదీని నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంటు చట్టం 1881, క్రింద సెలవు దినంగా ప్రకటించిన పక్షంలో, రుణాన్ని ఆరోజుకు ముందు పనిరోజున, రాష్ట్రంలోని చెల్లింపు కార్యాలయాలు చెల్లిస్తాయి. 12.11.2024 తేది నుండి, ఆపైన రుణంపై ఎటువంటి వడ్డీ వుండదు.

2. 2007, ప్రభుత్వ అన్యాక్రాంత హామీ పత్రచట్టం రక్షణ నిబంధనలలోని 24(2), 24(3) ఉప నిబంధన ప్రకారం, సబ్సిడరీ జనరల్ లెడ్జర్ లేదా కానిస్టిట్యూయెంట్ సబ్సిడరీ జనరల్ లెడ్జర్ అకౌంట్ లేదా స్టాక్ సర్టిఫికేట్ రూపంలో ప్రభుత్వ సెక్యూరిటీని కలిగివున్న రిజిస్టర్డు హోల్డరుకు పరిపక్వ మొత్తాల చెల్లింపును అతని బ్యాంకు సంబంధ వివరాలను చేర్చుతూ పే ఆర్డరు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నిధులను అందుకొనే సదుపాయం కలిగివున్న ఏదేని బ్యాంక్‌లో అకౌంటు హోల్డరు ఖాతాకు జమ చేయడం ద్వారా గాని చేయాలి. సెక్యూరిటీలకు సంబంధించి చెల్లింపు చేసే కార్యం కోసం అట్టి ప్రభుత్వ సెక్యూరిటీల ఒరిజినల్ సబ్‌స్క్రైబరు లేదా తరువాతి హోల్డర్లు ఆయా సందర్భాన్ని బట్టి వడ్డీ చెల్లింపు కోసం వారి బ్యాంకు ఖాతా వివరాల కోసం సంబంధించిన వారు వ్రాయించుకున్న / నమోదు చేసుకున్న బ్యాంకు లేదా ట్రెజరీ / సబ్ ట్రెజరీ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దాని అనుబంధ బ్యాంకులకు ఆయా సందర్భాన్ని బట్టి సమర్పించాలి.

3. ఏమైనప్పటికీ బ్యాంకు ఖాతా సంబంధ వివరాలు లేనప్పుడు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నిధులను తీసుకోవడం తప్పనిసరికానప్పుడు 8.46% శాతం తెలంగాణ యస్.డి.ఎల్ 2024 హోల్డర్లకు గడువు తేదీన తిరిగి చెల్లింపును చేయడానికి గాను, వారి సెక్యూరిటీలను పబ్లిక్ ఋణ కార్యాలయంలో 20 రోజుల ముందుగా అందజేయాలి. సెక్యూరిటీల వెనుక వైపున ఈ క్రింది విధంగా వ్రాసి తిరిగి చెల్లింపు కోసం సెక్యూరిటీలను సమర్పించాలి.

"ధ్రువపత్రాలపై రావలసిన అసలు మొత్తం అందింది."

4. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దానికి చెందిన ఏవైనా అనుబంధ బ్యాంకులు ట్రెజరీ పనిని నిర్వహించే చోట్ల, సెక్యూరిటీలు స్టాకు సర్టిఫికేట్ల రూపంలో వున్నట్లయితే, వాటిని సంబంధిత బ్యాంకు బ్రాంచిలో సమర్పించాలి. ట్రెజరీలో లేదా సబ్-ట్రెజరీలో కాదని ముఖ్యంగా గమనించాలి.

5. చెల్లింపు కోసం సెక్యూరిటీలను వ్రాయించుకున్న చోట కాకుండా ఇతర చోట్ల చెల్లింపు తీసుకోవాలని కోరుకొనే వారు వాటి వెనుక వైపు వ్రాసి, రిజిస్టరు చేసిన, భీమా చేసిన పోస్టు ద్వారా సంబంధిత ప్రజారుణం కార్యాలయానికి వాటిని పంపించాలి. ప్రజారుణ కార్యాలయం ఏదైనా ట్రెజరీ / సబ్ ట్రెజరీ లేదా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ట్రెజరీ పనిని నిర్వహించే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి లేదా దాని అనుబంధ బ్యాంకులలో చెల్లించదగ్గ డ్రాఫ్టును జారీచేయడం ద్వారా చెల్లింపులు చేస్తుంది.

కె. రామకృష్ణా రావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ.
DIPR R.O.No.456-DP/CL/ADVT/1/2024-25, Dt.:08.10.024

వందేభారత్.. ఆలస్యం!

- సాంకేతిక లోపాలతో గంటల కొద్దీ జాప్యం
- అదనపు రేక్ లేక అవస్థలు
- పండుగ వేళా ఇదే తీరు.. ప్రత్యేక రైళ్లపై ప్రభావం


హైదరాబాద్ సిటీ, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): అధునాతన వసతులు, వేగంగా ప్రయాణంతో కొత్త తరం రైళ్లుగా పేరుగాంచిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లు తరచూ ఆలస్యంగా నడుస్తున్నాయి. పలుసార్లు సాంకేతిక సమస్యలు తలెత్తుతూ.. రోజుల పాటు సర్వీసులు రద్దవుతున్నాయి. ఇటీవల సికింద్రాబాద్-తిరుపతి వందేభారత్ వారంపాటు ఇలానే తిప్పలు పెట్టింది. విశాఖపట్నం నుంచి బయల్దేరాల్సిన రైలు 8 బోగీల్లో ఏసీ వ్యవస్థ విఫలమైంది. చివరి నిమిషంలో నిలిపివేశారు. ఆ రైలు రాకపోవడంతో.. రేక్ లేని కారణంగా సికింద్రాబాద్ నుంచి బయల్దేరాల్సిన సర్వీసును రద్దు చేశారు. దసరా, దీపావళి, చాట్ పూజ.. తదితర పండుగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని ఎదుర్కొనేందుకు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రెగ్యులర్ రైళ్లతో పాటు 1,400 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. ఇవి ప్రయాణించే లైన్లకు తాకిడి పెరగడంతో వందే భారత్ వేగం తగ్గుతోంది. క్లియరెన్స్ కోసం వందేభారత్ లోకో పైలట్లకు ఎదురుచూపులు తప్పడం లేదు. సాధారణ రైళ్లకు బయల్దేరిన స్టేషన్ నుంచి ఒక స్టేషన్‌కే క్లియరెన్స్ ఇస్తారు. వందేభారత్‌లకు ఐదు స్టేషన్ల క్లియరెన్స్ ఒకేసారి ఇవ్వాలి. దీంతోనే ప్రత్యేక రైళ్ల రాకపోకలు అధికంగా ఉన్న మార్గాల్లో రూట్ క్లియరెన్స్ త్వరగా కావడం లేదు. ఇక పట్టాల మరమ్మతుతో కొన్ని స్టేషన్ల మధ్య 30-40 కిలోమీటర్ల వేగంతోనే నడపాలని సూచిస్తున్నారు. సాంకేతిక సమస్యలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో ఒక అదనపు రేక్‌ను సమకూర్చుకుంటే ఆలస్యాన్ని నివారించవచ్చు. వందేభారత్ రైళ్లన్నీ వారంలో ఆరు రోజులు నడుస్తుండగా, ఒక రోజు నిర్వహణకు కేటాయించారు. లేదంటే ఏదేని ఒక వందేభారత్‌లో సాంకేతిక లోపం తలెత్తితే వారం ఆలస్యంగా నడపాల్సి రావడం, వీలుకాని పక్షంలో రద్దు చేయడం తప్పనిసరి అవుతోంది. అదనపు రేక్ ఉంటే.. సాంకేతిక సమస్యలు తలెత్తినా రద్దు చేయకుండా మెరుగైన సర్వీసు అందిచవచ్చని సీనియర్ అధికారులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు ఈ విషయమై చర్యలు చేపట్టాలని, ప్రజా ప్రతినిధులు రైల్వేబోర్డుపై ఒత్తిడి తేవాలని సూచిస్తున్నారు. గత వారం రోజులుగా హైదరాబాద్ నుంచి వివిధ మార్గాల్లో నడుస్తున్న వందే భారత్ రైళ్లు కనిష్ఠంగా 10 నిమిషాల నుంచి గరిష్ఠంగా 58 నిమిషాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.


పురపాలక సంఘ కార్యాలయము, తుర్కయంజాల్
రంగారెడ్డి జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

NIT No. TKJL/E/07/05Works/2024-25 తేది: 11.10.2024

తుర్కయాంజాల్ పురపాలక సంఘము యందు MGF నిధులతో క్రింది పనులు చేపట్టుటకు e-procurement ద్వారా టెండర్లు పిలవడమైనది. 1) పనుల సంఖ్య (05), 2) పనుల విలువ: రూ.33.00 లక్షలు 3) బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 11-10-2024 మ.3.30 గం.లకు. 4) బిడ్స్ డౌన్‌లోడింగ్ ఆఖరు తేది:16.10.2024 మ.3.30 గం.కు. బిడ్స్ సమర్పించుటకు ఆఖరి తేది: 16-10-2024 మ.4.00 గం.లకు మిగతా వివరములకు https://tender.telangana.gov.in చూడగలరు లేదా కార్యాలయ పనివేళల యందు 9959262844 నకు సంప్రదించగలరు.

సం/- కమిషనర్, తుర్కయంజాల్ పురపాలక సంఘం
DIPR RO No.5267-PP/CL/ADVT/1/2024-25, Dt: 11.10.2024





విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్‌కు మరో షాక్ తగిలింది. కన్జ్యూమర్ రైట్స్ రెగ్యులేటర్ (సీసీపీఏ)... ఓలాకు షోకాజు నోటీసులు జారీ చేసింది. ఏడాది కాలంలో వినియోగదారుల నుంచి దాదాపు 10వేల ఫిర్యాదులు రావడమే ఇందుకు కారణం. వారెంటీ కాలంలో రుసుం వసూలు చేయడం, సర్వీసు లోపాలు వంటి విషయాల్లో వినియోగదారుల నుంచి నేషనల్ కన్జ్యూమర్ హెల్ప్‌లైన్‌కు పెద్ద సంఖ్యలో ఫిర్యాదు అందాయి. - న్యూఢిల్లీ





ప్రాక్టీస్‌లో తుపాకీ పేలి ఇద్దరు అగ్నివీరుల మృతి

నాసిక్, అల్వాల్, అక్టోబరు 11: మహారాష్ట్రలో గన్ ఫైరింగ్ సాధన చేస్తున్న సమయంలో తుపాకీ షెల్ పేలి ఇద్దరు అగ్నివీరులు మృతి చెందారు. ఈ దుర్ఘటన నాసిక్ జిల్లాలోని ఆర్టిలరీ కేంద్రంలో గురువారం మధ్యాహ్నం జరిగింది. మృతులను హైదరాబాద్ అర్టిలరీ శిక్షణ కేంద్రం నుంచి వచ్చిన గోహిల్ విశ్వరాజ్ సింగ్(20), సైఫత్ షిత్(21)గా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. గురువారం ఫీల్డ్ తుపాకీతో అగ్నివీరుల బృందం గన్ ఫైరింగ్ సాధన చేస్తోంది. తుపాకీ షెల్ ఒక్కసారిగా పేలింది. ఈ ఘటనలో విశ్వరాజ్, సైఫత్‌లు తీవ్రంగా గాయపడి మృతి చెందారు.



ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వరుడు కావలెను

★ బ్రాహ్మణ /27y/5'4'/1st మ్యారేజ్ / Qua : 10th Class / Own Business / 2nd మ్యారేజ్ also OK. పౌరోహిత్యం also OK. వరుడు కావలెను. ఫోన్: 7207552927 AJH-002683

★ కుల అస్తి పట్టింపు లేదు / కమ్మ /లేట్ మ్యారేజ్ /42y/5'6"/General Medician / మంచి ఆస్తి గల అందమైన వధువుకు 1వ, 2వ వరుడు కావలెను. వాట్సాప్: 7285934589 AJH-002549

★ కమ్మ/ కుల ఆస్తి పట్టింపు లేదు / 33y / 5'5" / B.Tech / Fair / Software Job / మంచి ల్యాండ్ / ఓన్ మిల్లు / అందమైన వధువుకు Govt. or Pvt. Any ఫీల్డ్‌లో ఉన్న హిందూ వరుడు కావలెను. (అర్జెంట్) వాట్సాప్: 7659834329 AJH-002549

★ రెడ్డి 2nd వివో:- (కుల, ఆస్తి) ప్రసక్తి లేదు, Age.30 / డిగ్రీ (షాప్స్ & ప్రాపర్టీస్) సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. అన్ని వయస్సుల వారికి 1st-2nd సంబంధాలు కలవు. ఫోన్: 9673797905 AJH-15284

★ రెడ్డి విడో/కుల, ఆస్తి, ప్రసక్తి లేదు/ Age.35 / B.com / Private Job / అందమయిన వధువుకి వరుడు కావలెను. All Caste marriages Available. Ph: 8121347478 AJH-15284

★ రెడ్డి, విడో, కుల, మత, ఆస్తి పట్టింపు లేదు / డిగ్రీ / 32y / బిజినెస్‌లు అందమైన వధువుకు వరుడు కావలెను. (ఇల్లరికం ఓకే) అన్ని వయసుల వారికి 1st / 2nd సంబంధాలు కలవు. ఫోన్ : 9063774658 AJH-15285

★ ఆస్తి, కుల పట్టింపు లేదు / రెడ్డి / 24y / 5'3"/ B.Tech/ మంచి స్థిరాస్తి, పేరెంట్స్ లేని వధువుకు వరుడు కావలెను. మీ ఫోటో బయోడేటా వాట్సాప్‌లో పంపించండి. ఫోన్ : 8142060040 AJH-15285

వధువు కావలెను

★ మున్నూరుకాపు / 32yrs, ఎత్తు:5'8"/ BHMCT లెక్చరర్ హైదరాబాద్ మంచి ఆస్తి గల వరునికి నో క్యాస్ట్, బాబు ఉన్న వధువు కావలెను. డైరెక్ట్ ఫోన్: 9440122661 AJH-15284

★ గౌడ / 30y/5'4"/ టాటా కంపెనీలో మేనేజర్ / మంచి జీతం /హైదరాబాద్ వరునకు BC/OC చదువుకున్న వధువు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్ - 9133892932/9441314742 AJH-15284

★ SC మాల / M.tech/ C.Govt. ఆఫీసర్ / ఎక్సైజ్ & కస్టమ్స్ Dept / మంచి జీతం /5'10" ఎత్తు / 29 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్ : 8897389698 AJH-15285

★ కమ్మ /2వ పెళ్ళి / కుల ప్రసక్తి లేదు / B.tech/ C.Govt. ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్ / ఏకైక కుమారుడు / 5'9" ఎత్తు / 40 సం.ల అందమైన వరుడికి వధువు కావలెను. ఫోన్ : 9963757612 AJH-15285

★ కమ్మ :61Y, 5'6", M.Com, B.Ed, Pvt.Job, Guntur (Dt), ఇల్లు, పొలము కలదు. 40-50 సం॥ల వధువు కావలెను. డైరెక్ట్ సంప్ర॥ Cell : 82977 69680, W: 83281 56964. AJG-191890

కళ్యాణ వేదిక

★ రజక / డాక్టర్స్ / ఇంజనీర్స్ / Govt. Jobs / Abroads / పెళ్ళి సంబంధాలకై సంప్రదించండి. కోట్ల శ్రీనివాస్. ఫోన్ : 8106303155 / 9391265304 AJH-002637

★ లక్ష్మీ మ్యారేజ్ బ్యూరో / కేవలం చౌదరి కులస్తులకు మాత్రమే. పెళ్ళి సంబంధాలు చూడబడును. ప్రొ. జాస్తి సైదారావు. ఫోన్ : 9182731506/9705588313 AJH-002637

★ Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులా SWE / Govt / Doctors / MNC / Matches / Late & 2nd Matches కై సంప్ర: Ph: 9704656103 / 9533608887 (Whatsapp) AJH-002637

★ కాపు వధూవరుల స్వయంవరం /Free Register 15/DEC/2024 న కమలానగర్ వెల్ఫేర్ ఆఫీస్, ECIL, Hyderabad నందు. ఫోన్ : 9704656103, 9533608887 Whatsapp AJH-002637

★ ఓస్లీ మున్నూరు కాపు మ్యారేజ్ బ్యూరో / డాక్టర్స్ / ఇంజనీర్స్ /NRI / గవర్నమెంట్ / బిజినెస్ / మీరు కోరిన పెళ్లి సంబంధాలకు సంప్రదించండి. హైదరాబాద్ : 9515987410 AJH-002549

★ కమ్మ, కాపు, కులాల సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్, డాక్టర్స్ మావద్ద కలరు. అమెరికా, లండన్, కెనడా, ఆస్ట్రేలియా లో జాబ్ చేస్తున్న యువతులు యువకులు మావద్ద కలరు. హైదరాబాద్, బెంగుళూరు, పూనే లో పనిచేయుచున్న వారు కావలెను. బిజినెస్ చేయువారు 200Crs నుండి 500Crs ప్రాపర్టీ కలవారు కలరు. Second Marriage సంబంధములు మా ప్రత్యేకత. కౌదాలి మ్యారేజ్ లైన్స్ తాడేపల్లిగూడెం 9912711669. AJN:193022

గమనిక

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే.
ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.
మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు.
కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
9985921380, 9703618806, 9985921386

మా కస్టమర్లకు విజయదశమి శుభాకాంక్షలు
USHODAYA MATRIMONY
(Only for KAMMAS)
(Specialists in Doctors & Industrialists families)
Offices at Hyderabad, Vijayawada & chennai.
Ph : 9177950666, 9100324999

వధువు కావలెను

★ Kamma 28/6'2" Fair, BS, MS, USA, 500 Crs. *28/5'11" BS US, Startup Company 1000 Crs. *28/5'8" Wheatish, MBA, Business 100 Crs., Cont: 9177950666

★ Kamma 27/5'10" Fair, MS, Industrialist, Hyd, 250 Crs. *28/6' MS (GS) - 200 Crs., *26/6' Fair MBA, Chennai, 100 Crs Cont: 9177950666

★ Kamma 32/5'11' Fair, DM (Oncology) - 200 Crs., Requirement Medical or Non Medical. *30/6' Fair, MD (Gen Med) - 40 Crs. Cont: 9177950666

★ Kamma Divorced 34/6' Fair, MS Business, Hyd. *Divorced 36/5'11" MBA Well to do. *Divorced 36/5'11" MS, USA, 160K, 20 Crs. Cont: 9177950666

★ Kamma 27/6' Fair, MS (Gen Surgery), 150 Crs. *26/5'10" Fair, BS, M.S, USA, Business, 100 Crs. Cont: 9100324999

★ Kamma 28/5'10" Fair, M.S USA, 130K, 50Crs. *27/5'10" Fair, B.E, Business, 75L P/A Income, 30Crs. Cont: 9100324999

★ Kamma 26/5'10" V.Fair, MBA 350 Crs, Business in Hyd. *29/6' Fair M.Tech (IIT) - Start up, 1.1Cr per annum, 35 Crs., Cont: 9177950666

★ Kamma 27/6, Fair, MS (Gen Surgery), 150 Crs. *26/5'10" Fair, BS, M. S, USA, Business, 100 Crs. Cont: 9100324999

★ Kamma 27/5'10" Fair, BBA, Industry, 200 Crs. *27/5'11" Fair, B.E, MBA, Industry, 60 Crs. Cont: 9100324999

★ Kamma 26/5'10" V.Fair, MBA 350 Crs, Business in Hyd. *29/6' Fair M.Tech (IIT) - Start up, 1.1Cr per annum, 35 Crs., Cont: 9177950666

వరుడు కావలెను

★ Kamma 28/5'6" Fair, MD (Derm) - 50Crs., requires pg doctors or business family only Hyd., *26/5'7" Fair, B.Tech, 75Crs. Hyd.settled groom only. Cont: 9177950666

★ Kamma 27/5'6" Fair, MBA (ISB)-100 Crs. *33/5'8" Fair, CA, 250 Crs. *28/5'5" Fair, B.Tech, MBA, 30 Crs. Cont: 9177950666

★ Kamma 26/5'4" Fair, MS, USA/India 500 Crs. 27/5'5" Fair, MS (Gynic) - 100 Crs. *25/5'6" Fair, MS, India Business-100Crs. Cont: 9177950666

★ Kamma 28/5'5" Fair, DM (Card) - 50 Crs. *31/5'4" Fair, M.Ch (Gastro) - 40 Crs, *Divorced 29/5'5" Fair, PG, 60 Crs., Cont: 9177950666

★ Kamma 27/5'5" Fair, B.Arch, 300 Crs, Requirements: Good Education and Chennai & Bangalore settled preferable., Cont: 9177950666

★ Kamma Innocent Divorcy 28/5'6" BE, MBA-50 Crs., *Divorced 33/5'6" MS USA or India - 70Crs., Cont: 9177950666.

★ Kamma 29/5'3" Fair, M.S, 50 Crs. *27/5'4" Fair, M.S USA, 3 Crs. Cont. 9100324999.

★ Kamma 27/5'5" Fair, B.E, MSC, Singapore, 30 Crs., Seeks India/Abroad. Cont: 9100324999, 8374187999

★ Kamma 27/5'6" Fair, B.E, M.S USA Citizen, 30 Crs, seeks only USA Cizen Grooms. Cont: 9100324999, 8374187999.

★ Kamma 27/5'5", Fair, MBBS, P.G (Pediatrics), 15 Crs, Seeks Doctors. Cont: 9100324999, 8374187999.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

ఆర్కే RK



కొత్తపలుకు

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం QR Code scan చేయండి

అనుభవజ్ఞుడికి అగ్నిపరీక్ష!

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచిత్ర పరిస్థితి ఎదుర్కొంటున్నారు. గతంలో ఆయనకు పాలనా అనుభవం లేదా.. అంటే తన రాజకీయ జీవితంలో 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 15 ఏళ్లు ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసిన అనుభవం ఆయన సొంతం. ఈ రికార్డును ఎవరూ చెరిపివేయ లేరు. ఉమ్మడి రాష్ట్రంలో తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్ష నాయకుడిగా పని చేసిన ఖ్యాతి ఆయనకు మాత్రమే దక్కింది. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఆయన నేతృత్వంలోని కూటమికి గతంలో ఎన్నడూ లభించనన్ని సీట్లు లభించాయి. ఆడుతూ పాడుతూ ప్రభుత్వాన్ని నడపవలసిన తరుణంలో కూడా మునుపు ఎన్నడూ ఎదురుకాని సవాళ్లు చంద్రబాబుకు ఎందుకు ఎదురవుతున్నాయి? ఇందుకు ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఇందులో మొదటిది జగన్ రెడ్డి కాగా, రెండోది తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు! ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన మోడల్ కారణంగా చంద్రబాబు సరికొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తోంది. గత ఐదేళ్లలో జగన్ హయాంలో అష్టకష్టాలు పడిన తెలుగుదేశం అభిమానులు కూటమి ప్రభుత్వ నిర్ణయాలపై అతిగా స్పందిస్తున్నారు. దీంతో చిన్నాచితకా విషయాలలో కూడా చంద్రబాబు ఆచితూచి వ్యవహరించాల్సి వస్తోంది. ఫలితంగా పాలనలో తప్పటడుగులు పడటంతోపాటు వేగం మందగించింది. జగన్ రెడ్డి అనుసరించిన మోడల్ నుంచి ప్రభుత్వ యంత్రాంగాన్ని బయటకు తీసుకురావడానికి తిప్పలు పడాల్సి వస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం అభిమానులు ప్రతిపక్షాన్ని మించి విమర్శలు చేస్తూ ప్రభుత్వాన్ని కలవరపెడుతున్నారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడానికి ఎవరికి వారు తామే కారణమని, తాము కష్టనష్టాలకు ఓర్చి నిలబడటం వల్లనే చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారని చెప్పుకుంటూ, వైసీపీ హయాంలో తమను ఇబ్బందుల పాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవడానికి ఇప్పుడు ఆయన జంకడం ఏమిటని సోషల్ మీడియాలో ఎడా పెడా పోస్టులు పెడుతున్నారు. ప్రభుత్వంలో ఒక చిన్న బదిలీ జరిగినా ఫలానా వాడిని ఫలానా పోస్టులో ఎలా నియమిస్తారంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. చంద్రబాబు, ఆయన కుమారుడికి పదవులు లభిస్తే చాలా? మా ఆకాంక్షల సంగతేమిటి? అని నిలదీస్తున్నారు. తెలుగు తమ్ముళ్ల ఆవేదనలో హేతుబద్ధత ఉంటే ఉండవచ్చునుగానీ వారి ఆవేశం మాత్రం హద్దులు దాటుతోంది. మరోవైపు, జగన్ రెడ్డి హయాంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు రాష్ట్రం మీద పడి దోచుకోవడం ప్రస్తుతం కూటమి ఎమ్మెల్యేలకు ఆదర్శంగా మారడం కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుకు తలనొప్పులు తెస్తున్నది.

> తెలుగుదేశం పార్టీ తరపున పని చేస్తున్న సోషల్ మీడియా కార్యకర్తలు కూడా బాధ్యత లేకుండా పోస్టులు పెడుతున్నారు. అనేక సందర్భాలలో ప్రతిపక్షం కంటే ముందుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విమర్శలు చేస్తున్నారు. ఇదే ధోరణి కొనసాగితే సోషల్ మీడియా సైన్యం అని రాజకీయ పార్టీలు ముద్దుగా పిలుచుకొనే వాళ్లు భస్మాసుర హస్తాలుగా మారుతారు. యుద్ధం జరుగుతున్నప్పుడు సైనికులతో పాటు అనేక విభాగాలకు చెందిన వారు కూడా పాల్గొంటారు. యుద్ధంలో విజయం సాధించిన తర్వాత రాజు తమ మాటే వినాలని ప్రతి ఒక్కరూ కోరుకోవడం ఎంత అసంబద్ధమో ఇప్పుడు జగన్ రెడ్డి పాలనకు వ్యతిరేకంగా క్రియాశీలకంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరూ చంద్ర బాబు తాము చెప్పినట్టు నడుచు కోవాలనడమూ అంతే అసంబద్ధం అవుతుంది. కూటమి తరపున ఎన్నికైన ఎమ్మెల్యేలు కూడా కార్యకర్తల రెక్కల కష్టాన్ని విస్మరించకూడదు. వారి మనోభావాలను గుర్తించి అందుకు తగినట్టుగా వ్యవహరించాలి.

ఆదాయం.. అరాచకం...

జగన్ రెడ్డి అనుసరించిన విధానం వెరీ సింపుల్! ఇసుక, మద్యం, గనులు వంటి వాటిని తన సొంత ఆదాయ వనరులుగా మార్చుకున్నారు. తనకు ప్రతి నెలా ఆదాయం తెస్తున్న రంగాలలో ఎమ్మెల్యేలు కాదు కదా, మరెవరినీ ఆయన వేలు పెట్టనిచ్చే వారు కాదు. దీంతో వాటివైపు చూడ్డానికి కూడా ఎమ్మెల్యేలు సాహసించే వారు కాదు. అలా అని జగన్ హయాంలో ఎమ్మెల్యేలు సంపాదించుకోలేదా? అంటే సంపాదించుకున్నారు. తాను ఎంపిక చేసుకున్న ఇసుక, మద్యం, గనులు వంటివి మినహాయించి మిగతా వ్యవహారాల్లో ఎమ్మెల్యేలు ఎంత దోచుకున్నా, ఎంత విచ్చలవిడిగా వ్యవహరించినా జగన్ రెడ్డి పట్టించుకోలేదు. 'నేను హ్యాపీగా ఉంటాను. మీరూ హ్యాపీగా ఉండండి. ప్రభుత్వ సంపద అంటే మన సంపదే' అన్న ఫార్ములాను ఆయన అమలు చేశారు. మరోవైపు ప్రతిపక్షాన్ని నిర్వీర్యం చేసేందుకు గ్రామ స్థాయి కార్యకర్త నుంచి పార్టీ అధినేత చంద్రబాబు వరకు అందరినీ టార్గెట్ చేసుకొని పోలీసులను ప్రయోగించి వేధించారు. ప్రజలలో అశాంతి తలెత్తకుండా ఉండేందుకు సంక్షేమం పేరిట బటన్లు నొక్కే కార్యక్రమాన్ని ఆరంభించారు. తన ఆలోచనలను, వ్యూహాలను అమలు చేసేందుకు ఎంపిక చేసుకున్న అధికారులను కీలక స్థానాల్లో నియమించుకున్నారు. దీంతో జగన్ మాటే శాసనంగా పాలన సాగింది. కంటి చూపుతో చేయాల్సినవి చేశారు, చేయించుకున్నారు. జగన్ రెడ్డికి వ్యక్తిగత ఆదాయం తెచ్చి పెట్టడానికి ఉపయోగపడిన గనుల శాఖ డైరెక్టర్‌గా వెంకటరెడ్డిని, ఎక్సైజ్ శాఖలో వాసుదేవ రెడ్డిని నియమించుకున్నారు. ప్రత్యర్థులను వేధించడంకోసం పీఎస్ఆర్ ఆంజనేయులు, సునీల్ కుమార్, సంజయ్ వంటి ఐపీఎస్ అధికారులను నియమించుకున్నారు. బటన్ నొక్కుడు కార్యక్రమం సాఫీగా జరగడంకోసం డిప్యూటేషన్‌పై రాష్ట్రానికి వచ్చిన సత్యనారాయణకు సర్వాధికారాలు కట్టబెట్టారు. జగన్ రెడ్డి పాలనలో అధికారులు 'ఎస్ బాస్'లుగా ఎలా వ్యవహరించారు? రూల్ ఆఫ్ లా గురించి ఎందుకు పట్టించుకోలేదు? అని ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రశ్నించగా, 'మా పాత్ర ఏముంది? జగన్ ప్రభుత్వంలో ఏడెనిమిది మంది అధికారులే కీలకంగా ఉండేవారు. మిగతా వాళ్లకు ఏమీ పని ఉండేది కాదు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సైతం ఉత్సవ విగ్రహంగా మార్చివేశారు' అని ఆయన బదులిచ్చారు. నిజమే! ఎంపిక చేసుకున్న శాఖలు మినహా మిగతా శాఖల గురించి జగన్ రెడ్డి ఒక్క రోజు కూడా పట్టించుకోలేదు. సమీక్షలు నిర్వహించలేదు. ఓట్లు, నోట్లు తెచ్చిపెట్టే శాఖలపైనే ఆయన దృష్టి ఉండేది.

పద్ధతి తప్పని చంద్రబాబు..

జగన్ రెడ్డి మోడల్ కారణంగా ప్రభుత్వ యంత్రాంగం మొత్తం గాడి తప్పింది. భయం గుప్పిట్లోకి వెళ్లిపోయింది. పోలీసు శాఖలో కూడా ఇదే పరిస్థితి. బటన్లు నొక్కడానికి మాత్రమే అయితే ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎందుకు? అనే ప్రశ్నలు కూడా ఉత్పన్నమయ్యాయి. విచిత్రం ఏమిటంటే ఇప్పుడు కూటమికి చెందిన ఎమ్మెల్యేలు, కార్యకర్తలు జగన్ రెడ్డి పాలనే ఆదర్శంగా ఉండాలని కోరుకుంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడే కాదు గతంలో ఎన్నడూ పద్ధతీ పాడూ లేకుండా వ్యవహరించలేదు. 'నన్ను చాలా మంది పిరికివాడు అని అనుకుంటారుగానీ నేను పిరికివాడిని కాదు. ఒక నిర్ణయం తీసుకోబోయే ముందు అన్ని కోణాల్లో ఆలోచిస్తాను. జాగ్రత్తగా అడుగులు వేస్తాను. ఎవరైనా ఏమన్నా అంటారన్న వెరపు కూడా నాలో ఉంటుంది. అంత మాత్రాన పిరికివాడు అంటే ఎలా?' అని ఒక సందర్భంలో చంద్రబాబు నాతో అన్నారు. ఈ మాటల్లో నిజం లేకపోలేదు. జగన్ రెడ్డిలా చంద్రబాబు విచ్చలవిడిగా వ్యవహరించలేరు. అధికారులతో కూడా కటువుగా ఉండలేరు. పార్టీ సహచరుల వద్ద కూడా ఆయనకు మొహమాటం ఉంటుంది. అయితే, ఇప్పుడు సొంత పార్టీ అభిమానుల నుంచే ఆయన ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నారు. 'ఇలా అయితే ఎలా? మీకు చేత కాదా? మీరు ఇంతేనా?' వంటి ప్రశ్నలు ఎదుర్కొంటున్నారు.

ప్రజల మేలు కోసం...

ఇసుక, మద్యం, గనులు వంటి వాటిని సొంత ఆదాయ వనరులుగా మార్చుకోకూడదని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. ఇది కూడా ఆయనకు సమస్యలు తెచ్చిపెడుతోంది. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఆచరణలో ఎదురయ్యే ఇబ్బందులను ఆయన పరిగణనలోకి తీసుకోలేదు. ఇసుక రీచ్‌ల నిర్వహణతో పాటు రవాణా ఖర్చులవంటివి ఉంటాయి. వాటి గురించి ఆలోచించకుండా 'ఉచితం' అనే పదం వాడటం విమర్శలకు తావిచ్చింది. అన్నింటికీ మించి ఎమ్మెల్యేల జోక్యం గురించి విస్మరించారు. 2019కి ముందు కూడా ఎమ్మెల్యేల జోక్యం కారణంగా ఉచిత ఇసుక పాలసీ అభాసుపాలైంది. ఇసుక నుంచి ప్రతి నెలా తనకు క్రమం తప్పకుండా ఆదాయం వస్తున్నందున ఇసుక రీచ్‌లలో ఎమ్మెల్యేలు వేలు పెట్టకుండా జగన్ రెడ్డి కట్టడి చేశారు. చంద్రబాబు అంతే కటువుగా ఎమ్మెల్యేలను కట్టడి చేయలేకపోతున్నారు. ఈ కారణంగా ఇసుక రీచ్‌లలో ఎమ్మెల్యేల ప్రమేయం పెరిగిపోయి ఉచిత ఇసుక విధానంపై విమర్శలు మొదలయ్యాయి. గత ప్రభుత్వంలో కంటే ఇసుక ధర అధికంగా ఉంటోందని సోషల్ మీడియా వేదికగా తెలుగుదేశం అభిమానులే విమర్శలు చేస్తున్నారు. ఇసుక ధర ఆకాశాన్నంటినా జగన్ రెడ్డి నిర్ణయాలను ఆయన అభిమానులుగానీ, సోషల్ మీడియా కార్యకర్తలుగానీ విమర్శించే వారు కాదు. ఈ నేపథ్యంలో ఉచిత ఇసుక విధానాన్ని సమీక్షించాల్సిన అవసరం ఏర్పడుతోంది. తెలుగుదేశం కార్యకర్తల ఆలోచనలు ఒక రకంగా ఉంటే ఎమ్మెల్యేల పోకడలు అందుకు భిన్నంగా ఉంటున్నాయి. ఈ కారణంగానే ప్రభుత్వంలో చిన్న తప్పిదం జరిగినా కార్యకర్తలు సోషల్ మీడియాలో విరుచుకుపడుతున్నారు. పార్టీ కోసం అష్టకష్టాలు అనుభవించిన తమ ఆకాంక్షలను పట్టించుకోకపోతే ఎలా? అని వారు నిలదీస్తున్నారు. 2014–19 మధ్య అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించిన వారు జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే కలుగుల్లోకి పారిపోయారని, పార్టీ జెండా మోసింది తామేనని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వేదనలో హేతుబద్ధత ఉంది. ఇప్పుడు కూటమి తరఫున, ముఖ్యంగా తెలుగుదేశం తరఫున ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు ఆదాయ మార్గాల అన్వేషణలో తలమునకలై ఉన్నారు. ఈ క్రమంలో వైసీపీకి చెందిన వారితో చేతులు కలపడానికి కూడా కొంతమంది వెనుకాడటం లేదు.



> జగన్ రెడ్డి ప్రభుత్వానికి, చంద్రబాబు ప్రభుత్వానికి మధ్య మౌలికమైన తేడాలు అనేకం ఉన్నాయి. ఉదాహరణకు ఫలానా తేదీ నాటికి ఫలానా పథకానికి బటన్ నొక్కడానికి నిధులు కావాలని జగన్ అనగానే ఆర్థిక శాఖ అధికారులు ముందూ వెనుకా ఆలోచించకుండా ప్రభుత్వ ఆస్తులను కుదువ పెట్టి మరీ సొమ్ము సమకూర్చేవారు. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వంలో ఈ పరిస్థితి లేదు. తల్లికి వందనం, రైతు భరోసా వంటి పథకాలకు నిధులు సమకూర్చవలసి ఉంది. ఇందుకోసం రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఆదాయం చూపించి పదివేల కోట్ల రూపాయల వరకు రుణం తెచ్చుకొనే వెసులుబాటు ఉంది. అయితే, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఇందుకు అభ్యంతరం చెబుతున్నట్టు తెలిసింది. జగన్ రెడ్డి హయాంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడానికి వెనుకాడని అధికారులు ఇప్పుడు ఎందుకు అడ్డం తిరుగుతున్నారంటే, చంద్రబాబు ప్రభుత్వం ఇష్టా రాజ్యంగా వ్యవహరించడంలేదు కనుక! అప్పటిలాగే వ్యవహరించి జగన్ రెడ్డికి పట్టిన గతే భవిష్యత్తులో తమకు పట్టకూడదని చంద్రబాబు జాగ్రత్తపడడాన్ని తప్పుపట్టలేం కదా!

నాడూ, నేడూ.. అధికారుల తీరు!

గతంలో ఇసుక విక్రయాల్లో ఎన్నో రకాల అవకతవకలు జరిగినా అధికారులు పట్టించుకోలేదు. గ్రీన్ ట్రిబ్యునల్, సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా ఖాతరు చేసే వారు కాదు. అలాంటిది, ఇప్పుడు ఇసుక రీచ్‌లను గనుల శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించడానికి కూడా కొంత మంది జిల్లా కలెక్టర్లు ఫైల్‌పై సంతకం చేయడం లేదు. జగన్ రెడ్డి హయాంలో విచ్చలవిడిగా వ్యవహరించిన అధికారులు ఇప్పుడు ఇబ్బందిపడుతున్నందున... తమకు అలాంటి పరిస్థితి ఎదురుకాకూడదని సేఫ్ గేమ్ ప్లే చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినప్పుడు గత ప్రభుత్వ నిర్ణయాలపై విచారణలకు ఆదేశించడం వల్ల ఇటువంటి పరిస్థితి ఏర్పడుతోంది. అందుకే పాత నిర్ణయాలకు సమీక్షించే విషయంలో చంద్రబాబు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. పాలనలో ఎదురయ్యే ఇబ్బందుల గురించి తెలియని తెలుగు తమ్ముళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వానికి, చంద్రబాబు ప్రభుత్వానికి మధ్య మౌలికమైన తేడాలు అనేకం ఉన్నాయి. ఉదాహరణకు ఫలానా తేదీ నాటికి ఫలానా పథకానికి బటన్ నొక్కడానికి నిధులు కావాలని జగన్ అనగానే ఆర్థిక శాఖ అధికారులు ముందూ వెనుకా ఆలోచించకుండా ప్రభుత్వ ఆస్తులను కుదువ పెట్టి మరీ సొమ్ము సమకూర్చేవారు. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వంలో ఈ పరిస్థితి లేదు. అడ్డగోలు అప్పులకు ప్రస్తుత ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ అభ్యంతరం చెబుతున్నారు. తల్లికి వందనం, రైతు భరోసా వంటి పథకాలకు నిధులు సమకూర్చవలసి ఉంది. ఇందుకోసం రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఆదాయం చూపించి పదివేల కోట్ల రూపాయల వరకు రుణం తెచ్చుకొనే వెసులుబాటు ఉంది. అయితే, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఇందుకు అభ్యంతరం చెబుతున్నట్టు తెలిసింది. పెండింగ్‌లో ఉన్న బిల్లులు గుట్టలుగా పేరుకుపోతున్నాయి.

> తమది నిజంగానే మంచి ప్రభుత్వం అని ప్రజలు విశ్వసించాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు మరింత ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి. తన ముందున్న ప్రాధాన్యతలను గుర్తించి అందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి.

బిల్ డిస్కౌంట్ విధానంలో పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని చంద్రబాబు ప్రభుత్వం భావించింది. బ్యాంకులు కూడా ముందుకు వచ్చాయి. అయితే అధికారులు సహకరించడంలేదు. జగన్ రెడ్డి హయాంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడానికి వెనుకాడని అధికారులు ఇప్పుడు ఎందుకు అడ్డం తిరుగుతున్నారంటే, చంద్రబాబు ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించడంలేదు కనుక! అప్పటిలాగే వ్యవహరించి జగన్ రెడ్డికి పట్టిన గతే భవిష్యత్తులో తమకు పట్టకూడదని చంద్రబాబు జాగ్రత్తపడడాన్ని తప్పుపట్టలేం కదా! అయితే ప్రజలకు, కార్యకర్తలకు ఇవన్నీ పట్టవు. తమ ఆకాంక్షలు తీరాలని మాత్రమే వారు కోరుకుంటారు. మద్యం విషయమే తీసుకుందాం! జగన్ రెడ్డి పాలనలో మద్యం వ్యవహారంలో ఎమ్మెల్యేలను వేలు పెట్టనిచ్చేవారు కాదు. మద్యం నుంచి తనకు ప్రతి నెలా ఆదాయం వస్తున్నందున ఇతరుల జోక్యాన్ని ఆయన అనుమతించలేదు. ఇప్పుడు మద్యం సొమ్ము ఆశించకూడదని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. జగన్ అమలు చేసిన మద్యం పాలసీని మార్చి పాత మద్యం విధానం ప్రకారం ప్రైవేటు వ్యక్తులకు షాపులు కేటాయించాలని నిర్ణయించుకున్నారు. దీంతో కూటమి ఎమ్మెల్యేలు రంగప్రవేశం చేసి సిండికేట్లు ఏర్పాటయ్యేలా మంత్రాంగం నడిపారు. కొన్ని చోట్ల మద్యం షాపులకు ఎవరు దరఖాస్తు చెయ్యాలో కూడా నిర్ణయించారు. దీనిపై మీడియాలో విస్తృతంగా వార్తలు రావడంతో చంద్రబాబు అలర్ట్ అయ్యారు. ఎమ్మెల్యేల జోక్యానికి అడ్డుకట్ట వేశారు. హద్దుమీరిన వారిని మందలించారు. ఫలితంగా రెండు రోజుల్లో మద్యం షాపులకోసం ఇబ్బడిముబ్బడిగా దరఖాస్తులు వచ్చాయి. ఒక దరఖాస్తుకు రెండు లక్షల వంతున 1800 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలే అయినప్పటికీ ఎన్నో అనుభవాలు, సవాళ్లు ఎదురయ్యాయి. గతంలో జగన్ రెడ్డి ఇలా అనుకుంటున్నారని ధనుంజయ రెడ్డి వంటి వారు చెప్పగానే, క్షణాల్లో జీవోలు జారీ చేసిన అధికారులే ఇప్పుడు స్వల్ప విషయాలకు సైతం ఫైళ్లను మంత్రులకు, ముఖ్యమంత్రికి పంపుతున్నారు. జగన్ రెడ్డి దుష్పరిపాలన కారణంగా సుదీర్ఘ అనుభవం ఉండి కూడా చంద్రబాబు ఇప్పుడు కొన్ని సందర్భాల్లో తడబాటుకు గురికావలసిన పరిస్థితి. గత అయిదేళ్లలో ప్రభుత్వ యంత్రాంగం సైతం పూర్తిగా కుళ్లిపోయింది. దీంతో ఎవరు చెబుతున్నది నిజమో తేల్చుకోవడమే ప్రస్తుతం ప్రధాన సమస్యగా ఉంది. బదిలీల విషయంలో కూడా ఇదే జరుగుతోంది. జగన్ పాలనలో ప్రభుత్వ నిర్ణయాలను ఏ స్థాయిలో కూడా తప్పు పట్టేవారు కారు. పైగా పొగడ్తలతో ముంచెత్తేవారు. ఎమ్మెల్యేలు, మంత్రులను కార్యకర్తలు, నాయకులు విమర్శించేవారు కాదు. ఇప్పుడు అలా కాదు! శాసన సభ్యులను, మంత్రులను బాహాటంగా విమర్శిస్తున్నారు. దీన్ని స్వేచ్ఛ అనాలో, విచ్చలవిడితనం అనాలో తెలియని పరిస్థితి. కాంగ్రెస్ పార్టీలో ఉన్నట్టు తెలుగుదేశం పార్టీలో అపరిమిత స్వేచ్ఛను ఇప్పుడే చూస్తున్నాం. ఈ నేపథ్యంలో పరిస్థితిని సమీక్షించుకోవడానికి తగు సమయాన్ని చంద్రబాబు కేటాయించుకోవాలి. కట్టుతప్పుతున్న శాసనసభ్యులు, కార్యకర్తలను మందలించాలి. ప్రభుత్వ యంత్రాంగంలో పరిస్థితులు మారాయి కనుక ప్రభుత్వ ప్రాధాన్యతలను ముందుగా నిర్ణయించుకుని అధికారులకు దిశానిర్దేశం చెయ్యాలి. జగన్ రెడ్డి పాలన అరాచకంగా సాగింది కనుక ఈ ప్రభుత్వం ఏ చిన్న తప్పుచేసినా ప్రజల్లో ప్రతిస్పందన ఎక్కువగానే కనిపిస్తుంది. ప్రజలకంటే కార్యకర్తలు, నాయకులు అతిగా స్పందించడం మాత్రం ఇప్పుడే చూస్తున్నాం. గతంతో పోల్చితే ఇప్పుడు స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. జగన్ రెడ్డి హయాంలో నోరు విప్పడానికి కార్యకర్తలు, నాయకులు, ఎమ్మెల్యేలు, అధికారులు, చివరకు ప్రజలు కూడా సాహసించేవారు కాదు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు కనుకే స్వల్ప విషయాలు కూడా రచ్చ అవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ తరఫున పనిచేస్తున్న సోషల్ మీడియా కార్యకర్తలు కూడా బాధ్యత లేకుండా పోస్టులు పెడుతున్నారు. అనేక సందర్భాలలో ప్రతిపక్షం కంటే ముందుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా విమర్శలు చేస్తున్నారు. ఇదే ధోరణి కొనసాగితే సోషల్ మీడియా సైన్యం అని రాజకీయ పార్టీలు ముద్దుగా పిలుచుకొనే వాళ్లు భస్మాసుర హస్తాలుగా మారుతారు. యుద్ధం జరుగుతున్నప్పుడు సైనికులతో పాటు అనేక విభాగాలకు చెందిన వారు కూడా పాల్గొంటారు. యుద్ధంలో విజయం సాధించిన తర్వాత రాజు తమ మాటే వినాలని ప్రతి ఒక్కరూ కోరుకోవడం ఎంత అసంబద్ధమో ఇప్పుడు జగన్ రెడ్డి పాలనకు వ్యతిరేకంగా క్రియాశీలకంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరూ చంద్రబాబు తాము చెప్పినట్టు నడుచుకోవాలనడమూ అంతే అసంబద్ధమవుతుంది. కూటమి తరఫున ఎన్నికైన ఎమ్మెల్యేలు కూడా కార్యకర్తల రెక్కల కష్టాన్ని విస్మరించకూడదు. వారి మనోభావాలను గుర్తించి అందుకు తగినట్టుగా వ్యవహరించాలి.

కక్ష సాధింపులెక్కడ?

నిజానికి చంద్రబాబు ప్రభుత్వం కక్ష సాధింపులకు దిగలేదు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో అసంతృప్తి, అసహనం ఏర్పడటానికి ఇదే ప్రధాన కారణం. అయినా జగన్ రెడ్డి మాత్రం రాష్ట్రంలో కక్ష సాధింపులు పరాకాష్ఠకు చేరాయని, రెడ్ బుక్ పాలన సాగుతోందని విమర్శిస్తున్నారు. వాళ్లది రెడ్ బుక్ అయితే, తాము గుడ్ బుక్ ఓపెన్ చేస్తున్నామని తాజాగా ప్రకటించారు. కక్ష సాధింపులు, వేధింపులపై జగన్ రెడ్డికి మాత్రమే పేటెంట్ ఉంది. ఈ విషయంలో ఆయనతో ఎవరూ పోటీ పడలేరు. మరీ ముఖ్యంగా... చంద్రబాబు నాయుడు ఎన్ని జన్మలు ఎత్తినా జగన్‌తో ఈ విషయంలో పోటీ పడలేరు. ఇప్పుడు జగన్ మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వల్లించడం అంటే ఏమిటో తెలిసిపోతుంది. మూడు కేసులు, ఆరు అరెస్టులు అన్నట్టుగా జగన్ పాలన సాగింది. కనుకే ఆయనను ప్రజలు అసహ్యించుకున్నారు. కేవలం 11 సీట్లకే పరిమితం చేశారు. 2019లో ఈవీఎంలపై అనుమానం వ్యక్తం చేసిన చంద్రబాబును హేళన చేసిన జగన్ రెడ్డి.. ఇప్పుడు తాను ఓడిపోగానే ఈవీఎంలను తప్పుపడుతున్నారు. బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు జరగాలని కోరుతున్నారు. తనంత మంచి వాడు, అమాయక చక్రవర్తి ప్రపంచంలోనే మరొకరు ఉండరు అన్నట్టుగా జగన్ రెడ్డి చెప్పుకొంటారు. అందుకు తగ్గట్టుగా ప్రజల సమక్షంలో నటిస్తారు. జగన్‌తో పోల్చితే చంద్రబాబు గంగిగోవు లాంటి వారని చెప్పవచ్చు. అందుకే సొంత పార్టీ కార్యకర్తల నుంచి, సోషల్ మీడియా సైన్యం నుంచి ఆయన విమర్శలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. పనిలో పనిగా ఎమ్మెల్యేలను కూడా గాడిలో పెట్టడానికి చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో కార్యకర్తల ఆకాంక్షలను అర్థం చేసుకొని వారిలోని అశాంతి, అసహనాన్ని పోగొట్టే ప్రయత్నం చేయాలి. విశాఖపట్నంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి టీసీఎస్ అంగీకరించినట్టు మంత్రి లోకేశ్ ప్రకటించారు. ఇది కార్యరూపం దాల్చితే లోకేశ్‌ను అభినందించాల్సిందే. నిన్నటి వరకు రాష్ట్రం వైపు చూడటానికి కూడా పెట్టుబడిదారులు ఇష్టపడలేదు. జగన్ బలహీనతలను ఒడిసిపట్టుకున్న అదానీ వంటి వారు మాత్రమే కనిపించే వారు. సాఫ్ట్‌వేర్ దిగ్గజమైన టీసీఎస్‌తో పాటు ఇతర సంస్థలను కూడా ఆకర్షించగలిగితే రాష్ట్రం... ముఖ్యంగా విశాఖ దశ మారుతుంది. తమది నిజంగానే మంచి ప్రభుత్వం అని ప్రజలు విశ్వసించాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు మరింత ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి. తన ముందున్న ప్రాధాన్యతలను గుర్తించి అందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి.

> విచిత్రం ఏమిటంటే ఇప్పుడు కూటమికి చెందిన ఎమ్మెల్యేలు, కార్యకర్తలు జగన్ రెడ్డి పాలనే ఆదర్శంగా ఉండాలని కోరుకుంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడే కాదు గతంలో ఎన్నడూ పద్ధతి పాడూ లేకుండా వ్యవహరించలేదు. 'నన్ను చాలా మంది పిరికివాడు అని అనుకుంటారుగానీ నేను పిరికివాడిని కాదు. ఒక నిర్ణయం తీసుకోబోయే ముందు అన్ని కోణాల్లో ఆలోచిస్తాను. జాగ్రత్తగా అడుగులు వేస్తాను. ఎవరైనా ఏమన్నా అంటారన్న వెరపు కూడా నాలో ఉంటుంది. అంత మాత్రాన పిరికివాడు అంటే ఎలా?' అని ఒక సందర్భంలో చంద్రబాబు నాతో అన్నారు. ఈ మాటల్లో నిజం లేకపోలేదు. జగన్ రెడ్డిలా చంద్రబాబు విచ్చలవిడిగా వ్యవహరించలేరు. అధికారులతో కూడా కటువుగా ఉండలేరు. పార్టీ సహచరుల వద్ద కూడా ఆయనకు మొహమాటం ఉంటుంది. అయితే, ఇప్పుడు సొంత పార్టీ అభిమానుల నుంచే ఆయన ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నారు.

పర్యావరణ విజయదశమి!

భారతీయ జీవన విధానం ప్రత్యేకమైనది. ప్రపంచానికి ఆదర్శమైనది. సాటి మానవుల పట్ల సహానుభూతితో పాటు, పశుపక్ష్యాదుల పట్ల ఆదర భావం, పర్యావరణం పట్ల బాధ్యత కలిగి ఉండాలన్నది మన సంస్కృతిలోని సందేశం. అందుకే మన పండుగలు సైతం పర్యావరణానికి మేలు చేయమనే సందేశాన్ని ఇస్తూ ఉంటాయి. వీటిలో దసరా పండుగకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. పండుగ రోజు శమీ వృక్షాన్ని పూజించమని, పాలపిట్టను చూడమని చెప్పటం వెనుక ఇదే సందేశం దాగి ఉంది. దసరా అంటే సరదాల పండుగ మాత్రమే కాదు, సమాజం పట్ల, ప్రకృతి పట్ల మన బాధ్యతను గుర్తు చేసే పండుగ కూడా.

అశ్వత్థమేకం పిచుమందమేకం న్యగ్రోధమేకం దశ తింత్రిణీకం।
కపిత్థ బిల్వా మలకత్రయం చ పంచామ్రవాపీ నరకం న పశ్యేత్॥

ఒక రావి చెట్టు, ఒక వేప చెట్టు, ఒక మర్రి చెట్టు, ఒక వెలగ చెట్టు, పది చింత చెట్లు, మూడు మారేడు చెట్లు, మూడు పెద్ద ఉసిరి చెట్లు, ఐదు మామిడి చెట్లను నాటి బావిని ఏర్పాటు చేసిన వారికి నరక బాధలు ఉండవు అని మన పెద్దల మాట. నరకం అంటే నా దృష్టిలో మరణించిన తర్వాత మనం వెళ్ళే లోకం అని కాదు. భూమి మీద మనం అనుభవించే సమస్యలు. ఈరోజు చెట్లు లేకపోవటం వల్ల మనం, మన పిల్లలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో చూస్తున్నాం. ఈ నేపథ్యంలో విస్తారంగా మొక్కలు పెంచండి, వాటి సంరక్షణ కోసం జల వనరులను ఏర్పాటు చేయండి. అప్పుడు మీరు, మీ ముందు తరాలు హాయిగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవించవచ్చని మన పెద్దలు ఈ శ్లోకం రూపంలో తెలియజేశారు. ఇప్పటి వరకూ ప్రపంచంలో పర్యావరణ పరిరక్షణ గురించి ప్రాచీన భారతీయులు తెలియజేసినంత గొప్పగా ఎవ్వరూ తెలియజేయలేదన్నది నిర్వివాదాంశం.

నవరాత్రులతో ప్రారంభమైన దసరా పండుగ పదవరోజున విజయదశమితో పరిపూర్ణం అవుతుంది. నవరాత్రులు మనిషిలోని ప్రతికూల ఆలోచనలు, విశృంఖలత్వాన్ని నిర్మూలించి శ్రేయస్సు దిశగా మనిషిని నడపటానికి ప్రతీక. ఈ తొమ్మిది రోజులు మూడు రోజుల చొప్పున త్రిగుణాలకు ప్రతీకలు. సత్వరజస్తమో గుణాలకు ప్రతీకగా సరస్వతి, లక్ష్మి, దుర్గలను వివిధ రూపాల్లో పూజిస్తారు. ఈ మూడు గుణాలను జయించి, అందులోని సానుకూల అంశాలను స్వీకరించినప్పుడు విజయాలు వశమౌతాయని చెప్పటమే విజయదశమి సందేశం. శ్రీరామచంద్రుడు రావణుడిపై గెలుపు సాధించటమేగాక, పాండవులు వనవాసం, అజ్ఞాత వాసాలు ముగించుకుని జమ్మిచెట్టు మీద నుంచి తమ ఆయుధాలు స్వీకరించి, విజయం దిశగా ముందుకు నడిచిన రోజు కూడా అని మన పురాణాలు చెబుతున్నాయి. అంతేకాకుండా జగన్మాత దుర్గాదేవి, లోక కంటకుడైన మహిషాసురుడితో 9 రాత్రులు యుద్ధం చేసి, వధించిన సందర్భాన్ని పురస్కరించుకుని పదవరోజున పండుగ చేసుకోవటాన్ని కూడా దసరా ప్రాధాన్యతగా పెద్దలు వివరిస్తారు. అందుకే విజయదశమి రోజున ప్రారంభించిన కార్యక్రమాలు, విజయమార్గంలో మనల్ని ముందుకు నడుపుతాయన్నది పెద్దల మాట. ఒక్క మాటలో చెప్పాలంటే చెడు మీద, మంచి సాధించిన విజయమే దసరా. ప్రతికూలత మీద సానుకూల దృక్పథం సాధించిన విజయమే విజయదశమి.



పాలపిట్టను చూడటం, జమ్మిచెట్టును పూజించటం వంటి సంప్రదాయాలను దసరా ఉత్సవాల్లో ప్రధానంగా చూపటం వెనుక పర్యావరణ పరిరక్షణకు మన పెద్దలు ఇచ్చిన ప్రాధాన్యత కనిపిస్తుంది. అలాంటి పర్యావరణాన్ని సంరక్షించుకునే దిశగా "అమ్మ పేరిట ఒక మొక్క" అనే కార్యక్రమానికి గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు శ్రీకారం చుట్టారు. భారత సంస్కృతి అమ్మ అనే భావనకు విస్తృతమైన అర్థాన్ని చెప్పింది. అమ్మ అంటే కన్నతల్లితో పాటు మనకు మేలు చేసే ప్రతి స్వరూపం అంటే గోవు, నది, ఆధ్యాత్మిక రూపం... ఇలా అన్ని స్వరూపాలను అమ్మగా చూడటం మనకు మన సంస్కృతి నేర్పింది. ఈ నేపథ్యంలో అమ్మ పేరిట మొక్క నాటటం అంటే సమస్త ప్రకృతిని గౌరవించటం గానే భావించాలి. అమ్మకు మనం ఏ విధమైన గౌరవాన్ని ఇస్తామో, పర్యావరణానికి కూడా అదే గౌరవాన్ని ఇచ్చి ప్రేమించాలన్నది ఇందులోని అంతరార్థం. స్వచ్ఛభారత్ దిశగా దశాబ్ది ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న నేపథ్యంలో పరిశుభ్రతతో పాటు, పచ్చదనాన్ని పెంచాలన్న భారత ప్రభుత్వ సంకల్పం ప్రజా ఉద్యమంగా రూపు దాల్చాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే స్వచ్ఛభారత్ ప్రజా ఉద్యమంగా మారి, దేశంలో ఓ సానుకూల మార్పునకు బీజం వేసింది. ఇప్పుడు అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమాన్ని కూడా అదే స్ఫూర్తితో ముందుకు తీసుకువెళ్ళవలసిన అవసరం ఉంది.

> పర్యావరణం – ప్రగతి అనేవి రెండు వేరు వేరు అంశాలు కావు. ఈ రెండింటినీ సమన్వయం చేసుకుని ముందుకు సాగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమౌతుంది. ఈ మహాయజ్ఞంలో మనమంతా స్వచ్ఛందంగా భాగస్వాములు కావాల్సిన అవసరముంది. ఈ విజయదశమి పండుగను మనమంతా ఆ కోణంలో చూడాలి.

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల సంభవించిన ప్రకృతి విపత్తులు నన్నెంతగానో కలచివేశాయి. పర్యావరణాన్ని మనం రక్షించలేకపోవటం వల్ల, ప్రకృతి విపత్తుల నుంచి బయట పడలేకపోయాం అన్నది నిర్వివాదాంశం. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూసీ ఆక్రమణ విషయంలో తీసుకుంటున్న చర్యలు అభినందించదగినవి. దశాబ్దాలుగా అధికారుల అలసత్వం, కొందరి స్వార్థబుద్ధి, మరెంతోమంది పేదరికం కారణంగా మూసీ ఆక్రమణలకు గురైంది. దానితో పాటుగా హైదరాబాద్‌లో మొత్తం 920 చెరువుల్లో దాదాపు 498 ఆక్రమణల ఊబిలో కూరుకుపోయాయన్న తెలంగాణ ప్రభుత్వం వెల్లడించిన వివరాలు ఆందోళన కలిగిస్తున్నాయి. 225 చెరువులు పూర్తిగా కనుమరుగు అయ్యాయన్న వాస్తవం జీర్ణించుకోవటం కష్టమే. ఇలాంటి నేపథ్యంలో నీరు పోవటానికి చోటు లేనప్పుడు చిన్నపాటి వర్షాలు కూడా పెనువిపత్తుగా పరిణమించే ప్రమాదం లేకపోలేదు. ఇలాంటి ఆక్రమణ విషయంలో తెలంగాణ ప్రభుత్వ చేపడుతున్న చర్యలకు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలి. ప్రభుత్వం ఆక్రమణలను తొలగించటం మంచిదే. అయితే అదే సమయంలో పేదలకు అవసరమైన పూర్తి సహకారం అందించి, వారికి సురక్షితమైన ఆవాసాలను ఏర్పాటు చేసి, ఆర్థికంగానూ దన్నుగా నిలవాలని సూచిస్తున్నాను. ఈ ఆక్రమణలకు అవగాహన లోపం, పేదరికం వంటివి కూడా కారణాలు. ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం పెద్ద మనసుతో అర్థం చేసుకుని పేదలకు అండగా నిలిచినప్పుడు, ఇలాంటి కార్యక్రమాలు విజయవంతం అవుతాయి.



అడవుల నరికివేత కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది, వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువుల పరిమాణం పెరుగుతోంది, చెరువులు, నదులు వంటి జలవనరులను ఆక్రమించుకోవడం కారణంగా వరదల ద్వారా ప్రకృతి ప్రకోపాన్ని మనం అనుభవిస్తున్నాం. అభివృద్ధి చెందాలన్న ప్రయత్నంలో పర్యావరణాన్ని ధ్వంసం చేసుకుంటున్నామనే విషయాన్ని మనం అర్థం చేసుకోవాలి. పర్యావరణం – ప్రగతి అనేవి రెండు వేరు వేరు అంశాలు కావు. ఈ రెండింటినీ సమన్వయం చేసుకుని ముందుకు సాగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమౌతుంది. ప్రకృతి పరిరక్షణ అనేది వ్యాపారం కాదు. ఈ మహాయజ్ఞంలో మనమంతా స్వచ్ఛందంగా భాగస్వాములు కావాల్సిన అవసరముంది. ఈ విజయదశమి పండుగను మనమంతా ఆ కోణంలో చూడాలి. ఈరోజు ప్రారంభించిన ఏ పని అయినా విజయవంతం అవుతుంది. అందుకే ఈ నవరాత్రుల సమయంలో అమ్మ పేరిటే కాకుండా, అమ్మవారి పేరిట కూడా మొక్కలు నాటి దేశం పట్ల, సంస్కృతి పట్ల మన గౌరవాన్ని చాటుదాం. పర్యావరణ పరిరక్షణలో విజయం సాధించి, భావితరాలకు 'విజయ దశ'మి ని అందిద్దాం.

• ముప్పవరపు వెంకయ్యానాయుడు
పూర్వ ఉపరాష్ట్రపతి

శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.7 కనిష్ఠం 23.7

బాణసంచా దుకాణాలు లైసెన్స్ తీసుకోవాలి

● 26లోపు దరఖాస్తుకు అవకాశం : నగర సీపీ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): దీపావళి పర్వదినం సందర్భంగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా తాత్కాలిక లైసెన్స్ తీసుకోవాలని పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. తాత్కాలిక లైసెన్స్ కోసం ఈనెల 26లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



కట్నం వేధింపులు తాళలేక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య

● హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని ఫిర్యాదు


హైదర్‌నగర్, అక్టోబరు11 (ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త వేధింపులు తట్టుకోలేక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య చేసుకుంది. కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా నందిపేట్ గ్రామానికి చెందిన రావుల సుప్రియారెడ్డి(26)కి, అదే జిల్లా లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మదురు రాఘవేందర్‌రెడ్డితో ఈ ఏడాది మార్చిలో వివాహమైంది. వివాహ సమయంలో సుప్రియరెడ్డి తల్లిదండ్రులు కట్నకానుకల కింద 25 తులాల బంగారు ఆభరణాలు, రూ.20లక్షల నగదు ఇచ్చారు. కొత్త దంపతులు కూకట్‌పల్లి శంషిగూడలో కాపురం పెట్టారు. రాఘవేందర్‌రెడ్డి మాదాపూర్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. వివాహమైన నెల తర్వాత నుంచి అదనపు కట్నంగా మూడు ఎకరాల పొలం కావాలంటూ సుప్రియారెడ్డిని రాఘవేందర్‌రెడ్డి వేధించడం మొదలుపెట్టాడు. సుప్రియరెడ్డి తల్లి కవిత అతడికి సర్దిచెప్పేందుకు ప్రయత్నించగా ఆమెపై కూడా దాడి చేశాడు. ఈక్రమంలో భార్యాభర్తల మధ్య గురువారం ఘర్షణ చోటుచేసుకుంది. సుప్రియరెడ్డి తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి రాఘవేందర్‌రెడ్డితో కాపురం చేయలేనని, పుట్టింటికి వచ్చేస్తానని తెలిపింది. అనంతరం రాఘవేందర్‌రెడ్డి ఆఫీస్‌కు వెళ్లిన కొంతసేపటికి సుప్రియరెడ్డి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని వారి ఇంటి ఇరుగుపొరుగు వారు సుప్రియారెడ్డి తల్లిదండ్రులకు ఫోన్‌చేసి తెలిపారు. హుటాహుటిన మహబూబ్‌నగర్ నుంచి నగరానికి చేరుకున్న తల్లిదండ్రులు రావుల బుచ్చిరెడ్డి, కవిత అదనపు కట్నం కోసం రాఘవేందర్‌రెడ్డే హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని ఆరోపించారు. ఈమేరకు పోలీసులు ఫిర్యాదు చేశారు.


మొగులయ్య స్థలం ప్రహరీ కూల్చివేత

హయత్‌నగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పద్మశ్రీ అవార్డు గ్రహీత, 12 మెట్ల కిన్నెర వాయిద్యకారుడు మొగులయ్యకు ప్రభుత్వం హయత్‌నగర్‌లోని సర్వేనంబర్ 159లో కేటాయించిన 600 గజాల స్థల ప్రహరీని గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేశారు. మొగులయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. స్థానికంగా ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తుల పనై ఉంటుందని అనుమానిస్తున్నారు.










టార్గెట్..నంబర్ వన్

● నీటి నాణ్యతను పెంచేలా వాటర్‌బోర్డు కసరత్తు



హైదరాబాద్ సిటీ, అక్టోబరు11 (ఆంధ్రజ్యోతి): నీటి నాణ్యతలో దేశంలోనే రెండో స్థానంలో నిలిచిన వాటర్‌బోర్డును.. మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యంగా అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. కృష్ణా, గోదావరి, సింగూరు, మంజీర జలాలను శుద్ధి చేసిన తర్వాత ఇంటింటి సరఫరాలో కూడా అదే నాణ్యతతో ఉండేందుకు చర్యలు చేపడుతున్నారు. నీటి నాణ్యత పరీక్షలు పెంచాలని, కలుషితాన్ని ఎక్కడికక్కడే కట్టడి చేయాలని లక్ష్యాన్ని విధించుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఔటర్ రింగ్‌రోడ్డు పరిధిలోని కోటిన్నరకు పైగా జనాభాకు తాగునీటిని వాటర్‌బోర్డు సరఫరా చేస్తోంది. వందల కిలోమీటర్ల దూరం నుంచి 1255 మిలియన్ లీటర్ల కృష్ణా జలాలు, 772 మిలియన్ లీటర్ల గోదావరి జలాలు, 313 మిలియన్ లీటర్ల సింగూరు, 184 మిలియన్ లీటర్ల మంజీర జలాలు, 97 మిలియన్ లీటర్ల ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ 35 మిలియన్ లీటర్లు మొత్తంగా 2,656 మిలియన్ లీటర్లను నిత్యం నగరానికి సరఫరా అవుతున్నాయి. ఈ నీటిని వివిధ దశల్లో శుద్ధి చేస్తున్నారు. ఆయా నదులు, జలాశయాల నుంచి తీసుకునే నీటిని శుద్ధి చేయడానికి శాస్త్రీయమైన పద్ధతుల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలను పాటిస్తున్నారు. అయితే జలాశయాల నుంచి 'రా' వాటర్‌ను తీసుకునే సందర్భంలో పరీక్షలు చేయడంతో పాటు శుద్ధి చేసిన నీటిని నగరానికి తరలించే క్రమంలో మళ్లీ పరీక్షలు చేస్తారు.

20వేలకు పైగా పరీక్షలు

వాటర్‌బోర్డు పరిధి విస్తరించడంతో పాటు రోజురోజుకు నీటి కనెక్షన్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో నీటి నాణ్యత పరీక్షలు పెంచేందుకు చర్యలు చేపట్టారు. వాటర్‌బోర్డుకు చెందిన క్వాలిటీ విభాగంతో పాటు ఈపీటీఆర్ఐ తదితర సంస్థల ద్వారా అధికార యంత్రాంగం రోజుకు నాలుగు వేలకు పైగా పరీక్షలు ప్రత్యక్షంగా జరుపుతున్నారు. దాంతో పాటు నీటి సరఫరా జరిగే క్రమంలో వివిధ ప్రాంతాల వారీగా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది, ఎన్‌జీఓలు, మహిళ సంఘాలు ఎక్కడికక్కడే పరీక్షలు చేయాలి. వర్షాకాలం, వేసవి కాలం అనే తేడా లేకుండా అన్ని రోజుల్లోనూ 20వేలకు పైగా నీటి పరీక్షలు జరపాలి. ఎక్కడా నీరు కలుషితమవుతుందో గుర్తించాలి అని వాటర్‌బోర్డు ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేశారు. నీటి పరీక్షలు జరిపేందుకు అవసరమున్న సంస్థలను, ఎన్జీఓలను, స్వయం సహాయక సంఘాలను బోర్డు పరిధిలోకి తీసుకురావాలని, ఎన్ని వేల పరీక్షలు జరిపితే ఆ స్థాయిలో నీటి నాణ్యత ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. నీటి నాణ్యత మెరుగుపడితే హైదరాబాద్ నంబర్ వన్‌గా నిలుస్తుందని అంటున్నారు.

క్షేత్రస్థాయి పరీక్షలే కీలకం

నగరంలో సరఫరా చేసేందుకు డిస్ట్రిబ్యూషన్ రిజర్వాయర్‌లోకి నీరు చేరిన తర్వాత మార్గమధ్యలో ఏమైనా కలుషితమయ్యే అవకాశముంటుందని భావించి అధికారులు బూస్టర్ క్లోరినేషన్ జరుపుతారు. నగరంలో 300కు పైగా ఉన్న డిస్ట్రిబ్యూషన్ రిజర్వాయర్లలో బూస్టర్ క్లోరినేషన్ తర్వాత ఇంటింటికీ నీటిని సరఫరా చేస్తారు. నీటిని వివిధ ప్రాంతాలకు సరఫరా చేసే క్రమంలో కూడా నీటి పరీక్షలు చేస్తారు. ప్రతీ ఇంటికి సరఫరా చేసే నీటిలో సాధారణంగా రెసిడ్యూల్ క్లోరిన్ స్థాయి 0.2పీపీఎం నుంచి 0.5పీపీఎంగా ఉండాలి. ఈ విధంగా పరీక్షల్లో తేలితే నీటిని ఆయా ప్రాంతాలకు పూర్తిస్థాయిలో సరఫరా చేస్తారు. పరీక్షల్లో ఏమాత్రం తేడా వచ్చినా నీటి సరఫరా నిలిపేస్తారు. తాగేనీటిలో రెసిడ్యూల్ క్లోరిన్ స్థాయి అధిక మోతాదులో ఉంటే వాంతులవ్వడం, గొంతు నొప్పి, చాతీనొప్పి, కండ్లు దురదగా ఉండడం, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఈనేపథ్యంలో నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా నీటి పరీక్షలు విస్తృతంగా జరిపి తాగునీటి సరఫరాలో ఎక్కడైనా పైపులైన్ లీకేజీతో నీళ్లు కలుషితమవుతున్నాయా? లేదా గుర్తించేందుకు క్వాలిటీ విభాగాన్ని మరింత పటిష్టం చేస్తున్నారు.





చెమటోడ్చిన భారత క్రికెటర్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ స్టేడియంలో శనివారం జరగనున్న మూడో టీ20 మ్యాచ్ కోసం భారత క్రికెటర్లు శుక్రవారం శ్రమించారు. సాయంత్రం 4.30 నుంచి దాదాపు మూడు గంటల పాటు ముమ్మరంగా సాధన చేశారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో సహా పలువురు క్రికెటర్లు నెట్స్‌లో, మైదానంలో ప్రాక్టీసు చేశారు.

2,600 మందితో బందోబస్తు

● క్రికెట్ మ్యాచ్ భద్రత ఏర్పాట్లు పరిశీలించిన సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే టీ 20 క్రికెట్ మ్యాచ్‌కు 300 కెమెరాలు, 2,600 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. క్రికెట్‌మ్యాచ్ బందోబస్తు ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా శుక్రవారం ఉప్పల్ స్టేడియం పరిసరాలు, పార్కింగ్ ఏర్పాట్లు, సీసీ కెమెరాలు, బందోబస్తు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు చూడాలని అధికారులను ఆదేశించారు

24/7-చోరీలే పని

● వయసు 42.. చోరీలు 107
● నగరంలోని అన్ని ప్రాంతాల్లోనూ తాళాలు పగలగొట్టాడు
● 19 ఏళ్లుగా అదే పని ● మరోసారి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 11(ఆంధ్రజ్యోతి): దొంగతనాలకు రాత్రి, పగలూ లేదు. 24/7 అదే పనిలో ఉంటాడు. మహానగరంలోని ట్రై కమిషనరేట్స్ పరిధిలో అతడికి తెలియని వీధి లేదు. తిరగని గల్లీ లేదు. 19 ఏళ్లుగా దొంగతనాలు చేస్తూ, ఎన్నోసార్లు జైలుకెళ్లినా, రెండుసార్లు పీడీయాక్టు పెట్టినా బుద్ధి మారలేదు. 42 ఏళ్ల వయసులో ఇప్పటి వరకు 107 ఇళ్లలో దొంగతనాలకు పాల్పడ్డాడు. ఆ ఘరానా దొంగను కార్ఖానా పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి 123 గ్రాముల బంగారం, 202 గ్రాముల వెండి, రూ. 5వేల నగదు సహా.. మొత్తం రూ. 10లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రామకృష్ణతో కలిసి తిరుమలగిరి ఏసీపీ రమేష్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. చాంద్రాయణగుట్టకు చెందిన మహ్మద్ అవేజ్ అహ్మద్ (42) 23 ఏళ్ల వయసు నుంచే దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. రాచకొండ, సైబరాబాద్, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ప్రాంతాల్లో తిరగడం, తాళాలు వేసిన ఇళ్లను గుర్తించడం, వెంటనే ఆ ఇంట్లోకి చొరబడటం, ఐరన్ రాడ్డుతో తాళాలను పగులగొట్టడం, ఆ ఇంటిని గుల్ల చేసి దొరికినంత బంగారం, వెండి నగదు దోచుకొని పరారవ్వడమే అతడి పని. రాత్రి పగలూ తేడా లేకుండా అవకాశం చిక్కిన వెంటనే చోరీలకు పాల్పడుతున్నాడు. 2005 నుంచి నేటి వరకు అతనిపై 107 దొంగతనం కేసులు నమోదైనట్లు ఏసీపీ వెల్లడించారు. అనేకసార్లు జైలు కెళ్లినా, 2016, 2024లో మేడిపల్లి, కూకట్‌పల్లి పోలీసులు పీడీయాక్టు నమోదు చేసినా అహ్మద్ తీరు మారలేదు. ఇటీవల అవేజ్ అహ్మద్ స్నేహితుడు సలామ్ బిన్‌ఆలీ తిమిమితో కలిసి 15 రోజుల్లోనే కొండాపూర్, లంగర్‌హౌజ్, తిరుమలగిరి, కార్ఖానాలో వరుస చోరీలకు పాల్పడ్డాడు. సవాల్‌గా తీసుకున్న ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తన బృందంతో రంగంలోకి దిగారు. సీసీటీవీ కెమెరాల ఆధారంగా టెక్నికల్ ఎవిడెన్స్‌ను సేకరించి పాత రికార్డులతో మ్యాచ్ చేసి నిందితున్ని గుర్తించారు. ప్రత్యేక నిఘా పెట్టి ఘరానా దొంగ అవేజ్ అహ్మద్‌ను అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు.



వివరాలు వెల్లడిస్తున్న కార్ఖానా పోలీసులు, చిత్రంలో దొంగ

సల్లంగా చూడు తల్లీ..


చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులు







వాటర్‌బోర్డు భూమి ఆక్రమణకు యత్నం!


● పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు

హైదరాబాద్ సిటీ/అడ్డగుట్ట అక్టోబరు11 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్‌లోని మహేంద్రాహిల్స్ ప్రాంతంలో కోట్ల విలువైన వాటర్‌బోర్డు భూమిపై కబ్జాదారులు కన్నేశారు. మహేంద్రహిల్స్‌లోని సర్వే నంబర్.844/1లో వాటర్‌బోర్డుకు 8,072 చదరపు మీటర్ల భూమి ఉంది. సుమారు రెండు ఎకరాల భూమిని తమ ఆధీనంలోకి తీసుకోవడంతో పాటు అక్కడకు వెళ్లిన బోర్డు అధికారులను కబ్జాదారులు అడ్డుకున్నారు. తమదే స్థలమంటూ వారు బెదిరింపులకు దిగారు. వాటర్‌బోర్డుకు చెందిన స్థలమని ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రయత్నించగా అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న బోర్డు విజిలెన్స్ బృందంతో పాటు జనరల్ మేనేజర్ ఇతర అధికారులు.. సదరు స్థలానికి వెళ్లి పరిశీలించగా వారు ఘర్షణకు దిగారు. దీంతో బోర్డు అధికారులు పోలీసులకు, తర్వాత స్థానిక మారేడ్‌పల్లి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. పోలీసులు, తహసీల్దార్ ఘటనా స్థలానికి వచ్చి ఆ భూమిని పరిశీలించారు. పోలీసులతో మాట్లాడి, అది వాటర్‌బోర్డుకి సంబంధించిన భూమే అని నిర్ధారించారు. దీనికి సంబంధించిన ధ్రువపత్రాలను సైతం తుకారంగేట్ పోలీస్‌స్టేషన్‌లో సమర్పించారు.

ఈవెంట్ల అనుమతులు ఇకపై ఆన్‌లైన్‌లో : సీపీ

హైదరాబాద్ సిటీ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించే ఈవెంట్లు, ఉత్సవాలకు ఇకపై ఆన్‌లైన్‌లో అనుమతులు తీసుకోవాలని సీపీ అవినాష్ మహంతి తెలిపారు. ఈ మేరకు కమిషనరేట్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'సైబరాబాద్ పోలీస్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టం' (సీపీపీఎంఎస్) వెబ్ పోర్టల్‌ను సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈవెంట్లకు సంబంధించి అనుమతులు పారదర్శకంగా ఉండేందుకు ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

విజయదశమి శుభాకాంక్షలతో
SUPER HIT నేడే చూడండి




సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.15,6.15,9.15

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.45	తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.15,6.00,9.15	రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 7.45am	సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.20,7.40	నెక్సస్ సత్య - కవాడిగూడ 11.00,2.30,6.00,9.30	సినిపొలిస్ - బాలానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 9.35,12.55,3.55,7.35,10.15	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,12.30,7.30,10.50	సినిపొలిస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.40,1.10,7.30,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,12.40,4.10,11.10	సినీటౌన్ - మియాపూర్ 10.00,1.15,7.55,11.10
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.15,12.45,4.15,7.45,11.15	సి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,12.50,4.10,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.15,7.55,11.10

GLOBAL CINEMAS RELEASE

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY
విజయదశమి శుభాకాంక్షలతో
విజయవంతమైన 3వ వారం
DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,2.00,5.25,7.55,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 11.40,3.20,7.00,10.40	సినిపొలిస్ - బాలానగర్ 10.40,1.10,7.40
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.45,12.50,4.00,7.30,10.40	నెక్సస్ సత్య - కవాడిగూడ 11.30,3.10,6.50,10.30	సినిపొలిస్ - చందానగర్ 12.40,4.10,7.40
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,4.35,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.30,3.10,6.50,10.30	సినీటౌన్ - మియాపూర్ 4.30,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.20,7.45,11.20 4DX: 9.20,12.40,4.00,7.20,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,4.30,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 1.15pm	పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,4.25,7.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.00,10.30

విజయదశమి శుభాకాంక్షలతో
SUPER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	సినీటౌన్ - మియాపూర్ 10.30,4.30,7.40,10.50
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15,6.15,9.15	అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.40,4.40,7.50,10.50
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 10.30,4.40	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.00,1.00,7.30,10.30
సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 11.30,6.30	టివోలి - సికింద్రాబాద్ 1.20,4.40,10.50	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30	స్వప్న - కాటేదాన్ 11.00,6.00	షా షహెన్‌షా - చింతల్ 2.30,9.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,10.30,1.20,4.10,7.00,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 9.50,4.10,7.25,10.40	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.10,4.40,8.10,11.10
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,12.25,4.15,7.45,10.30	నెక్సస్ సత్య - కవాడిగూడ 9.40,12.50,7.25,10.40	సినిపొలిస్ - బాలానగర్ 10.10,4.40,8.10,11.10

విజయదశమి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 1.15,6.30	స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30
	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.25,5.20
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	టివోలి - సికింద్రాబాద్ 1.50,10.40
	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 1.45,9.30	షా షహెన్‌షా - చింతల్ 2.30,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.50,5.00,8.30,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ 11.00,2.00,7.50,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25,1.20,7.45

విజయదశమి శుభాకాంక్షలతో
SUPER HIT నేడే చూడండి



తెలుగు వర్షన్

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 7.25,10.15	సినిపొలిస్ - చందానగర్ 11.00am
జిఎస్ఎమ్ - మదీనాగూడ 12.50,7.30	ప్రైమాల్ - సన్నతినగర్ 11.00am
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.25	జె.పి సినిమాస్ - చందానగర్ 10.50,7.35
సినీ ప్లానెట్ - కొంపల్లి 11.10pm	PVR ఎస్2 - వరంగల్ 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,10.35	PVR వేణుమాల్ - నిజామాబాద్ 12.15pm
ఏషియన్ రాధిక - కాప్రా 1.35pm	PVR జీవన్‌మాల్ - ఆర్మూర్ 1.00pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm	CN గ్యాలక్సీ - ఖమ్మం 11.00,2.00,6.00,6.00
సినిపొలిస్ - బాలానగర్ 11.00am	శ్రీదేవి - హన్మకొండ 11.10pm

హిందీ వర్షన్

రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.00,6.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.25,5.35,11.00	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.40pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.45,1.05,3.45	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.40,7.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.25pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.20,12.40,7.20,10.40	ఏంక్లేవ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30,10.40
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 9.40,4.20,7.35,11.00	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25pm
PVR గలేరియా - పంజాగుట్ట 9.35,12.55,7.30,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,5.00
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 4.20,7.35	సినిపొలిస్ - బాలానగర్ 5.00pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.40,4.20,7.35,11.00	సినిపొలిస్ - చందానగర్ 5.00,11.00
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 9.40,4.20,7.15,11.00	సినీటౌన్ - మియాపూర్ 2.10pm
PVR ప్రెస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.00,7.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.00pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.00,7.35	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.10,4.00
PVR ప్రిజ్మ్ మాల్ - గచ్చిబౌలి 1.20,4.45	మూవీటైమ్ - అమీర్‌పేట్ 1.00,8.00
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 9.40,7.20,10.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 11.00,4.00,8.00
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 9.40,4.00,10.40	ప్రైమాల్ - సన్నతినగర్ 8.00pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 9.30,10.40	టివోలి - సికింద్రాబాద్ 10.40pm
INOX నెక్సస్ సత్య - కవాడిగూడ 12.30,7.30,10.50	మూవీమ్యాక్స్ - ఏఎస్ రావు నగర్ 11.00,5.00,11.00
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,4.20,10.30	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.10,7.50	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.20,8.00,11.05
పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.20,7.50	PVR ఎస్2 70 - వరంగల్ 7.35pm
మంత్రామాల్ - అత్తాపూర్ 10.15,1.20,7.55	PVR వేణుమాల్ - నిజామాబాద్ 7.20pm
సుధా - శాలిబండ 10.15,7.55,11.15	శ్రీనివాస్ - కరీంనగర్ 4.15pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.15,1.25,8.00	మిరాజ్ సినిమాస్ - రాయచూర్ 1.30,7.50
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,4.15,10.15	

2ND BLOCK BUSTER WEEK



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.35am	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 1.10pm
INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 4.35pm	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.20am
INOX నెక్సస్ సత్య - కావాడిగూడ 9.45pm	టివోలి - సికింద్రాబాద్ 4.35pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.25pm
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

ఎస్2 - వరంగల్	GHR కాంప్లెక్స్ - కోదాడ	దుర్గ క.మం - జగిత్యాల	శ్రీదేవి 70 - కొత్తకోట
శ్రీదేవి - హన్మకొండ	సినిమాస్ - ఆర్మూర్	సాయికృష్ణ - మెంట్‌పల్లి	శ్రీరమణ 35 - నాగర్‌కర్నూల్
శ్రీనివాస - కరీంనగర్	తిరుమల - మహబూబ్‌నగర్	ముకుంద్ - మహబూబాబాద్	భువనేశ్వరి 70 - ఐజా
గీతా - నిజామాబాద్	సాయికృష్ణ - కరీంనగర్	మహేశ్వరి కాంప్లెక్స్ - నారాయణపేట	పూర్ణిమ - రాయచూర్
వేణుమాల్ - నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్	నేషనల్ థియేటర్ - కల్వకుర్తి	కనకదుర్గ - గంగావతి
సిపిఎస్ 70 - నల్గొండ	అలంకార్ - సూర్యాపేట		

BGM STUDIO RELEASE

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలకు గవర్నర్

● పూజలు నిర్వహించిన జిష్ణుదేవ్‌వర్మ



ఉత్సవాల్లో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

కవాడిగూడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ బెంగాలీ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, బెంగాలీ సమితి ప్రతి నిధులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ భక్తులనుద్దేశించి మాట్లాడారు. దేవీ నవరాత్రి ఉత్సవాలను ప్రతియేటా హైదరాబాద్ బెంగాలీ సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. జంటనగరాల్లో ఉంటున్న బెంగాలీలు పెద్దసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.

నమ్మకంతో సవాళ్లను ఎదుర్కోవాలి : క్రికెటర్ మహ్మద్ సిరాజ్



క్యాన్సర్ బాధిత చిన్నారులతో మహ్మద్ సిరాజ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌తో పోరాడడంలో ధైర్యమే గొప్ప ఆయుధమని, నమ్మకంతో సవాళ్లను ఎదుర్కోవాలని భారత క్రికెటర్ మహ్మద్ సిరాజ్ పేర్కొన్నారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారులను శుక్రవారం బంజారాహిల్స్‌లోని రెయిన్‌బో ఆస్పత్రిలో పరామర్శించి వారితో కాసేపు గడిపారు. క్రికెట్ మ్యాచ్‌లో క్యాచ్‌ను వదులుకోవడం వల్ల కొన్నిసార్లు ఆటకు నష్టం వాటిల్లుతుదని, అలాగే జీవితంలో ఆత్మవిశ్వాసం, భావోద్వేగ సమతుల్యతను కోల్పోవడం క్యాన్సర్ వంటి సవాళ్లపై వ్యతిరేక ప్రభావం చూపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దినేశ్‌కుమార్, డాక్టర్ ఫైసల్ బి నహ్రి, డాక్టర్ శిరీషారాణి, డాక్టర్ లోకేష్ లింగప్ప, డాక్టర్ ప్రశాంత్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

29 మంది పిల్లలను బడిలో చేర్పించిన జీహెచ్‌ఎంసీ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మూసీ పునరుద్ధరణలో భాగంగా ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు పునరావాసం కల్పించి, వారి పిల్లల విద్యను కొనసాగించేందుకు జీహెచ్‌ఎంసీ చర్యలు చేపట్టింది. చంచల్‌గూడ పిల్లిగుడిసెల డబుల్‌బెడ్‌రూం గృహాల్లో పునరావాసం పొందిన కుటుంబాల్లోని 29 మంది పిల్లలను సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. జీహెచ్‌ఎంసీ అర్బన్ కమ్యూనిటీ విభాగం నేతృత్వంలో విద్యాసంవత్సరం నష్టపోకుండా 29 మంది పిల్లలను పాఠశాలలో జాయిన్ చేయించారు.



ఉత్పత్తులను పరిశీలిస్తున్న పింకీరెడ్డి

వారాహి సిల్క్స్‌లో ఫ్యాషన్‌వాక్

బంజారాహిల్స్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): సరికొత్త వస్త్రప్రపంచ కేంద్రంగా వెలుగొందుతున్న వారాహి సిల్క్స్‌లో సంప్రదాయ ఉత్పత్తులతో నిర్వహించిన ఫ్యాషన్‌వాక్ ఆకట్టుకుంది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్.36లోని వారాహి సిల్క్స్ ప్రత్యేక ఉత్పత్తులను పరిచయం చేసేందుకు శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. పింకీరెడ్డి, దర్శకుడు మణిదీప్ ముఖ్యఅతిథులుగా విచ్చేసి వస్త్ర ఉత్పత్తులను పరిశీలించారు. వారాహి నిర్వాహకుడు ఏచూరి మణిదీప్ మాట్లాడుతూ సంప్రదాయాలను ఆవిష్కరణలతో కలపడంలో వారాహి సిల్క్స్ ఎల్లప్పుడూ ముందంజలో ఉందని తెలిపారు.

కాచిగూడ-మంగుళూరు రైలు ముర్డేశ్వర్ వరకు పొడిగింపు

హైదరాబాద్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): కాచిగూడ-మంగళూరు సెంట్రల్ బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ముర్డేశ్వర్ వరకు పొడిగించినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. పండుగల నేపథ్యంలో జాల్నా- తిరుపతి-జాల్నా మధ్య ఎనిమిది ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. ఈనెల 13, 20, 27, నవంబరు 3 తేదీల్లో జల్నా-తిరుపతి (07621), 14,21,28, నవంబరు 4 తేదీల్లో తిరుపతి-జాల్నా (07622) మధ్య ప్రత్యేక రైళ్లు నడుస్తాయని వివరించారు.

ఆకలై..ఆహారం దొరకక

● అమ్మవారి విగ్రహం ధ్వంసం

● మానసిక రోగిని అరెస్ట్ చేసిన పోలీసులు

అఫ్జల్‌గంజ్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆకలి కావడంతో ఆహారం దొరకక మానసికస్థితి సరిగ్గా లేని ఓ వ్యక్తి నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని దుర్గామాత విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. అక్కడ ఉన్న సామగ్రిని చిందరవందర చేశాడు. డీసీపీ అక్షాంత్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూలుకు చెందిన కృష్ణయ్యగౌడ్‌కు మానసికస్థితి సరిగ్గా లేకపోవడంతో నాంపల్లి పరిసరాల్లో ఉంటూ భిక్షాటన చేసుకుంటున్నాడు. గురువారం రాత్రి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు జరగగా.. కృష్ణయ్యగౌడ్ తెల్లవారుజాము వరకు అక్కడే ఉన్నాడు. రాత్రి 3 నుంచి 4 గంటల సమయంలో ఆకలికావడంతో ఏదైనా ఆహారం దొరుకుతుందని అమ్మవారి మండపంలోకి వెళ్లాడు. ప్రసాదం లభించకపోవడంతో మండపాన్ని చిందరవందర చేసి విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు 6 బృందాలుగా ఏర్పడి సీసీ ఫుటేజీల ఆధారంగా శుక్రవారం రాత్రి ఫీల్‌ఖానా చౌరస్తా వద్ద నిందితుడిని అరెస్ట్ చేశారు. అంతకుముందు బీజేపీ నాయకురాలు మాధవీలత, సినీనటి కరాటే కళ్యాణి, తెలంగాణ భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణరావు తదితరులు విగ్రహం ఎదుట కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.

సైబర్ నేరగాళ్ల నుంచి తప్పించుకున్నారు..

● చొరవ చూపించిన బ్యాంకు అధికారులను అభినందించిన సీపీ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మనీలాండరింగ్ కేసులని, డిజిటల్ అరెస్ట్ చేశామంటూ అడిక్‌మెట్‌కు చెందిన నవీన్‌కుమార్ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. వారి ఖాతాలో రూ.10.50 లక్షలు జమచేయబోతుండగా బ్యాంకు సిబ్బంది గమనించి నిలువరించారు. మరో ఘటనలో ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో లాభాలు వస్తాయని వారాసిగూడకు చెందిన సుద్దాల శ్రీనివాస్ రూ.9 లక్షలు సైబర్ నేరగాళ్లకు బదిలీ చేసే ప్రయత్నం చేస్తుండగా అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ ఆపారు. ఈ రెండు ఘటనల్లో బ్యాంకు అధికారుల చొరవతో సుమారు రూ.19.50 లక్షలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లకుండా కాపాడగలిగారు. అప్రమత్తంగా ఉండి ఇద్దరు బాధితుల డబ్బు సైబర్ నేరగాళ్ల పరం కాకుండా కాపాడిన బ్యాంకు అధికారులను సీపీ ఆనంద్ అభినందించారు.

ఆంధ్రజ్యోతి Daily CLASSIFIEDS

PLOT FOR SALE

H Srisailam Highway @Kadthal DTCP fully developed Villa Plots Nr. Int'l Airport, Amazon. @14000/- Loans Avil. 9182731506 / 9705588313 AJH>002638

H భువనగిరి - ప్రకృతి శిఖర & వాసవి కాలనీ లేఅవుట్ నందు ప్లాట్లు కలవు. (కలెక్టరేట్ దగ్గరలో) మరియు యాదాద్రి - మల్లాపూర్ - యాద ఋషి లేఅవుట్‌లో ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్ర: 8897103528 AJH>15286

H విజయవాడ హైవేకు అతి సమీపములో రామోజీ ఫిలింసిటీ ఎదురుగా, కవాడి పల్లి రోడ్డు నందు (ఇళ్ల మధ్యలో) HMDA ఓపెన్ ప్లాట్లు కలవు. చ.గ.రూ.26,999/-, బ్యాంక్ లోన్ సౌకర్యం. సంప్ర: 8885575455 AJH>15287

H దసరా స్పెషల్ ఆఫర్ : హై రిటర్న్స్ ఫామ్ ల్యాండ్ ప్లాట్స్ Freeరిసార్ట్‌తో సాగర్ హైవే, RRRకి దగ్గరలో అమ్మకం. ప్లాట్ కొన్నవారికి దసరా గిఫ్ట్ : 10 గ్రాముల గోల్డ్ లేదా దుబాయ్ ట్రిప్ లేదా స్పెషల్ డిస్కౌంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ : 9704735970 AJH>002546

H యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీయందు బ్యాంకు లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రిసార్ట్స్,స్విమ్మింగ్ పూల్, పార్క్ అన్ని వసతులతో.. ఫోన్: 8106340199 AJH>14835

H శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బిబి నగర్ టౌన్, AIMS అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గేటెడ్, అవెన్యూ, స్పాట్ రిజి, బ్యాంకు లోన్ ఫ్రీ సైట్ విజిట్. Ph: 9912357546 AJH>1379

H VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం బెంజిసర్కిల్‌కి 5 కిమీ, బందరు రోడ్డు, సున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్, సంప్ర.78934 21245 AJB-92

H వరంగల్ హైవే ఫేసింగ్ భువనగిరి టౌన్ వివేరా హోటల్ & కలెక్టర్ ఆఫీసుకు అతి చేరువలో వెంటనే ఇల్లు కట్టడానికి అనువైన YTDA&RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. లోన్ సౌకర్యంతో : 9390134029 AJH>002547

CHANGE OF NAME

H I, ERUKALA NAVEEN KUMAR S/o ERUKALA YADAIAH GOUD, R/o: 2-82, Pedda Amberpet, Nr. Gandhinagar Statue, Abdullapurmet (M), R.R.Dist.,T.S. has changed my name as NAVEEN KUMAR GOUD AJH>002639

చెదలు, బొద్దింకలు నివారణ

H చెదలు, బొద్దింకలు నివారణ డోర్స్, విండోస్, కబోర్డ్స్ పౌడర్ రాలుట కొత్త ఇంటికి కెమికల్ ట్రీట్‌మెంట్ చేయబడును. నివారణ పూర్తి గ్యారంటీతో సంప్రదించండి ఫోన్: 9550446581 / 9666566081 AJH>002703

FLAT FOR SALE

H Ready to Occupy New 3BHK Flats for Sale @ MN Reddy Colony, Champapet.Contact : 9849021921 / 9010464646 AJH>98675

H 3BHK Deluxe Flats for Sale. Each Floor 1Flat 1900 sft, 4 floors @shalivahan Nagar, Dilsukhnagar, Position in December 9849000012 / 9030000012 AJH>98673

PEST CONTROL

H A to z building services waterproofing,crack filling with Epoxy, Grouting, pest control, painting,, brick bat Coba water proofing. Ph. 6300500928 AJH>002691

WANTED

H JOB IN VGOLD NAGOLE BRANCH FOR WOMEN Age 30 TO 40

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | A Government of India Undertaking

అసెట్ రికవరీ బ్రాంచ్

#249/3RT, 1వ అంతస్తు, SR నగర్, మెయిన్ రోడ్, హైదరాబాద్-500038.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూలు 8(6)నిబంధనలను చూడగలరు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్‌చేయబడినట్టి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయ/వాస్తవిక స్వాధీనం చేసుకొనబడినట్టి దిగువ వివరించిన స్థిరాస్తి దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) & హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావలసిన దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుటకు, దిగువ తెలిపిన తేదీన "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", "అక్కడ ఏమి ఉంటే అదే" మరియు "ఏది అక్కడ ఉందో అదే" ప్రాతిపదికన విక్రయించబడుతాయని ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలియజేయబడినవి:

1 రుణగ్రహీతలు పేరు మరియు చిరునామా: మెసర్స్ ఎస్కే ఆటో ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్ శ్రీ షేక్ నయీముల్లా, ఇం.నం. 15-1-411/3, షాప్ నం.3, ఫీల్‌ఖానా, బేగంబజార్, హైదరాబాద్- 500012. శ్రీ షేక్ నయీముల్లా, తండ్రి షేక్ మస్తాన్, ఇం.నం. 6-1-140/ఏ, స్ట్రీట్ నం.9, సాయి కిరణ్ అపార్ట్‌మెంట్స్ ప్రక్కన పద్మారావు నగర్, సికింద్రాబాద్- 500025. హామీదారు: శ్రీమతి తబస్సుమ్ ఆరా, భర్త షేక్ నయీముల్లా, ఇం.నం. 6-1-140/ఏ, స్ట్రీట్ నం. 9, సాయి కిరణ్ అపార్ట్‌మెంట్స్ ప్రక్కన పద్మారావు నగర్, సికింద్రాబాద్- 500025.
సదరు స్థిర సెక్యూర్డ్ ఆస్తి విక్రయించి రాబట్టుకొనవలసిన బకాయి మొత్తాలు: 30.09.2024నాటికి రూ.25,71,447.42 మరియు తదుపరి వడ్డీ, వ్యయాలు & ఖర్చులు.
విక్రయించబోయే స్థిర సెక్యూర్డ్ ఆస్తి వివరణ:
శ్రీ షేక్ నయీముల్లాకు చెందిన, తెలంగాణ- 500012, హైదరాబాద్, ఫీల్‌ఖానా వద్ద గల 10.00 చ.గ.లు విస్తీర్ణం భూమి కలిగిన అవిభాజ్య వాటా భూమితో పాటు 140.40 చ.అ.లు విస్తీర్ణం కలిగిన ప్లింత్ ఏరియాతోపాటు మునిసిపల్ నం.15-1-130/1 (ఇం.నం 15-1-130 లోని భాగం) కలిగిన షాప్ ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: నం. 15-1-130 కలిగిన అవరణలో షాప్, దక్షిణం: షాప్ నం. 15-1-130/2 , తూర్పు: ఇంటి నం. 15-1-131, పశ్చిమం: లేన్.
సేల్ డీడ్ నం. 1392/2009 తేది: 03.07.2009 ఎస్ఆర్‌వో దూద్‌బౌలి వద్ద నమోదైనది.
గూగుల్ కోఆర్డినేటర్: 17.378948, 78.473435
రిజర్వు ధర : రూ.10,38,000/- బయానా: రూ.1,03,800/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.10,380/-
తేది: 10-10-2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 8309722997

2 రుణగ్రహీతల పేరు మరియు చిరునామా: 1(ఎ) శ్రీ ధీరావత్ పంతులాల్, ఇం.నం. 33-44 (పాత), 33-82(నూతన), పెదకోట్ల తండా, మిర్యాలగూడ, నల్గొండ, తెలంగాణ- 508207, మరియు శ్రీ ధీరావత్ పంతులాల్, ఫ్లాట్ నం. 303, మూడవ అంతస్తు, శ్రీ ధర్మ శాస్త ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నం. 335 & 225, సర్వే నం. 58, అనుపమ నగర్, కర్మన్‌ఘాట్, సరూర్ నగర్, రంగారెడ్డి జిల్లా- తెలంగాణ 500074. 1(బి) శ్రీమతి ధీరావత్ బుజ్జి ఇం.నం. 33-44 (పాత), 33-82 (నూతన), పెదకోట్ల తండా, మిర్యాలగూడ, నల్గొండ, తెలంగాణ- 508207. మరియు శ్రీమతి ధీరావత్ బుజ్జి, ఫ్లాట్ నం. 303, మూడవ అంతస్తు, శ్రీ ధర్మ శాస్త ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నం. 335 & 225, సర్వే నం. 58, అనుపమ నగర్, కర్మన్‌ఘాట్, సరూర్ నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ- 500074.
సదరు స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకొనవలసిన బకాయి మొత్తాలు: 30.09.2024నాటికి రూ. 60,44,918.10 మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు.
విక్రయించబోయే స్థిర సెక్యూర్డ్ ఆస్తి వివరణ:
రిజర్వు ధర : రూ.63,10,000/- బయానా: రూ.6,31,000/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.63,100/-
తేది: 10-10-2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 8309722997

3 రిజర్వు ధర : రూ.55,91,000/- బయానా: రూ.5,59,100/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.56,000/-
తేది: 10-10-2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 9966423896

4 రిజర్వు ధర : రూ.1,23,30,000/- బయానా: రూ.12,33,000/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.1,23,300/-
తేది: 10-10-2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 8919686432

5 రిజర్వు ధర : రూ.1,03,05,000/- బయానా: రూ.10,30,500/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.1,03,100/-
తేది: 10-10-2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 9966423896

6 రిజర్వు ధర : రూ.4,55,12,000/- బయానా: రూ.45,51,200/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.4,55,200/-
తేది: 10-10-2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 9966423896

7 రిజర్వు ధర : రూ.26,67,000/- బయానా: రూ.2,66,700/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.26,670/-
తేది: 10-10-2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 8919686432

8 రిజర్వు ధర : రూ.60,20,000/- బయానా: రూ.6,02,000/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.60,200/-
తేది: 10-10-2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 8919686432

9 రిజర్వు ధర : రూ.2,50,20,000/- బయానా: రూ.25,02,000/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.2,51,000/-
తేది: 07.10.2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 7044147702

10 రిజర్వు ధర : రూ.51,48,000/- బయానా: రూ.5,14,800/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.51,480/-
తేది: 10-10-2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 8919686432

11 రిజర్వు ధర : రూ.18,22,000/- బయానా: రూ.1,82,200/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.18,300/-
తేది: 10-10-2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 9966423896

12 రిజర్వు ధర : రూ.90,56,000/- బయానా: రూ.9,05,600/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.90,560/-
తేది: 03-10-2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 9540870585

13 రిజర్వు ధర : రూ.1,34,00,000/- బయానా: రూ.13,40,000/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.1,34,000/-
తేది: 10.10.2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 9000047286

14 రిజర్వు ధర : రూ.3,23,00,000/- బయానా: రూ.32,30,000/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.3,23,000/-
తేది: 10.10.2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 9000047286

15 రిజర్వు ధర : రూ.6,84,00,000/- బయానా: రూ.68,40,000/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.6,84,000/-
తేది: 10.10.2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 9000047286

16 రుణగ్రహీత/ తనఖాదారు పేరు మరియు చిరునామా: 1. M/s. DEVS CHEM Tec Private Limited ...
గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.532022, 78.261541
రిజర్వు ధర : రూ.51,72,000/- బయానా: రూ.5,17,200/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.51,720/-
గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.532022, 78.261541
రిజర్వు ధర : రూ. 1,34,56,000/- బయానా: రూ.13,45,600/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.1,34,560/-
ఆస్తి నం.3 : తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరువు టౌన్ మరియు మండలం, స.నం.740, ఇ.నం.4-129 వద్ద గల 711.11 చ.గల విస్తీర్ణం గల ప్లాట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్+ 2 అంతస్తుల ఇల్లు మరియు షాపులు (ఇసి సెర్చ్ ప్రకారం 888.88 చ.గజాలు) కలిగిన ఎస్ఆర్‌ఓ సంగారెడ్డి వద్ద నమోదైన గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నం.2456/2001 తేది: 30.04.2021 ప్రకారం శ్రీ టి.నందీశ్వర్ గౌడ్ తండ్రి టి.వి.మోహన్ గౌడ్ (ఆస్తి యాజమాని)కు చెందిన నివాసిత భవనం మరియు అర్బన్ భూమి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఐబి రోడ్, దక్షిణం: నం.3-326 కలిగిన ఇల్లు, తూర్పు: మసీదు, పశ్చిమం: రోడ్.
గూగుల్ కో-ఆర్డినేట్స్: 17.532022, 78.261541
రిజర్వు ధర : రూ. 3,09,09,000/- బయానా: రూ.30,90,900/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.3,09,090/-
తేది: 08-10-2024 తదుపరి వివరాలకు సంప్రదించగలరు: 9540870585


ఇ-వేలం తేది మరియు సమయం: 29.10.2024న మ.12.00 గం. మరియు సా.5.00 గం.ల మధ్య
(10 నిమిషాలు అపరిమిత ఆటో విస్తరణలతో) ఇ-వేలం వెబ్‌సైట్ : https://ebkray.in

బయానా దాఖలుకు ఆఖరు తేది వేలం సమయం వరకు


మొబైల్ నంబర్ మరియు చెల్లుబాటు గల ఇమెయిల్ ఐడి ఉపయోగించి https://ebkray.in లో నమోదు చేసుకోండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు https://ebkray.in లోని హోమ్‌పేజీలో ఏర్పాటు చేసిన బయ్యర్ మాన్యువల్ డౌన్‌లోడ్ చేసుకోండి. విచారణల కొరకు సంప్రదించు నంబర్ : 8291220220, ఇమెయిల్ ఐడి : support.ebkray@psballiance.com. బిడ్డర్లు వారి బిడ్లను దాఖలు చేసేముందు మరియు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనే ముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన టెండర్ నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ : https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx మరియు www.unionbankofindia.co.in చూడవలసిందిగా సూచించబడుచున్నారు. ఈ బిడ్డింగ్ ప్రాసెస్ ముగిసిన తరువాత సఫలీకృత బిడ్డర్‌కు ఇమెయిల్ ద్వారా తెలియజేయబడును. ఆసక్తి గల బిడ్డరు సంప్రదించగలరు : అధీకృత అధికారులు, 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్‌రోడ్, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ, మొబైల్ నం.: 9849128898/7702398606/9987321173


సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం జరుగుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద ప్రకటనగా కూడా దీనిని పరిగణించగలరు.

ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ శాఖ









మరిన్ని మెహిదీపట్నం జోన్ వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/ST7cNd5లో చదవండి.
Note: Andhrajyothi.com/editions/hyd/set-6 abids, mehadipatnam, charminarలో చూడగలరు.
నోట్: htpps://epaper.andhrajyothy .comలో లాగిన్ అయిన తరువాత క్యూఆర్‌కోడ్‌ని స్కాన్ చేయగలరు.





ఉప్పర్‌పల్లి రోడ్డులో మురుగు పరుగు

రాజేంద్రనగర్, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి) : ఉప్పర్‌పల్లి నుంచి హైదర్‌గూడ 16 షెట్టర్‌లకు వెళ్లే దారిలో ఉన్న రోడ్డులో ప్రతి రోజూ మురుగునీరు పారుతోంది. దీంతో గాంధీనగర్ కాలనీలో నివాసం ఉండే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపుగా నాలుగేళ్లుగా ఇదే సమస్య ఉందని స్థానికులు చెప్తున్నా రు. రెండు ఫంక్షన్ హాళ్ల నుంచి వచ్చే వ్యర్థాలు, మురుగునీరు రోడ్లపై పారుతున్న విషయాన్ని రాజేంద్రనగర్ మున్సిపల్ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వారు వాపోతున్నారు. ఉప్పర్‌పల్లి సామ భూపాల్‌రెడ్డి గార్డెన్, ఎస్‌పీఆర్ గార్డెన్‌ల మీదుగా 16 షెట్టర్‌ల వరకు వెళ్లే దారి పండగల సమయంలో కూడా దుర్గంధభరితంగా ఉంటున్నదని చెప్తున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై మురుగునీరు పారకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు



కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

చిక్కడపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కళాకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్, పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శిఖరం ఆర్ట్ థియేటర్స్, ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం త్యాగరాయగాన సభలో నమోస్తుతే దుర్గే విజయనంది పురస్కారాల ప్రదానం ఘనంగా జరిగింది. కేంద్ర మాజీ మంత్రి ఎస్. వేణుగోపాలాచారితో కలిసి కళాకారులకు పురస్కారాలను బహూకరించి, వారిని సన్మానించారు. కార్యక్రమంలో శిఖరం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.








'ఆహార కల్తీ నివారణకు కఠిన చట్టాలు చేయాలి'

చిక్కడపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):ఆహారకల్తీ నివారణకు కఠిన చట్టాలను చేయాల్సిన అవసరం ఉందని వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి అన్నారు. శుక్రవారం సాయంత్రం గోల్కొండ చౌరస్తాలోని మండలి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులు వస్తువుల కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ పల్లెపాడు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.







ఆంధ్రజ్యోతి ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
గోవిందరావు : 9703618721, రాజ్ కుమార్: 9985921389
కె. అనిల్ కుమార్: 99854 03628

15న దసరా సమ్మేళనం

చాంద్రాయణగుట్ట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): పాతనగర మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 15న దసరా సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు ఆకుల శ్రీరాములు తెలిపారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 15న గౌలిపురా హనుమాన్ నగర్ ఫేజ్-3 ఎస్‌కేవీ బాంకెట్ హాల్‌లో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దసరా సమ్మేళనం కార్యక్రమ కన్వీనర్ డి.ఆర్ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బిట్ల హన్సరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఆకుల శ్రీరాములు తదితరులు

మూసీలో దూకి మహిళ ఆత్మహత్య

బర్కత్‌పుర, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మూసీలోకి దూకి గుర్తుతెలియని మహిళ ఆత్మహత్య చేసుకుంది. కాచిగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చాదర్‌ఘాట్ బ్రిడ్జి వద్ద శుక్రవారం సాయంత్రం సుమారు 45 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని మహిళ మూసీలోకి దూకింది. వాహనదారులు గుర్తించి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. కాచిగూడ పోలీసులు డీఆర్‌ఎఫ్ బృందంతో కలిసి బురదలో కూరుకుపోయిన మహిళా మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఆ మహిళ ఎవరు? ఎందుకు ఆత్మహత్య చేసుకుంది? అన్న వివరాలు తెలియాల్సి ఉన్నదని పోలీసులు తెలిపారు.



మహిళ మృతదేహం





సమావేశంలో మాట్లాడుతున్న వరల్డ్ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు రఘుముద్రి పీటర్

అసభ్యకర పోస్టులు పెడుతున్న ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి

బర్కత్‌పుర అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : దళిత క్రైస్తవ మహిళలు, పాస్టర్ల పై అసభ్యకర పోస్టులు పెడుతూ బ్లాక్‌మెయిల్ చేస్తున్న వెటర్నరీ ఉద్యోగి పై చర్యలు తీసుకోవాలని వరల్డ్ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు రఘుముద్రి పీటర్ డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బాధితురాలు ఎన్ఎస్.ప్రశాంతితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పశు సంవర్ధక శాఖలో ఉద్యోగం చేస్తున్న నీల్ రాజు క్రైస్తవ వ్యతిరేక శక్తులతో కలిసి క్రైస్తవ భక్తుడిగా నటిస్తూ పాస్టర్లు, బిషప్‌లను, దళిత క్రైస్తవ మహిళలను సోషల్ మీడియాలో వీడియోలు పెడుతూ అవమానిస్తున్నాడని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే చొరవ తీసుకుని అతడ్ని అరెస్ట్ చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. నీల్ రాజుపై పోలీసుల కు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని, దీంతో రౌడీషీటర్లతో కలిసి బాధితులపై దాడులు చేస్తూ వేధిస్తున్నా డని ఆరోపించారు. వెంటనే అతడ్ని ఉద్యోగం నుంచి తొలగించాలని, పోలీసులు అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ క్రిస్టియన్ మైనారిటీ మోర్చా నాయకుడు నితిన్ రఘుముద్రి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేవీనవరాత్రులు



రాంబాగ్ దుర్గామాత ఆలయంలో శుక్రవారం జరిగిన చండీ యాగంలో పూజలు చేస్తున్న గంగిడి పుల్లారెడ్డి- నీరజరెడ్డి దంపతులు, కొలన్ జైపాల్‌రెడ్డి దంపతులు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు



హనుమాన్ టేకిడీలోని ఉమా మహేశ్వరి మహాకాళి ఆలయంలో అమ్మవారికి తులసి చెట్టు, జమ్మిచెట్టును సమర్పిస్తున్న ఆలయ చైర్మన్ మహేశ్‌కుమార్ యాదవ్, జే.అశోక్‌కుమార్ యాదవ్, ఆలయ కమిటీ ప్రతినిధులు



బేగంబజార్‌లో జరిగిన పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆల పురుషోత్తమరావు, మాజీ కార్పొరేటర్ ఎం.రామచంద్రరాజు, రామా జాగరణ్ నిర్వాహకులు




సందడిగా 'రంగ్ రాత్రి దాండియా'

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): 'రంగ్ రాత్రి దాండియా' పేరిట నార్సింగిలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం రాత్రి ఆరం ఈవెంట్స్ నిర్వహించిన వేడుకలకు నటి శ్రీముఖి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బతుకమ్మ వేడుకలతో పాటుగా దాండియా, గర్బా కార్యక్రమాలనూ నిర్వహించగా పెద్ద సంఖ్యలో నగరవాసులు హాజర య్యారు. శ్రీముఖి సైతం ఉత్సాహంగా దాండియా, బతుకమ్మ ఆడటం విశేషం.






















ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | గోవిందరావు : 9703618721, రాజ్ కుమార్: 9985921389 కె. అనిల్ కుమార్: 99854 03628







సెక్యూరిటీ గార్డుల ఆధ్వర్యంలో ఆయుధ పూజ

రాజేంద్రనగర్, అక్టోబరు11 (ఆంధ్రజ్యోతి) : రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం సెక్యూరిటీ గార్డుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా నూత నంగా వర్శిటీ కి సెక్యూరిటీ ఆఫీసర్‌గా నియమితులైన డాక్టర్ హుస్సేన్ ను సన్మానించారు. కార్యక్రమంలో వర్శిటీ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ యాదవ్, అమృత్‌రెడ్డి, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ నజీర్, యాదగిరి, సెక్యూరిటీ గార్డుల సంఘం అధ్యక్షుడు డి.సన్నీ, వై.నరసింహ, ఎస్.రాము, ఎం.బాలయ్య, ఎం.హరికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.


సెక్యూరిటీ ఆఫీసర్‌గా నియమితులైన డాక్టర్ హుస్సేన్‌ను సన్మానిస్తున్న సెక్యూరిటీ గార్డులు

వీసా గడువు ముగిసినా నగరంలోనే తిష్ట

- నైజీరియా దేశస్తురాలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

రాజేంద్రనగర్, అక్టోబరు11 (ఆంధ్రజ్యోతి): బండ్ల గూడ మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలోని సన్‌సిటీ పీ అండ్ టీ కాలనీలో శుక్రవారం ఉదయం రాజేంద్రనగర్ పోలీసులు తనిఖీలు చేశారు. కాలనీలో ఉంటు న్న నైజీరి యన్ల ఇళ్లలో క్షుణ్ణంగా తనిఖీ చేసిన పోలీసులు.. వీసా గడు వు ముగిసినా ఆ దేశ మహిళ ఇక్కడే ఉంటున్నదని గుర్తించారు. ఆమెను అదుపులోకి తీసుకుని రెస్క్యూ హోమ్‌కు తరలించారు. తదుపరి వి చారణ నిమిత్తం ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు సమాచారం అంద జేశామని రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు.




కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, జి.బాబూరావు తదితరులు

శివాలయానికి దారి తెరిపించండి

- కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వినతి

రాజేంద్రనగర్, అక్టోబరు11 (ఆంధ్రజ్యోతి) : శివరాంపల్లిలోని స్వామి వివేకానందనగర్ కాలనీని ఆనుకుని ఉన్న శివాలయానికి వెళ్లకుండా దారి మూసివేశారని, ఆ దారిని తెరిపించడానికి సహ కరించాలని కేంద్ర హోంశాఖసహాయ మంత్రి బండి సంజయ్‌కు స్థానికు లు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు వారు శుక్రవారం బీజేపీ నాయ కులతో పాటు కరీంనగర్‌లో మంత్రి ని కలిసి వినతి పత్రం అందజే శారు. అనంతరం బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, రాజేం ద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు జి.బాబూరావు మాట్లాడుతూ, వివే కానంద కాలనీని ఆనుకుని ఉన్న శివాలయానికి వెళ్లడానికి గతంలో దారి ఉండేదని, ఆ దారిని మూసి వేస్తూ ఉద్యాన కళాశాల అధికారు లు గోడను కట్టారన్నారు. అక్కడ ఒక గేటు పెట్టి భక్తులకు శివాల యానికి వెళ్లడానికి వీలు కల్పించా లని బండి సంజయ్‌ను కలిసి వి జ్ఞప్తి చేశామన్నారు. తమ వినతికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఉద్యాన విశ్వవిద్యాలయం అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారని తెలిపారు. బండి సంజయ్‌ను కలిసిన వారిలో అనిత, శ్రీనివాస్, రంగ రజనీకాంత్, తనజీ బలీందర్ తదితరులు ఉన్నారు.
















ఆంధ్రజ్యోతి ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
గోవిందరావు : 9703618721, రాజ్ కుమార్: 9985921389
కె. అనిల్ కుమార్: 99854 03628



సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాలకు అందించాలి

చాంద్రాయణగుట్ట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా సుల్తాన్‌షాహీ లోని జగదాంబ ఆలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ ప్రవచనకారుడు డాక్టర్ కాకునూరి సూర్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాలకు అందించా ల్సిన బాధ్యత ప్రతి ఒక్క రిపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ ఛైర్మన్ రాకేశ్ తివారీ ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, 108 మంది మహిళలచేత సామూహిక కుంకుమార్చన, అన్నదానం నిర్వహించారు.



ఘనంగా భాగ్యలక్ష్మి అమ్మవారి పల్లకీ సేవ



చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారిని పల్లకీలో ఊరేగిస్తున్న భక్తులు

చార్మినార్ అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): దసరా శరన్న నవరాత్రులో భాగంగా శుక్రవారం చారిత్రాత్మక చార్మినార్ భాగ్యలక్ష్మి ఆల అమ్మ వారి పల్లకీ సేవ భక్తి ప్రపత్తులతో ఘనం గా నిర్వహించారు, శుక్రవా రం భాగ్యలక్ష్మి ఆలయం నుంచి ప్రారంభమైన పల్లకీ సేవ చౌక్ మైదాన్, పంజెష, గుల్జర్ హౌస్, ఘన్సీ బజార్, హైకోర్టు, మదీనా గుండా తిరిగి భాగ్యలక్ష్మి ఆలయానికి చేరుకుంది, ఈ సందర్భంగా పలువురు భక్తుల వివిధ దేవతా మూర్తుల వేషధారణ ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయ నిర్వాహ కులు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. చార్మినార్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.






























కార్యక్రమంలో పాల్గొన్న స్వయక్ సేవక్‌లకు స్వాగతం పలుకుతున్న మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లిలో ఆర్ఎస్ఎస్ విజయదశమి పథ సంచలన్

రాజేంద్రనగర్, అక్టోబరు11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చార్మినార్ బాగ్ ఆధ్వర్యంలో శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో పథ సంచలన్ కార్యక్రమం నిర్వహించారు. విజయదశమి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శివ కుమార్ గుప్తా, లింగం సుధాకర్ పాల్గొన్నారు. ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్‌లకు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పూలతో స్వాగతం పలి కారు. అనంతరం మైలార్‌దేవ్‌పల్లి పయనీర్ కాన్సెప్ట్ హైస్కూల్ ఆవరణలో స మావేశం నిర్వహించారు. కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, దేశ భక్తిలో ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్‌లది గొప్ప పాత్ర అన్నారు.



ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
గోవిందరావు : 9703618721, రాజ్ కుమార్: 9985921389
కె. అనిల్ కుమార్: 99854 03628

దేవర 2లో రణ్‌బీర్, రణ్‌వీర్?




ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవర' చిత్రం ఇటీవలే విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఘన విజయం అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి కొనసాగింపుగా రాబోతున్న 'దేవర 2' చిత్రం గురించి పలు ఆసక్తికర విషయాలను కొరటాల శివ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'దేవర' చిత్రంలో విలన్ పాత్రలో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్, కథానాయికగా జాన్వీకపూర్ నటించారు. వీరితో పాటు రెండో భాగంలో మరికొందరు బాలీవుడ్ తారలు భాగమవనున్నారని ఆయన చెప్పారు. 'దేవర 2'లో కొన్ని అతిథి పాత్రలు ఉన్నాయి. అవి కథలో చాలా కీలకంగా ఉంటాయి. రణ్‌వీర్‌సింగ్, రణ్‌బీర్‌కపూర్ లాంటి బాలీవుడ్ స్టార్స్ ఆ పాత్రల్లో నటిస్తే బాగుంటుందని నాకు అనిపిస్తోంది. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. జరుగుతుందో లేదో తెలియదు కాబట్టి ఇప్పుడే దీని గురించి నేను ఎక్కువ మాట్లాడ కూడదు. కొంతమంది తెలుగు, తమిళ హీరోలు అయినా ఆ పాత్రలు పోషిస్తే బావుంటుంది. వారి పేర్లు చెబితే ఇప్పటి నుంచే ఊహాగానాలు మొదలవుతాయి కాబట్టి చెప్పడం లేదు. త్వరలోనే వివరాలు ప్రకటిస్తాం' అన్నారు.



వశిష్ట దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' సెట్స్‌లో సందడి నెలకొంది. శుక్రవారం వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి ఈ మూవీ సెట్స్‌కు వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో కలసి వెంకటేశ్, అనిల్ రావిపూడి, మీనాక్షీ చౌదరి, ఐశ్వర్య రాజేశ్ దిగిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి.

రాజకీయాల్లోకి సాయాజీ షిండే



వెండితెరపై విలన్, కమెడియన్ పాత్రల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠా నటుడు సాయాజీషిండే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. శుక్రవారం ఆయన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ)లో చేరారు. అజిత్‌పవార్ స్వయంగా కండువా కప్పి సాయాజీ షిండేను పార్టీలోకి ఆహ్వానించారు. అజిత్‌పవార్ పనితీరు నచ్చి ఎన్సీపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు షిండే తెలిపారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీపీ తరపున ప్రచారం చేయడంతో పాటు సాయాజీ షిండే ఎమ్మెల్యేగా బరిలో నిలవనున్నారని సమాచారం.

రేసర్‌గా నిఖిల్



సుధీర్ వర్మ దర్శకత్వంలో నిఖిల్ సిద్ధార్థ్, రుక్మిణీ వసంత్ జంటగా నటిస్తున్న చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ నిర్మిస్తునారు. శుక్రవారం ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో నిఖిల్ రిషి అనే పాత్రలో రేసర్‌గా కనిపించనున్నారు. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. హర్ష చెముడు, దివ్యాంశ కౌశిక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎడిటర్: నవీన్ నూలి, సినిమాటోగ్రఫీ: రిచర్డ్ ప్రసాద్.

మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నా




బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్‌ను కథానాయిక రష్మిక మందన్న పొగడ్తలతో ముంచెత్తారు. శుక్రవారం అలియా నటించిన 'జిగ్రా' చిత్రం విడుదలైంది. ప్రత్యేక ప్రదర్శనకు రష్మిక హాజరయ్యారు. ఈ నేపథ్యంలో అలియా కథల ఎంపిక అద్భుతంగా ఉందని ఇన్‌స్టాగ్రామ్‌లో రష్మిక మెచ్చుకున్నారు. 'అలియా నువ్వు మాకు దొరకడం ఓ వరం. నటిగా నీలోని ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నాను. విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్నందుకు ధన్యవాదాలు. ఇలానే మరెన్నో గొప్ప చిత్రాల్లో ప్రేక్షకులను అలరించాలి' అని ఆకాంక్షించారు.

గొప్ప చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుంది



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మీనాక్షీ చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. ఈ నెల 31 సినిమా విడుదలవుతోంది. శుక్రవారం ఈ చిత్ర దర్శకుడు, నిర్మాత మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ "త్వరలోనే సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నాం. సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది. ఈ మధ్య కాలంలో తెరకెక్కిన గొప్ప చిత్రాలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. విజయంపై పూర్తి ధీమాతో ఉన్నాం" అని చెప్పారు. "ఇది 1980-90ల కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని రాసుకున్న కల్పిత కథ. ఇప్పటి దాకా నేను తీసిన సినిమాల్లో ఇది ప్రత్యేక చిత్రంగా నిలుస్తుంది. సినిమా సాంకేతికంగా ఉన్నతంగా ఉంటుంది" అని దర్శకుడు వెంకీ అట్లూరి చెప్పారు.













people MEDIA FACTORY
CHITRALAYAM
DONEPUDI CHAKRAPANI
PRESENTS
మన కుటుంబం మొత్తం 'విశ్వం'
చిత్రం చూస్తూ కడుపుబ్బా నవ్వుతూ సంతోషంగా
"దసరా" పండగ చేసుకుందాం
ALL INDIA
RELEASE BY
SRI TIRUMALA TIRUPATI VENKATESWARA FILMS
MACHO STAR
GOPICHAND
IN
విశ్వం
A SREENU VAITLA FILM
T G VISHWA PRASAD VENU DONEPUDI
VIVEK KUCHIBHOTLA KONDAL JINNA KRITHI PRASAD K.V. GUHAN
CHAITAN BHARADWAJ GOPI MOHAN BHANU - NANDU PRAVEEN VARMA AMAR REDDY KUDUMULA KIRAN KUMAR MANNE
RAVI VERMA KOLLI SUJITH KUMAR ADITYA CHEMBOLU KONGARAPI RAMBABU VAMSI SHEKAR
TIPS
TELUGU


18 న విడుదల
విజయదశమి శుభాకాంక్షలతో
A PRAVEEN JETTI Film
కల్లకాంపౌండ్
-1995-
STORY, SCREENPLAY, DIRECTION
PRAVEEN JETTI
Smt HARIKA JETTI, BURRA MALLESH GOUD (BOTTU), Smt PITLA VIJAYA LAKSHMI
DOP ARE SANDEEP MUSIC SAI SRINIVAS EDITING PANDU
DANCE KARIA NANDA, MAHESH FIGHTS VIOLENT VELU
SUCHIN CINEMAS LLP


A FILM BY KALYAN CHAKRAVARTHY
దసరా శుభాకాంక్షలు
FROM TEAM REWIND
IN THEATERS OCTOBER 18
రివైండ్
SCREENPLAY, DIALOGUES, PRODUCER & DIRECTOR KALYAN CHAKRAVARTHY
MUSIC ASHIRVAD DOP SHIVARAM CHARAN ACTION DIRECTOR NATRAJ CHOREOGRAPHY RAJ KRISHNA STORY BHARAT CHOUDARY
LYRICS RAVI VARMA AKULA EDITOR THUSHARA PALA SFX ETHIRAJ FINAL MIX RAMA NAIDU STUDIOS DI RAJU REDDY PRO MADHU


DARK HISTORY LEADS TO DEADLY MYSTERY
OCT 18TH RELEASING IN THEATERS
దసరా శుభాకాంక్షలు
వీక్షణం
THE OBSERVER IS OBSERVED
ADITYA


SUBISHI ENTERTAINMENTS
ASIAN SURESH
దసరా శుభాకాంక్షలు
లగ్గం
THE CRAZIEST WEDDING EVER
WRITTEN & DIRECTED BY RAMESH CHEPPALA
PRODUCED BY VENUGOPAL REDDY
WORLDWIDE RELEASE OCTOBER 25 IN THEATERS
MN BAL REDDY
MANISHARMA
CHARAN ARJUN
BONTHALA NAGESWARA REDDY
KRISHNA ARTS
G. KRISHNNA
SRIDHAR
AJAY SIVA SANKAR
VIVAREDDY POSTERS
ADITYA MUSIC


SMT CHINTA VARALAXMI PRESENTS
KA PRODUCTIONS
దసరా శుభాకాంక్షలు
SCAN THE QR CODE TO WATCH TEASER
KIRAN ABBAVARAM
క


SVM SRI VEDAKSHARA MOVIES
విజయ దశమి శుభాకాంక్షలు
RANGAPURAM RAGHAVENDRA MURALI KRISHNA CHINTALAPATI PRESENTS
COMING SOON
శ్రీ శ్రీ శ్రీ రాజావారు
WRITTEN & DIRECTED BY VEGESNA SATISH
PRODUCED BY CHINTHAPALLI RAMARAO (RE)


దసరా శుభాకాంక్షలు
హంతకుడు
THE DESTROYER
STORY - SCREENPLAY - DIALOGUES - DIRECTION
RAJ THALLURI
DR. LAKSHMANA RAO DIKKALA DR. PRAVEEN REDDY


GUNA HANDMADE FILMS
SMT. RAGINI GUNA PRESENTS
EARLY 2025
యుఫోరియా
euphoria
A GUNASEKHAR FILM
SCAN FOR GLIMPSE
దసరా శుభాకాంక్షలు
PRODUCED BY NEELIMA GUNA
KAALA BHAIRAVA PRAVEEN K POTHAN

దమ్ముంటే.. 'మూసీ దర్బార్' పెట్టాలి

- నిర్వాసితులతో మాట్లాడి.. ఒప్పించాలి
- డీపీఆర్ లేకుండా ఇళ్ల కూల్చివేతలా..?
- మీడియాతో కిషన్ రెడ్డి చిట్‌చాట్



హైదరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే మూసీ నిర్వాసితులతో దర్బార్ నిర్వహించి.. వారిని తరలించేందుకు ఒప్పించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సవాల్ చేశారు. నిర్వాసితులతో సీఎం సమావేశం నిర్వహిస్తే, చర్చించేందుకు తాను కూడా వస్తానని అన్నారు. మూసీ సుందరీకరణ వెనక రేవంత్ ప్లాన్ వేరే ఉందని విమర్శించారు. మూసీ సుందరీకరణకు సంబంధించి సమగ్ర కార్యాచరణ వెల్లడించకుండా, పేదల ఇళ్లను కూల్చివేయడం సరికాదన్నారు. 'ఈ ప్రాజెక్టుకు నిధు లెక్కడివి..? పనులు ఎలా చేస్తారు..? హైదరాబాద్ మురుగునీటి వ్యవస్థకు పరిష్కారం ఎలా..?' వంటివి చెప్పకుండా పేదల ఇళ్లను కూల్చితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. చెరువులు, నాలాల పరిరక్షణే హైడ్రా లక్ష్యమైతే.. పేదల ఇళ్లను కూల్చివేసే ముందు మూసీ మధ్యలో కట్టిన ఎంజీ బస్ స్టేషన్, మెట్రో స్టేషన్‌ను కూల్చివేయాలని సవాల్ చేశారు.

రేషన్ బియ్యం అక్రమార్కులకు చెక్

- వారి నుంచి రూ. 35 కోట్ల ఆస్తుల జప్తు!

ప్రజాపంపిణీ వ్యవస్థ(పీడీఎస్)లో పంపిణీ చేసే బియ్యాన్ని నల్లబజారుకు తరలించిన అక్రమార్కులపై రాష్ట్ర పౌరసరఫరాలశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్-టాస్క్‌ఫోర్స్ అధికారులు ఉక్కుపాదం మోపారు. గడిచిన తొమ్మిది నెలల వ్యవధిలో రూ. 35 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేశారు. గత ఐదేళ్లలో నమోదైన కేసులు, జప్తు చేసిన ఆస్తులు, ఈ ఏడాది జనవరి నుంచి చేసిన దాడులు, తనిఖీలు, కేసుల వివరాలపై రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్.. రాష్ట్ర ప్రభుత్వానికి ఓ నివేదిక ఇచ్చారు. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు నెలాఖరు వరకు రాష్ట్రవ్యాప్తంగా 6(ఏ) కేసులు 333, 291 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. 45 వేల క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. ఈ బియ్యం విలువ రూ. 12.25 కోట్లు కావడం గమనార్హం. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న 271 వాహనాలతోపాటు... రూ. 27 లక్షల విలువైన 29 వేల కిలో లీటర్ల డీజిల్ కూడా జప్తు చేశారు. అదే క్రమంలో మరో రూ. 27 లక్షల విలువైన 900 క్వింటాళ్ల గోధుమలు జప్తు చేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. గడిచిన తొమ్మిది నెలల కాలంలో కేసులు, దాడుల పురోగతి గణనీయంగా పెరిగినట్లు చౌహాన్ పేర్కొన్నారు.

20న రైతునేస్తం పురస్కారాల ప్రదానం

అమరావతి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరిస్తున్న 20 మంది రైతులకు పద్మశ్రీ ఐవీ సుబ్బారావు రైతునేస్తం-2024 పురస్కారాలను ఈ నెల 20న కృష్ణా జిల్లా ఆత్కూరులోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ప్రదానం చేయనున్నట్లు రైతునేస్తం ఎడిటర్ పద్మశ్రీ యడ్లపల్లి వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. రైతునేస్తం 20వ వార్షికోత్సవం సందర్భంగా రైతునేస్తం, ముప్పవరపు ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని, పురస్కారాలు ప్రదానం చేస్తారన్నారు. ఏపీ రైతు సాధికార సంస్థకు జీవిత సాఫల్య పురస్కారం, హైదరాబాద్ అల్వాల్‌కు చెందిన పద్మశ్రీ చింతల వెంకటరెడ్డికి కృషి రత్న బిరుదు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. రైతునేస్తం పురస్కారాలకు ఏపీ, తెలంగాణకు చెందిన చెరువు భానుజ(అనంతపురం), గుడివాడ నాగరత్నంనాయుడు(తారామతిపేట), మరిడి సత్యనారాయణ (మురమండ), మీసాల రామకృష్ణ(నంది వెలుగు), జిల్లా జ్యోతిరెడ్డి(రామకృష్ణాపురం), ఎన్ చందూల్‌కుమార్‌రెడ్డి (కూర్మాయి), పెంకి గౌరీశ్వరరావు(కొప్పర కొత్తవలస), కొసిరెడ్డి వెంకట రమణారెడ్డి(కారువంగ), బొమ్మిశెట్టి భానుమతి(కొత్తపల్లి), పరిమి సత్యనారాయణ(వెల్లమిల్లి), బి.ప్రసాదరెడ్డి(ఉద్దమర్రి), దొప్పలపూడి శివనాగమల్లేశ్వరరావు(గణపవరం), బోయ శ్రీను(చిన్నతంద్రపాడు), వి.అభిషేకం(కల్లూరు), ఐ.రంగప్రసాద్(జూపల్లి), గోగినేని కోటేశ్వరరావు(మాదల), చెరుకూరి రామారావు(కోయచెలక), సుంకర సత్తిరాజు(బయ్యెన్నగూడెం), బొమ్మిశెట్టి శ్రీనివాసరావు(కోనాయిగూడెం), పి.శరత్‌బాబు(బొబ్బేపల్లి)లను ఎంపిక చేసినట్టు చెప్పారు.

తూప్రాన్ లిఫ్టు ఇరిగేషన్‌కు గద్దర్ పేరు

తూప్రాన్, అక్టోబరు 11: దివంగత ఉద్యమనేత, ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు మరో గౌరవం దక్కింది. మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ శివారులోని హల్దీవాగు లిఫ్ట్ ఇరిగేషన్‌కు... 'గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్'గా నామకరణం చేశారు. ఆయన స్వగ్రామమైన తూప్రాన్‌లోని పెద్ద చెరువు... 1986 నుంచి 2016 వరకు దాదాపు మూడు దశాబ్దాల పాటు నిండలేదు. 'మై విలేజ్ ఆఫ్టర్ 60 ఇయర్స్' పుస్తక రచన కోసం గతంలో ఆయన ఇక్కడ పర్యటించారు. ఆ సమయంలో పెద్దచెరువు నిండటం లేదని పలువురు గద్దర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని హల్దీవాగు నుంచి లిఫ్ట్ ఏర్పాటు కోసం రూ. 3.61 కోట్లు మంజూరు చేయించారు. అయితే, పెద్దచెరువు పంప్‌హౌస్‌కు గద్దర్ పేరు పెట్టాలని తూప్రాన్ మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ మామిండ్ల జ్యోతికృష్ణ ఆధ్వర్యంలో ఇటీవల తీర్మానం చేశారు. ఈ మేరకు శుక్రవారం దానికి 'గద్దర్ లిఫ్టు ఇరిగేషన్ పంప్‌హౌస్'గా నామకరణం చేశారు.

తెలంగాణకు కేంద్రం మొండిచేయి: హరీశ్‌రావు

హైదరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గోదావరి పుష్కరాలకు నిధులు ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మొండిచేయి చూపిందని మాజీమంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. పుష్కరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు రూ.100కోట్లు ఇచ్చి తెలంగాణకు మాత్రం గుండుసున్నా చుట్టారని ఆయన ఎక్స్ వేదికగా ఆరోపించారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా, ఒక్క రూపాయి కూడా సాధించలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిధులను రాబట్టడంలో బీజేపీ, కాంగ్రెస్ పూర్తిగా విఫలమయ్యాయన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీలు ఉంటే, తెలంగాణకు అన్యాయం జరిగేది కాదన్నారు. కేంద్ర బడ్జెట్లోనూ రాష్ట్రానికి సున్నా కేటాయింపులు చేసిన కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు అడిషనల్ గ్రాంట్ కింద రూ.15,000 కోట్లు ఇచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చారని బాధలేదని, తెలంగాణకు అన్యాయం జరుగుతోందనేదే తమ ఆవేదన అని తెలిపారు.

గూడ్సును ఢీకొన్న బాగమతి ఎక్స్‌ప్రెస్ రైలు

- 2 బోగీలు దగ్ధం...పట్టాలు తప్పిన మరో 10
- 20 మందికి తీవ్రగాయాలు.. ఆసుపత్రికి తరలింపు



గూడ్సును ఢీకొన్న బాగ్మతి రైలు

చెన్నై, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా కవరైపేట రైల్వేస్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి 8.30 గంటల సమయంలో ఘోర రైలు ప్రమాదం సంభవించింది. రైల్వేస్టేషన్‌లో లూప్‌లైన్‌లో ఆగివున్న గూడ్సు రైలును మైసూరు నుంచి దర్భంగాకు వెళ్తున్న బాగమతి ఎక్స్‌ప్రెస్ వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఎక్స్‌ప్రెస్ రైలుకు చెందిన రెండు ఏసీ బోగీల్లో మంటలు చెలరేగాయి. మరో 10 బోగీలు పట్టాలు తప్పాయి. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కర్నాటకలోని మైసూరు నుంచి బిహార్‌లోని దర్భంగాకు శుక్రవారం ఉదయం 10.30 గంటలకు బాగమతి ఎక్స్‌ప్రెస్ రైలు బయలుదేరింది. ఆ రైలు జోలార్‌పేట, అరక్కోణం, పెరంబూరు మీదుగా గుమ్మిడిపూండి మార్గంలో రాత్రి 8.30 గంటల ప్రాంతంలో కవరైపేట రైల్వేస్టేషన్ వద్ద 90 కి.మీల వేగంతో ప్రయాణిస్తోంది. అయితే.. కవరైపేట వద్ద మెయిన్‌లైన్‌లో ప్రయాణించేందుకు సిగ్నల్ ఇచ్చారు. కానీ, అనూహ్యంగా భారీ శబ్దం చేస్తూ.. లూప్‌లైన్‌లోకి వెళ్లిపోయి.. అక్కడ ఆగి ఉన్న గూడ్సు రైలును వెనుక నుంచి ఢీకొంది. ఈ ఘటనలో బాగమతి ఎక్స్‌ప్రెస్ 12 బోగీల పట్టాలు తప్పాయి. రెండు ఏసీ బోగీల్లో మంటలు చెలరేగాయి. అయితే.. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని, 20 మందికి పైగా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారని రైల్వే అధికారులు తెలిపారు. ప్రమాదం గురించి తెలియగానే రైల్వే భద్రతా విభాగం అధికారులు, తిరువళ్లూరు జిల్లా కలెక్టర్ ప్రభుశంకర్, మంత్రి ఎస్ఎం నాజర్ ఇతర అధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలను పరిశీలించారు

దసరా వచ్చిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా!

- ప్రజలకు గవర్నర్, సీఎం, మంత్రుల దసరా శుభాకాంక్షలు
- తెలంగాణకు నిత్య విజయాలు కలగాలి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాష్ట్ర ప్రజలకు దుర్గామాత అనుగ్రహం ఉండాలి : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ వచ్చేసింది.. దసరా సరదాలకు ఊరూవాడ సిద్ధమయ్యాయి. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గామాత అనుగ్రహం రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని గవర్నర్ ఆకాంక్షించారు. తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలిచే దసరా పండుగ సందర్భంగా రాష్ట్రానికి నిత్య విజయాలు కలగాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్మాత దయతో తెలంగాణ అగ్రస్థానంలో కొనసాగాలని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. దసరా వేడుకల కోసం సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లికి వెళుతున్నారు. ప్రతీ ఏటా స్వగ్రామంలో దసరా వేడుకలు జరుపుకోవడం ఆయనకు అలవాటు. అయితే, ఈసారి ముఖ్యమంత్రి హోదాలో సొంతూరికి వెళ్లి పండుగ చేసుకోబోతున్నారు. ఇక, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో సీఎం ఆదివారం పర్యటిస్తారు.



ముఖ్యమంత్రి సహాయనిధికి ప్రకటించిన రూ.24.17లక్షల విరాళానికి సంబంధించిన చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి శుక్రవారం అందజేస్తున్న ది హైదరాబాద్ జింఖానా చైర్మన్ రమేశ్‌బాబు, కార్యదర్శి సత్యనారాయణ


-హైదరాబాద్, ఆంధ్రజ్యోతి

అణ్వాయుధ వ్యతిరేక పోరుకు నోబెల్!

జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంక్యోను వరించిన 2024-నోబెల్ శాంతి పురస్కారం

హిరోషిమా-నాగసాకి బాధితుల పక్షాన సంస్థ పోరు

ఓస్లో, అక్టోబరు 11: "అణ్వస్త్రాలు కాదు.. ప్రజలకు అన్నవస్త్రాలు కావాలి" అంటూ అణ్వాయుధాలకు వ్యతిరేకంగా పోరు సల్పుతున్న జపాన్‌కు చెందిన 'నిహాన్ హిడాంక్యో' సంస్థను ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి పురస్కారం వరించింది. అమెరికా జరిపిన అణుబాంబు దాడులతో అతలాకుతలమైన హిరోషిమా, నాగసాకి బాధితుల పక్షాన 'నిహాన్ హిడాంక్యో' పోరాడుతోంది. అంతే కాదు, ప్రపంచ దేశాలు అణ్వాయుధ వినియోగానికి దూరంగా ఉండాలంటూ ఉద్యమాలు సైతం నిర్మించింది. హిరోషిమా, నాగసాకిలో అణుబాంబు దాడుల కారణంగా జీవచ్ఛవాలుగా మారి బతుకులీడుస్తున్న వందల మంది బాధితుల జీవితగాథలను ప్రపంచానికి వివరిస్తూ.. ప్రజలకు కావాల్సింది అణుయుద్ధాలు కాదని, అన్నవస్త్రాలేనని 'నిహాన్ హిడాంక్యో' చాటి చెబుతోంది. ఈ సంస్థ చేస్తున్న కృషిని గుర్తిస్తూ నోబెల్ కమిటీ శుక్రవారం 2024-శాంతి పురస్కారాన్ని 'నిహాన్ హిడాంక్యో'కు ప్రదానం చేసింది. ఈ సందర్భంగా నార్వేజియన్ నోబెల్ కమిటీ చైర్మన్ జార్గెన్ వాట్నే మాట్లాడుతూ.. "అణ్వాయుధాల వినియోగాన్ని నిషేధించాలన్న డిమాండ్‌తో ఈ సంస్థ తీవ్రస్థాయిలో పోరాడుతోంది అందుకే శాంతి పురస్కారాన్ని అందిస్తున్నాం. అణ్వాయుధ వినియోగ నిషేధంపై ఒతిడి కూడా పెరుగుతోంది" అని తెలిపారు. "ఆనాడు ప్రాణాలతో బయటపడిన బాధితలందరూ.. శారీరకంగా ఇబ్బందులు పడుతున్నారు. మానసికంగా వారిని ఆనాటి జ్ఞాపకాలు వెంటాడుతూనే ఉన్నాయి. అయినప్పటికీ శాంతి కోసం వారెంతో ఆశతో తమ అనుభవాలను పంచుకుంటున్నారు. అందుకే వారిని శాంతి పురస్కారంతో గౌరవిస్తున్నాం" అని కమిటీ సభ్యుడు వాట్నే ఫ్రిడ్నెస్ వ్యాఖ్యానించారు. శాంతి పురస్కార ప్రకటన చేస్తున్న సమయంలో సిటీ హాల్‌లో ఉన్న హిడాంక్యో సంస్థ హిరోషిమా శాఖ చైర్‌పర్సన్ టొమొయుకి మిమాకి.. ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. జలజలా రాలుతున్న కన్నీటి నడుమ.. "ఇది నిజమా? నమ్మలేకున్నా!!" అని బిగ్గరగా అరిచారు.



మంచి సందేశం: ఈయూ

హిడాంక్యో సంస్థకు నోబెల్ శాంతి పురస్కారం అందించడాన్ని యూరోపియన్ యూనియన్(ఈయూ) కమిషన్ అధ్యక్షుడు ఉర్సులా వాండెర్ లేయెన్ స్వాగతించారు. ఇది మంచి సందేశమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను అణుయుద్ధం నుంచి రక్షించుకునే అతి పెద్ద బాధ్యత కళ్ల ముందే కనిపిస్తోందని తెలిపారు.

గతంలోనూ..

గతంలో కూడా అణ్వాయుధాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సంస్థలకు నోబెల్ శాంతి పురస్కారాలు లభించాయి. అణ్వాయుధాలను నిర్మూలించే అంతర్జాతీయ ప్రచార సంస్థకు 2017లో, అంతర్జాతీయ రాజకీయాల్లో అణ్వాయుధాల అంశాన్ని పూర్తిగా తీసేయాలన్న డిమాండ్‌తో జోసెఫ్ రాట్‌బ్లాట్, పుగ్వాష్ సదస్సులకు 1995లో శాంతి పురస్కారాలు దక్కాయి. కాగా, ఈ సంవత్సరం మధ్యప్రాచ్యం, ఉక్రెయిన్, సూడాన్‌లలో నెలకొన్న యుద్ధాల నేపథ్యంలో 'నిహాన్ హిడాంక్యో' సంస్థకు శాంతి పురస్కారం అందించారు.

ఇదీ..'శాంతి విల్లు'

నోబెల్ శాంతి పురస్కారాన్ని ఎవరికి అందించాలన్న విషయంపై ఆల్ఫ్రెడ్ నోబెల్ ఆనాడే విల్లురాసి పెట్టారు. దేశాల మధ్య సౌభ్రాతృత్వం కోసం, స్టాండింగ్ ఆర్మీలను తగ్గించడం, లేదా రద్దు చేయడం కోసం కృషి చేసేవారికి ఇవ్వాలని పేర్కొన్నారు. అదేవిధంగా శాంతిని ప్రోత్సహించేవారికి ఈ పురస్కారాన్ని అందించాలని స్పష్టం చేశారు. నోబెల్ పురస్కారం అందుకున్న వ్యక్తులు లేదా సంస్థలకు రూ.8.92 కోట్ల(11 మిలియన్ స్వీడిష్ క్రొనార్లు) నగదును అందిస్తారు. ఇక, ఇతర నోబెల్ అవార్డుల విజేతలను స్టాక్‌హోమ్‌లో ఎంపిక చేయడంతోపాటు అక్కడే ప్రకటిస్తారు. కానీ, శాంతి పురస్కార గ్రహీతల ఎంపిక, ప్రకటన మాత్రం భిన్నంగా ఉంటుంది. ఈ పురస్కారం అందించేందుకు ఐదుగురు సభ్యుల నార్వేజియన్ కమిటీ ఉంటుంది. ఈ కమిటీ ఓస్లోలో భేటీ అయి పురస్కార గ్రహీతను అనేక వడపోతల తర్వాత ఎంపిక చేస్తుంది. ఇదిలావుంటే.. ఈ ఏడాది నోబెల్ పురస్కారాల కార్యక్రమం సోమవారంతో ముగియనుంది. ఆ రోజు అర్థశాస్త్రంలో కృషి సల్పిన వారిని పురస్కారాలకు ఎంపిక చేయనున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యం

పథకాలు, యువతను ఆకట్టుకునేలా ప్రచారం

ఓటర్ల నమోదు ప్రక్రియను వెంటనే చేపట్టాలి

నెలాఖరులోగా అభ్యర్థి ఎంపిక: సీఎం రేవంత్

హైదరాబాద్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యం కావాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి అవకాశం ఇవ్వొద్దని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. నెలాఖరులోగా అభ్యర్థి ఎంపిక ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, యువతను ఆకట్టుకునేలా ప్రచారం చేయాలన్నారు. టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికపై శుక్రవారం జూమ్ సమావేశంలో సీఎం మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, పలు నియామకాల గురించి వివరించిన సీఎం రేవంత్.. టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌గౌడ్ బాధ్యతలు చేపట్టాక జరుగుతున్న తొలి ఎన్నికల్లో పకడ్బందీగా పనిచేయాలని పేర్కొన్నారు. పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించాలని, ఇందుకోసం ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్‌తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 15 నాటికి ఎన్నికల సమన్వయ, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా కమిటీలు, వార్ రూమ్ ఏర్పాటు చేయాలని నిర్దేశించారు.

గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థి ఎంపికపై సీనియర్ నాయకుల అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. మహేష్‌గౌడ్ మాట్లాడుతూ.. తక్షణమే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంలో ఉన్నందున ఈ ఎమ్మెల్సీ ఎన్నికలో గెలుపు చాలా కీలకమని సిటింగ్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. అభ్యర్థి ఎంపిక, ఓటర్ల నమోదును నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షీ, కరీంనగర్, మెదక్ జిల్లాల మంత్రులు, నాలుగు జిల్లాల పరిధి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ ఇళ్ల'కు కమిటీలు!

- గ్రామ, మునిసిపల్ స్థాయిలో ఏర్పాటు
- ఊళ్లలో సర్పంచ్ లేదా పంచాయతీ ప్రత్యేకాధికారి చైర్మన్
- మునిసిపాలిటీలో చైర్మన్‌గా కౌన్సిలర్ లేదా కార్పొరేటర్
- సభ్యులుగా బీసీ, ఎస్సీ, ఎస్టీల నుంచి ఒక్కొక్కరు

హైదరాబాద్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 'ఇందిరమ్మ ఇల్లు' పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీలను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతిష్ఠాత్మక పథకాన్ని పక్కాగా అమలు చేయడం కోసం 'ఇందిరమ్మ కమిటీ'లను నియమించనుంది. శుక్రవారం ఈ కమిటీల నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. గ్రామ పంచాయతీ, మునిసిపల్ వార్డు స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. కమిటీల నియామకానికి శనివారంకల్లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేసింది. అలాగే కమిటీల నియామకానికి పేర్లను పంపాలని మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించింది. గ్రామస్థాయిలో ఏర్పాటు చేసే కమిటీకి సర్పంచ్ లేదా పంచాయతీ ప్రత్యేక అధికారి చైర్మన్‌గా, పంచాయతీ కార్యదర్శి కన్వీనర్‌గా ఉంటారు. మునిసిపల్ వార్డు స్థాయిలో వార్డు కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ చైర్మన్‌గా, వార్డు అధికారి కన్వీనర్‌గా ఉంటారు. ఈ రెండు కమిటీల్లో.. స్వయం సహాయక సంఘాల నుంచి ఇద్దరు మహిళలు, గ్రామ, మునిసిపల్ వార్డు అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా ఉండే ముగ్గురిని సభ్యులుగా నియమించనున్నారు. ఈ ముగ్గురిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు చొప్పున నియమించాలని ఉత్తర్వుల్లో సూచించారు. కమిటీల్లో నియమించేవారి పేర్లను ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్లు కలెక్టర్లకు పంపుతారు. అనంతరం కలెక్టర్లు ఆ వివరాలను జిల్లాల ఇన్‌చార్జి మంత్రులకు వివరించి, వారి ఆమోదంతో కమిటీలను ఏర్పాటు చేస్తారు. తర్వాత కమిటీల చైర్మన్లు, కన్వీనర్లు, సభ్యులకు పథకం అమలుపై అవగాహన తరగతులను కూడా నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

'ప్రజాపాలన' దరఖాస్తులు కమిటీలకు..!

ఈ కమిటీలు ఇందిరమ్మ పథకం గురించి ఎప్పటికప్పుడు గ్రామ, మునిసిపల్ వార్డు స్థాయిలో అవగాహనను పెంపొందించే కార్యక్రమాలను చేపడతాయి. ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు సహాయంగా ఉండడంతోపాటు సోషల్ ఆడిట్‌ను నిర్వహించనున్నాయి. అర్హులకు ఇల్లు అందకపోవడం, అలాగే అనర్హులకు దక్కడం లాంటివి ఏమైనా జరిగితే.. ఆ వివరాలను ఎంపీడీవోలకు, మునిసిపల్ కమిషనర్లకు తెలియజేయడంలో కమిటీలు కీలకపాత్ర పోషించనున్నాయి. మరోవైపు గత ఏడాది డిసెంబరులో ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలను కమిటీలకు అందించనున్నట్లు సమాచారం. అదే విధంగా కమిటీ చైర్మన్, సభ్యులకు గ్రామ, మునిసిపల్ వార్డు స్థాయిలో ఇళ్లు లేని అర్హులైన పేదల వివరాలు తెలిసి ఉంటే ప్రభుత్వానికి వచ్చిన దరఖాస్తులు, కమిటీ క్షేత్రస్థాయిలో గుర్తించిన వారి జాబితాను పరిగణనలోకి తీసుకుని ఇళ్లను మంజూరు చేయనున్నట్లు తెలిసింది. ప్రజాపాలన కార్యక్రమంలో ఇళ్ల కోసం దాదాపు 82 లక్షల దరఖాస్తులు రాగా, వీటిలో అర్బన్ పరిధిలో 23.50 లక్షలు, రూరల్‌లో 58.50 లక్షలు ఉన్నట్లు సమాచారం.

సురేఖ అంశంపై అధిష్ఠానం వివరణ కోరలేదు

ఆమెను పదవి నుంచి తప్పిస్తారన్న ప్రచారంలోనూ వాస్తవం లేదు

- తన వ్యాఖ్యలను ఆమె ఉపసంహరించుకున్నప్పుడే విషయం క్లోజ్
- కేటీఆర్ తీరు వల్లే అలా.. అయినా ఆమె అలా మాట్లాడాల్సింది కాదు
- దీపావళి లోపు రెండో విడత నామినేటెడ్ పదవుల భర్తీ
- ప్రభుత్వం దృష్టి అంతా మూసీ ప్రక్షాళనపైనే: మహేశ్‌కుమార్ గౌడ్



హైదరాబాద్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పిస్తారన్న ప్రచారంలో వాస్తవం లేదని, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నాగార్జున కుటుంబంపైన చేసిన వ్యాఖ్యలు ఆమె వెనక్కు తీసుకున్నరోజే ఈ అంశం ముగిసిపోయిందని పేర్కొన్నారు. సురేఖ అంశంపై అధిష్ఠానం కూడా ఏ వివరణా కోరలేదన్నారు. నాగార్జునపై సురేఖ ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదని, కేటీఆర్ తీరు వల్లే అలా మాట్లాడారని చెప్పారు. అయినా కూడా సురేఖ అలా మాట్లాడాల్సింది కాదన్నారు. ఈ అంశంలో నాగార్జున కోర్టును ఆశ్రయించడంపై స్పందిస్తూ కోర్టు ఏమి చెబుతుందో చూద్దామని పేర్కొన్నారు. రెండో విడత నామినేటెడ్ పదవుల భర్తీ దీపావళి లోపున చేస్తామని వెల్లడించారు. నెల రోజుల లోపు టీపీసీసీ కార్యవర్గాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో శుక్రవారం మహేశ్ కుమార్‌గౌడ్ మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ప్రభుత్వం దృష్టి అంతా ప్రస్తుతం మూసీ ప్రక్షాళనపైనే ఉందన్నారు. మూసీ సుందరీకరణ రెండో అంశమన్నారు. డీపీఆర్ అవసరం సుందరీకరణకోసమే కానీ ప్రక్షాళన కోసం కాదని స్పష్టం ఇచ్చారు. పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మూసీ బాధితుల్లో సగం మంది ప్రక్షాళనకు ఒప్పుకొన్నారని వెల్లడించారు. కాగా తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సోషల్ మీడియా వేదికగా తమ గొంతును వినిపించామే కానీ.. బీఆర్ఎస్ వారిలాగా దుర్వినియోగం చేయలేదన్నారు. ఆ పార్టీ నేతలు దుబాయి నుంచి సోషల్ మీడియా ఖాతాలు తెరిచి వాటి ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారరన్నారని విమర్శించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ బలమైన నేతలు కాబట్టే సోషల్ మీడియాలో వారిని టార్గెట్ చేస్తున్నారన్నారు. సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేసిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి త్వరలోనే మరి కొన్ని చేరికలు ఉంటాయని వెల్లడించారు. బీసీల పక్షాన మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.. పార్టీ లైన్ తప్పారని అనుకోవడానికి వీల్లేదన్నారు. అయితే బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ సానుకూలంగా ఉందన్నారు. మజ్లిస్‌తో పార్టీతో స్నేహం వేరు.. శాంతి భద్రతల అంశం వేరని మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. తప్పు తమవారు చేసినా.. వారు చేసినా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. ఫిరోజ్‌ఖాన్, ఆయన అనుచరులపై మజ్లిస్ నేతల దాడి అంశంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్లు వెల్లడించారు. కాగా దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మహేశ్ కుమార్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

గాల్లో ప్రాణాలు

తిరుచ్చి- షార్జా విమానంలో సాంకేతిక లోపం

- మొరాయించిన ఎయిర్ ఇండియా విమానం చక్రాలు
- రెండున్నర గంటలు చక్కర్లు
- సేఫ్ ల్యాండింగ్‌తో తప్పిన ముప్పు

చెన్నై, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తమిళనాడులోని తిరుచ్చి నుంచి షార్జాకు బయలుదేరిన విమానానికి పెద్ద ముప్పు తప్పింది. 141 మంది ప్రయాణికులు ఉన్న ఆ విమానం సాంకేతిక లోపంతో రెండు గంటల పాటు గాల్లో చక్కర్లు కొట్టి.. చివరకు క్షేమంగా కిందకు దిగడంతో ఉత్కంఠకు తెరపడి అంతా ఊపిరి పీల్చుకున్నారు. శుక్రవారం సాయంత్రం 5.40కి తిరుచ్చి విమాశ్రయం నుంచి ఎయిర్ ఇండియా ఏఎక్స్‌బీ 613 నంబర్ విమానం షార్జాకు బయలుదేరింది. హైడ్రాలిక్ లోపంతో ఆ విమానం చక్రాలు ముడుచుకోకుండా మొరాయించాయి. దీన్ని గుర్తించిన పైలెట్ డేనియల్ ఫెలిసో వెంటనే అటు షార్జా ఎయిర్‌పోర్ట్, ఇటు తిరుచ్చి విమానాశ్రయం కంట్రోల్ రూమ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. విమానం షార్జాకు రావడానికి అక్కడి అధికారులు నిరాకరించారు. పూర్తి స్థాయిలో ఇంధనం ఉన్న విమానాన్ని ఇక్కడ ల్యాండింగ్ చేయడం సముచితం కాదని తిరుచ్చి విమానాశ్రయం అధికారులు భావించారు. సేఫ్ ల్యాండింగ్ కోసం ఇంధనం ఖర్చు చేయడానికి రెండున్నర గంటలకు పైగా తిరుచ్చి వినువీధుల్లో ఆ విమానాన్ని చక్కర్లు కొట్టించారు. ముందు జాగ్రత్త చర్యగా విమానాశ్రయంలో 20కి పైగా అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచారు. ప్రత్యేక వైద్యబృందాలను కూడా రప్పించారు. చక్రాలు పని చేయని సమయంలో చేసే బెల్లీ ల్యాండింగ్ కోసం కూడా అనుమతినిచ్చారు. విషయం తెలుసుకున్న పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెంటనే స్పందించి డీజీసీఏ అధికారులను అప్రమత్తం చేశారు. సేఫ్ ల్యాండింగ్ కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టకేలకు బెల్లీ ల్యాండింగ్ అవసరం లేకుండానే 8.15 గంటలకు విమానం క్షేమంగా కిందకు దిగింది. దీంతో ఊపిరి బిగబట్టి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కూర్చున్న ప్రయాణికులు అటు అధికారులు కూడా ఊపిరి పీల్చుకున్నారు.

డీజీసీఏ ముందే హెచ్చరించింది

బోయింగ్ 737 విమానాల చుక్కానిలో సాంకేతిక లోపం ఉందని, దాన్ని సరిదిద్దుకోవాలని ఈనెల 7న డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విమానయాన సంస్థలకు సూచించింది. బోయింగ్ 737 వెనకవైపు ఉండే చుక్కాని కంట్రోల్ సిస్టం ఎప్పుడైనా జామ్ అయ్యే అవకాశం ఉందని అమెరికా జాతీయ రవాణా భద్రతా బోర్డు (ఎన్‌టీఎస్‌బీ) సూచించిన నేపథ్యంలో డీజీసీఏ ఆ హెచ్చరికలు జారీ చేసింది. తమ వద్ద ఉన్న విమానాల్లో 5 వాటికి మాత్రమే ఆ సమస్య వచ్చే అవకాశం ఉందని, దానిని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని ఎయిర్ ఇండియా సంస్థ తెలిపింది.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో రసాభాస

- కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల పోటాపోటీ నినాదాలు
- మెదక్ జిల్లా వెల్దుర్తిలో పరిస్థితి ఉద్రిక్తం

వెల్దుర్తి, అక్టోబరు 11: మెదక్ జిల్లా వెల్దుర్తిలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా కాంగ్రెస్, సీఎంకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం వెల్దుర్తి, మాసాయిపేట మండలాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే సునీతారెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, మహాలక్ష్మి పథకంలో భాగంగా పురుషుల పేరిట ఉన్న గ్యాస్ కనెక్షన్‌కూ సబ్సిడీ ఇవ్వాలని, సబ్సిడీ కొందరికే వర్తిస్తోందని, కల్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్షతోపాటు వెంటనే తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చి ప్రభుత్వాన్ని విమర్శించడం ఏంటని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. అక్కడే ఉన్న బీఆర్ఎస్ నాయకులు సీఎం డౌన్‌డౌన్ అంటూ పోటాపోటీగా నినాదాలు చేయడం మొదలెట్టారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు ఇరువర్గాలను శాంతిపజేసే ప్రయత్నం చేశారు. రసాభాస మధ్య ఎమ్మెల్యే లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. వివాదం అనంతరం ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ.. తానేం మాట్లాడాలో కూడా కాంగ్రెస్ వారే చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తుండగా కొందరు గుండాల్లా వ్యవహరిస్తూ నినాదాలు చేశారని ఆరోపించారు.

సైబర్ క్యాబ్.. రోబో వ్యాన్!

- పూర్తిస్థాయి స్వయంచోదక వ్యాన్, కార్లను ఆవిష్కరించిన ఎలన్ మస్క్
- 20మందిని తీసుకెళ్లగలిగే రోబో వ్యాన్
- స్టీరింగ్ వీల్, బ్రేక్, యాక్సిలరేటర్ పెడల్స్, చార్జింగ్ ప్లగ్.. ఏవీ లేని కారు
- ధర రూ.25 లక్షలు.. మైలుకు 15 పైసలు ఖర్చు!


రోబో ట్యాక్సీ

న్యూయార్క్: టెస్లా అభిమానులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రెండు స్వయంచోదక వాహనాల నమూనాలను ఆ సంస్థ చీఫ్ ఎలన్ మస్క్ అమెరికా కాలమానం ప్రకారం గురువారం 'వుయ్, రోబో' కార్యక్రమంలో ఆవిష్కరించారు! వాటిలో ఒకటి రోబో వ్యాన్ కాగా, మరొకటి రోబో ట్యాక్సీ (మస్క్ దీన్ని 'సైబర్ క్యాబ్' అన్నారు). ఇప్పటిదాకా చోదక రహిత వాహనాలంటే అందరికీ గుర్తొచ్చేది కార్లే. కానీ.. ఎక్కువ మంది ప్రయాణికులను ఒకచోటు నుంచి మరొకచోటుకు చేరవేస్తూ రోడ్లపై తిరిగే స్వయం చోదక రవాణా వాహనాలు లేవు! ఆ లోటును పూరించేందుకే టెస్లా సంస్థ రోబో వ్యాన్‌ను రూపొందించింది. చూడ్డానికి రైలుపెట్టెలా.. ఉందీ వ్యాన్. దీన్ని వాణిజ్యపరంగా, సరుకు రవాణాకు, బడి బస్సుగా, ఉల్లాస వాహనంగా.. ఎలా అయినా వాడుకోవచ్చని మస్క్ వివరించారు. ఇక రోబో ట్యాక్సీ విషయానికి వస్తే.. దీన్ని నిజమైన స్వయంచోదక వాహనంగా చెప్పొచ్చు. ఎందుకంటే, ఇప్పటిదాకా టెస్లా తయారుచేసిన అటానమస్ కార్లలో సైతం స్టీరింగ్ వీల్, బ్రేకులు, యాక్సిలరేటర్ వంటివి ఉన్నాయి. కానీ, ఈ రోబో ట్యాక్సీలో అవేవీ ఉండవు. ఎక్కడికి వెళ్తున్నామో, ఏ దారిలో వెళ్తున్నామో తెలిపే డిస్‌ప్లే ప్యానెల్ మాత్రమే ఉంటుంది. ఇద్దరు మాత్రమే కూర్చుని ప్రయాణించగలిగే ఈ కారుకు వెనక వైపు అద్దం కూడా ఉండదు. ఈ కారును చార్జింగ్ చేయడానికి ప్లగ్ ఉండదు. ఇండక్టివ్ విధానంలో (వైర్‌లెస్‌గా) చార్జ్ అవుతుంది. అంటే.. వీటికి ఎవరో ఒకరు చార్జింగ్ పెట్టాల్సిన అవసరంలేదు. చార్జింగ్ అయిపోతున్నప్పుడు వాటంతట అవే దగ్గర్లోని చార్జింగ్ స్టేషన్‌కు వెళ్లి చార్జింగ్ పెట్టుకుంటాయి. ఈ కారుకు 'బటర్‌ఫ్లై డోర్స్'ను అమర్చారు. అంటే.. సీతాకోకచిలుక రెక్కల్లాగా పైకి తెరుచుకుంటాయి. 2026 నుంచి ఈ సైబర్ క్యాబ్‌లను పెద్ద ఎత్తున తయారుచేస్తామని మస్క్ తెలిపారు. ఈ కారు ధర 30 వేల డాలర్లలోపే (అంటే మన కరెన్సీలో రూ.25.2 లక్షలు.. ఇది అమెరికా ధర) ఉంటుందని వెల్లడించారు. ఈ కారులో ఒక మైలు (1.6 కిలోమీటర్ల దూరం) ప్రయాణించడానికి 20 సెంట్లు (అంటే మన కరెన్సీలో దాదాపుగా 16 పైసలు) మాత్రమే ఖర్చవుతుందని వివరించారు.

గెలిపిస్తే కరెంటు చార్జీలు సగానికి తగ్గిస్తా!

- ఏడాదిలోపే అమలు చేస్తా: ట్రంప్
- మోదీ గొప్ప నాయకుడు.. నాకు మిత్రుడు
- ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, అక్టోబరు 11: ఎన్నికల్లో గెలిపిస్తే అది చేస్తాం.. ఇది చేస్తాం అంటూ ఓటర్లపై అభ్యర్థులు, పార్టీలు వరాల వర్షం కురిపిస్తుంటాయి. ఈ హామీల ప్రచారం ఇప్పుడు అమెరికాకూ విస్తరించింది. తనకు మరోసారి అధికారం అప్పగిస్తే ఇంధనం (సహజవాయువు, బొగ్గు, అణుశక్తి, సౌరశక్తి) చార్జీలను, కరెంటు చార్జీలను ఏడాదిలోపు సగానికి తగ్గిస్తానని అమెరికన్లకు ట్రంప్ హామీ ఇచ్చారు. అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ పడుతున్న ట్రంప్.. డెట్రాయిట్ ఎకనమిక్ క్లబ్‌లో మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. తమ పార్టీ ఆర్థిక విధానాల గురించి ట్రంప్ వివరించారు. పర్యావరణ అనుమతుల ప్రక్రియను వేగిరపరిచి విద్యుదుత్పాదక సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తామన్నారు. దిగుమతులపై వివిధ దేశాలు విధిస్తున్న సుంకాలను ట్రంప్ ప్రస్తావించారు. 'అన్నింటికన్నా ఎక్కువగా భారత్ దిగుమతి సుంకాలు విధిస్తోంది. కానీ, చిరునవ్వుతో చాలా మృదువుగా భారత్ ఆ పని చేస్తుంది' అని వివరించారు. ప్రధాని మోదీని ట్రంప్ మరోసారి ప్రశంసించారు. 'భారత్‌తో ముఖ్యంగా ఆ దేశ నాయకుడు మోదీతో నాకు మంచి అనుబంధం ఉంది. మోదీ గొప్ప నాయకుడు, ఇరుదేశాలను ఆయన సన్నిహితం చేశారు. ఆయన చేసిన పని చాలా గొప్పది' అని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఓ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కూడా ట్రంప్.. మోదీపై పొగడ్తల వర్షం కురిపించారు. 'మోదీ ప్రధాని కాకముందు భారత్‌లో తీవ్రమైన అస్థిర పరిస్థితులు నెలకొని ఉండేవి. ఏడాదికొకరు (ప్రధాని) మారుతూ ఉండేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మోదీ చాలా మంచి మనిషి. చూడటానికి మీ నాన్నలా ఉంటారు. కానీ, గొప్ప కార్యసాధకుడు (టోటల్ కిల్లర్) ' అని తెలిపారు. భారత్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్న శక్తులను నిలువరించటానికి తాను సహాయం చేస్తానని గతంలో ఓసారి మోదీకి చెప్పగా.. 'నేనే ఆ శక్తుల పని పడతా. అందుకు అవసరమైన చర్యలన్నీ తీసుకుంటా. గత వందలేళ్లుగా వారిని మేం ఓడిస్తూనే ఉన్నాం' అని మోదీ చెప్పారని.. సరిగ్గా అదే జరిగిందని ట్రంప్ వెల్లడించారు. అయితే, ఆ శక్తులేమిటో తెలియజేయలేదు.

యుద్ధం పరిష్కారం కాదు: ప్రధాని మోదీ

వీయెంటీయాన్ (లావోస్), అక్టోబరు 11: యురేషియా, పశ్చిమాసియా ప్రాంతాల్లో యుద్ధాల వల్ల వర్ధమాన దేశాలే తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. యుద్ధాలతో సమస్యలకు పరిష్కారం కనుక్కోలేమని స్పష్టం చేశారు. ఆ రెండు ప్రాంతాల్లో వీలైనంత త్వరగా శాంతిసుస్థిరతలను పునరుద్ధరించాలని పిలుపిచ్చారు. లావోస్ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారమిక్కడ 19వ తూర్పు ఆసియా సదస్సులో ప్రసంగించారు. తాను బుద్ధభూమి నుంచి వచ్చానని, ఇది యుద్ధాల శకం కాదని తాను పదే పదే చెబుతున్నానని గుర్తుచేశారు. అన్ని దేశాలూ అభివృద్ధిపైనే దృష్టిపెట్టాలని.. విస్తరణవాదంపై కాదని తేల్చిచెప్పారు. మానవతాకోణంలో చర్చలు, దౌత్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. 'విశ్వబంధు'గా భారత్ ఈ దిశగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుందని హామీ ఇచ్చారు. మియన్మార్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ చర్యలను, మానవతాసాయాన్ని కొనసాగించడం కీలకమని.. ఈ ప్రక్రియలో ఆ దేశాన్ని ఏకాకిని చేయకుండా భాగస్వామిని చేయాలని స్పష్టం చేశారు.

హరియాణా పగ్గాలు మళ్లీ సైనీకే!

న్యూఢిల్లీ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): హరియాణా సీఎంగా మరోసారి నయాబ్ సింగ్ సైనీ బాధ్యతలు చేపట్టనున్నారు. ముందు నుంచి అనుకున్నట్లే బీజేపీ అధిష్ఠానం సీఎంగా ఆయన్నే ఖరారు చేసినట్లు సమాచారం. ఈనెల 15న పంచకులలో సీఎంగా సైనీ బాధ్యతలు స్వీకరించే అవకాశముందని బీజేపీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్ల కోసం పంచకుల డిప్యూటీ కమిషనర్ అధ్యక్షతన 10 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ఆ రాష్ట్ర సీఎస్ టీవీఎస్ఎన్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.





Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Kukatpally (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: K. Srinivas. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.